# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 222 | శుక్రవారం 08 -08 -2025 | పేజీలు : 12 | వెల-3


## ఏసీబీ చరిత్రలోనే అవినీతి రికార్డు

ఇప్పటి వరకూ రూ.4 లక్షలు, రూ.6 లక్షలు లంచాలు డిమాండ్ చేసి స్వల్ప మొత్తంలో నగదు తీసుకుంటున్న వారిని ఏసీబీ పట్టుకుంది. తాజాగాఏకంగా



- ఆఫీసులోనే 25 లక్షలు లంచం తీసుకుంటూ దొరికిన గిరిజన శాఖ ఈఎన్‌సీ శ్రీనివాస్
- ఇంత భారీ సొమ్ముతో దొరకడం తొలిసారి
- బిల్లుల మంజూరుకు ఏకంగా 5 కోట్ల డిమాండ్..
- ఇవ్వనందుకు కాంట్రాక్టరుకు 35 కోట్లు పెండింగ్
- గతంలోనూ రెండుసార్లు చిక్కిన వైనం
- రిటైర్మెంట్‌కు 3 వారాల ముందు మళ్లీ జైలుకు

# ఢిల్లీ ప్రెస్ మీట్ లో
## సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు



-మిగతా2లో

**తెలంగాణ బ్యూరో**

బీసీ రిజర్వేషన్ల అమలుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితోనే ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు తమ ప్రభుత్వం కులగణన చేపట్టిందన్నారు. కుల గణన సర్వే ప్రకారమే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు ప్రభుత్వం నిర?యించిందని చెప్పారు. ఈమేరకు సీఎం రేవంత్ రెడ్డి గురువారం ఢిల్లీలో మీడియా సమావేశంలో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్లు, ఆర్డినెన్స్ ఆమోదం కోసం రాష్ట్రపతిని కలిసి విజ్ఞప్తి చేయాలని పది రోజుల క్రితమే అపాయింట్మెంట్ కోరాం. కేంద్ర ప్రభుత్వం, నరేంద్ర మోదీ మాకు రాష్ట్రపతి అపాయింట్మెంట్ ఇవ్వకుండా అడ్డుకున్నారని మా మంత్రివర్గ సహచరులు, పీసీసీ అధ్యక్షుడు ఒక నిర్ధారణకు వచ్చారు.



# కబ్జా కుట్రలు!

- విలువైన 40 సెంట్ల పాఠశాల స్థలంపై కన్ను
- గతంలో కొనుగోలు చేసినట్టు దొంగ పత్రాలు సృష్టి
- వేరే వ్యక్తుల పేరుతో ఇటీవల ఇంటి పన్ను
- అధికారులను బెదిరించి తాజాగా విద్యుత కనెక్షన్
- మంత్రి రవీంద్ర దృష్టికి విషయం
- వెంటనే విద్యుత మీటరు తొలగింపు
- కోట్ల రూపాయల స్థలాన్ని కాపాడుకుంటామంటున్న స్థానికులు

చిలకలపూడి, సర్కారుతోటలో నివాసల మధ్య సర్వే నెంబరు 357/1, 360లలో ఉన్న ఇళ్ల స్థలాల మధ్య 40 సెంట్ల స్థలాన్ని పాఠశాల నిమిత్తం కేటాయించారు. 1975లో ఈ స్థలంలో ఏహెచ్ ఎయిడెడ్ పాఠశాలను ఏర్పాటు చేశారు. ఈ పాఠశాలను నడిపిన వ్యక్తి, హెచ్ఎంగా పనిచేసిన ఆయన భార్య మరణించారు. వీరికి సంతానం లేకపోవడంతో వీరి మరణానంతరం పాఠశాల మూతపడింది. అప్పటి నుంచి ఈ పాఠశాలస్థలం ఖాళీగానే ఉంటోంది. ఇటీవల కొందరు ఈ స్థలం కొనుగోలు చేసినట్లుగా చూపి, ముగ్గురి నుంచి నలుగురు చేతులు మారినట్లుగా రికార్డులు స ృష్టించి, రిజిస్ట్రార్ కార్యాలయంలో దొంగ రిజిస్ట్రేషన్ చేయించారు. సర్కారుతోట, చిలకలపూడి ప్రాంతాల్లోని భూములు 22-ఎలో ఉండిపోవడంతో క్రయవిక్రయాలు జరిగినా రిజిస్ట్రేషన్‌లు జరిగేవి కావు. ఈ ప్రాంతంలో ఇళ్లస్థలాలు రిజిస్ట్రేన్‌లు జరిగేలా చూడాలని ఈ రెండు ప్రాంతాల్లో నివాసం ఉండేవారు అ?ధికారులకు, ప్రజాప్రతినిధులకు పలుమార్లు వినతులు సమర్పించారు.

-మిగతా2లో



## బీసీ నాయకునిపై దాడి కి నిరసన గా...
## నంద్యాల లో కదంతొక్కిన బీసీ లు..

- ప్రజాస్వామ్యంలో బీసీలపై దాడులు దుర్మార్గం(అనైతికం)
- రాజకీయంలో గెలుపోటములు సహజం
- కూటమి ప్రభుత్వం బీసీలపై కక్ష సాధింపు చర్యలు తక్షణమే మానుకోవాలి
- బీసీ లపై దాడులు ఆపకపోతే.. వచ్చే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం కు డిపాజిట్లు దక్కవ్
- నిన్న బీసీ మహిళపై.. నేడు బీసీ నాయకుని పై దాడి హేయమైన చర్య..
- కూటమి ప్రభుత్వంలో బీసీలకు రక్షణ కరువు..
- బీసీలకు పెద్దపీట వేసిన ప్రభుత్వం వైఎస్ఆర్సిపి ప్రభుత్వం..
- వైస్సార్సీపీ పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోగోలు శివ శంకర్ నాయుడు..
- ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై దాడికి నిరసనగా నంద్యాలలో భారీ ఎత్తున నిరసన తెలిపిన బీసీ ప్రజా సంఘాలు, ప్రజలు..

-మిగతా2లో

**నంద్యాల, ఆగష్టు 07:-** భారతదేశ ప్రజాస్వామ్యంలో బీసీలపై దాడులు దుర్మార్గం, అనైతికం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని వైయస్సార్సీ పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోగోలు శివశంకర్ నాయుడు అన్నారు. బుధవారం కడప జిల్లాలో బీసీ నాయకుడైన ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై జరిగిన దాడికి నిరసనగా నంద్యాల పట్టణంలో వైస్సార్సీపీ పార్టీ, బీసీ సంఘాల నాయకులు, ప్రజలు తదితర వైఎస్ఆర్సిపి కార్యకర్తలతో కలిసి, ముందుగా పట్టణంలోని పద్మావతి నగర్ ఆర్చి వద్ద ఉన్న జ్యోతిబా పూలే

## యువత వారానికి ఒక్కసారైనా చేనేత వస్త్రాలు ధరించాలి: పవన్ కల్యాణ్

- జాతీయ చేనేత దినోత్సవంనాడు నేతన్నలకు శుభాకాంక్షలు తెలిపిన పవన్
- చేనేత మగ్గాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్
- మరమగ్గాలకు 500 యూనిట్ల దాకా కరెంట్ ఫ్రీ
- ఆప్కో కొనుగోళ్లపై 5 శాతం జీఎస్టీ రాయితీ
- నేతన్నల కోసం థ్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటుకు నిర్ణయం
- చేనేతకు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ

2లో



జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నేత కార్మికులకు శుభవార్త చెప్పింది. చేనేత రంగానికి అండగా నిలుస్తూ పలు కీలక నిర?యాలు తీసుకున్నట్లు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు.





- చేనేత కార్మికులకు 546 కోట్లతో పింఛన్లు
- నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్
- పవర్ మగ్గాలకు 500 యూనిట్లు ఉచితం
- 5శాతం జీఎస్టీ రీయింబర్స్‌మెంట్ చేస్తాం
- ఓఎన్‌డీసీ ద్వారా ఉత్పత్తుల మార్కెటింగ్
- చేనేతల సంక్షేమానికి యాక్షన్ ప్లాన్
- 93 వేల కుటుంబాలకు ప్రయోజనం
- రాష్ట్రమంతటా వీవర్ శాలల ఏర్పాటు
- అమరావతిలో హ్యాండ్లూమ్ మ్యూజియం
- అధికారికంగా ప్రగడ కోటయ్య జయంతి
- ఆదరణ-3 కింద ఆధునిక మగ్గాలు
- చేనేత దినోత్సవ సభలో సీఎం హామీలు

# నేతన్న భరోసా
# ఏడాదికి 25 వేలు

వివరాలు 2లో



## చేనేత కళాకారుల ఆదాయం
# రెట్టింపు చేస్తా



- మంగళగిరిలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు
- చేనేత కార్మికులు కాదు, కళాకారులంటూ మంత్రి లోకేష్ ప్రశంస
- యువగళంలో ఇచ్చిన హామీలను నెరవేర్చామని వెల్లడి

2లో

చేనేత కార్మికులను కేవలం కార్మికులుగా కాకుండా, అదుతేమైన డిజైన్లు స ృష్టించే కళాకారులుగా గౌరవిస్తానని, వారి ఆదాయాన్ని రెట్టింపు చేయడమే తన లక్ష్యమని ఐటీ,



## కొన్ని అగ్ర దేశాల బెదిరింపులకు మనం భయపడేది లేదు:వెంకయ్య నాయుడు

# కబ్జా కుట్రలు!

స్పందించిన అధికారులు ఈ ఏడాది ఫిబ్రవరి 19న ఈ రెండు ప్రాంతాల్లోని నివాస ప్రాంతాలను 22-ఎలో నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. నాలుగు నెలల క్రితం ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదుగా సర్కారుతోట, చిలకలపూడి ప్రాంతాలను 22-ఎ నుంచి తొలగిస్తున్నట్లు జారీ చేసిన ఉత్తర్వులను స్థానికులకు అందజేశారు. 22-ఎ నుంచి భూములను తొలగించే ముందు మునిసిపల్, రెవెన్యూ అధికారులు సర్వే చేసిన సమయంలో సర్వే నెంబరు 357/1, 360లలో పాఠశాల స్థలం 40సెంట్లు ఉన్నట్లుగా రెవెన్యూ రికార్డులలో నమోదు చేశారు.

**ఆక్రమించిన స్థలాన్ని లీజుకు ఇచ్చేశారు!** పాఠశాల స్థలాన్ని ఆక్రమించిన వారు వ్యూహాత్మకంగా వ్యవహరించి తమ అనుచరుడికి లీజుకు ఇచ్చినట్లు పత్రాలు సృష్టించారు. పెద్ద బడ్డీని ఇటీవల ఇక్కడ ఏర్పాటు చేశారు. లీజుదారుడి పేరున విద్యుత కనెక్షన్ కోసం దరఖాస్తు చేశారు. విద్యుతశాఖ అధికారులు ఈ స్థలం వివాదంలో ఉండటంతో విద్యుత మీటరు ఇవ్వబోమని చెప్పారు. దీంతో అక్రమార్కులు ఓ పెద్ద మనిషిని విద్యుతశాఖ కార్యాలయానికి తీసుకువెళ్లి అక్కడి అధికారులను బెదిరించినంత పనిచేశారు. దీంతో విద్యుతశాఖ అధికారులు తమకెందుకు వచ్చిన తలనొప్పులని విద్యుత మీటరును బిగించారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక టీడీపీ నాయకులు, పెద్దలు పాఠశాల స్థలం ఆక్రమణ, లీజుకు ఇచ్చినట్లుగా చూపి విద్యుత కనెక్షన్ కోసం అధికారులను బెదిరించడం తదితర విషయాలను మంత్రి కొల్లు రవీంద్ర దృష్టికి తీసుకువెళ్లారు. రెండు రోజుల క్రితం ఇక్కడ ఏర్పాటు చేసిన విద్యుత మీటరును తొలగించారు. దీంతో ఈ విషయం మరింత చర్చనీయాంశమైంది.

**ఇంటి పన్నును విధిస్తూ ఉత్తర్వులు** పాఠశాల స్థలాన్ని ఆక్రమించిన నలుగురు వ్యక్తులు ఈ భూమిని తాము కొనుగోలు చేశామని, తమ పేరున రిజిస్ట్రేషన్ కూడా జరిగిందని, ఈ స్థలం సర్వే చేసి ఇంటిపన్ను విధించాలని మునిసిపల్ కార్యాలయ అధికారులపై ఒత్తిడి తెచ్చారు. దీంతో ఆక్రమణదారుల పేర్లు కాకుండా బినామీ పేర్లను చేర్చి తలుపు నెంబరు 19/390లో నలుగురు నివాసం ఉంటున్నట్లుగా చూపి అసెస్‌మెంట్ నెంబర్లను కేటాయించారు.

వీరు నివాసం ఉండే ప్రాంతంలో ఎలాంటి విద్యాసంస్థ లేదని పేర్కొంటూ మచిలీపట్నం నగరపాలకసంస్థ కమిషనర్ సంతకం చేసినట్లు పత్రాలను చూపుతున్నారు. ఇది ఎంతవరకు నిజమనేది మునిసిపల్ కార్యాలయ అధికారులు తేల్చాల్సిఉంది. ఏదీ, ఏమైనా తమకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాల స్థలం కబ్జాకు గురికాకుండా అడ్డుకుని తీరతామని, అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని స్థానికులు చెబుతున్నారు.

# ఏసీబీ చరిత్రలోనేఅవినీతి రికారు

5 కోట్ల రూపాయల లంచాన్ని డిమాండ్ చేసి రూ.25 లక్షలు టోకెన్ నగదు తీసుకుంటున్న అధికారిని ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఈఎన్‌సీ శ్రీనివాస్ తన చాంబర్‌లో ఓ కాంట్రాక్టరు నుంచి ఈ మేరకు డబ్బులు తీసుకుంటూ అడ్డంగా దొరికిపోయారు. ఏసీబీ చరిత్రలో ఇదే అతిపెద్ద ట్రాప్. విశాఖకు చెందిన సబ్బవరపు శ్రీనివాస్ విజయవాడలో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ కార్యాలయంలో ఈఎన్‌సీగా ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో గిరిజన ప్రాంతాల్లో నిర్మించే ఏకలవ్య పాఠశాలల భవనాల కాంట్రాక్టును విశాఖపట్నానికి చెందిన శ్రీసత్యసాయి కన్‌స్ట్రక్షన్స్ అధినేత సీహెచ్ కృష?ంరాజు దక్కించుకున్నారు. అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో ఏకలవ్య పాఠశాల భవనాలను నిర్మించారు. ఒక్కో భవనం అంచనా వ్యయం రూ.12 కోట్లు కాగా, నిర్మాణం పూర్తయ్యేసరికి రూ.15 కోట్లకు చేరింది. ఈ భవనాలకు సంబంధించి కృష?ంరాజుకు రూ.35.50 కోట్ల బిల్లులు రావాల్సి ఉన్నాయి. ఈ బిల్లుల చెల్లింపునకు ప్రభుత్వం నిధులు విడుదల చేసినా శ్రీనివాస్ ఏదో ఒకవిధంగా కొర్రీలు పెడుతున్నారు. చివరకు కొద్దిరోజుల క్రితం ఆయన తన మనసులోని మాటను బయటపెట్టారు. రూ.35.50 కోట్ల బిల్లులు చేయాలంటే రూ.5 కోట్లు లంచం ఇవ్వాలని పట్టుబట్టారు. ముందుగా రూ.25లక్షలు ఇవ్వాలని షరతు విధించారు. ఇప్పటికే ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కృష?ంరాజు విశాఖపట్నం ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. దీంతో అటు విశాఖపట్నం, ఇటు విజయవాడ ఏసీబీ అధికారులు సంయుక్తంగా దాడి చేయాలని నిర?యించారు. ఏసీబీ డీజీ అతుల్ సింగ్ వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. నేరుగా ఆఫీసులోకి తీసుకొచ్చి లంచం ఇవ్వమని శ్రీనివాస్ ఫోన్‌లో బాధిత కాంట్రాక్టరుకు చెప్పారు. కృష?ంరాజు తన స్నేహితుల వద్ద నుంచి రూ.25 లక్షలు తీసుకుని బ్యాగ్‌లో పెట్టి శ్రీనివాసకు అందజేశారు. ఆయన ఈఎన్‌సీ చాంబర్‌లోకి వెళ్లిన కొద్ది నిమిషాలకు విజయవాడ ఏసీబీ డీఎస్పీ సుబ్బారావు, శ్రీకాకుళం డీఎస్పీ రమణమూర్తి, ఇన్‌స్పెక్టర్లు భాస్కరరావు, నాగరాజు శ్రీనివాస్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. శ్రీనివాసను ఏసీబీ కోర్టులో ప్రవేశ పెట్టి జైలుకు తరలించారు. మరో మూడు వారాల్లో పదవీ విరమణ చేయాల్సి ఉంది.

**ఆత్మహత్యే శరణ్యమన్నా..** కృష?ంరాజును ఈఎన్‌సీ శ్రీనివాస్ వైసీపీ హయాం నుంచి లంచాల కోసం వేధిస్తున్నారు. డీవియేషన్ (అదనపు పని)కి అమనుతులు ఇవ్వడం కోసమే భారీగా డబ్బు డిమాండ్ చేశారు. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని పనులు చేపట్టిన కృష?ంరాజు.. అప్పులు చెల్లించకపోవడంతో బ్యాంకులు ఆస్తుల వేలానికి నోటీసులిచ్చాయి. తన పరిస్థితిని కృష?ంరాజు ఈఎన్‌సీకి వివరించారు. బిల్లులు మంజూరు చేయకపోతే తనకు ఆత్మహత్యే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి శ్రీనివాస్ స్పందిస్తూ.. 'చస్తే చావు' అని సమాధానం ఇచ్చారు. ఈఎన్‌సీ శ్రీనివాస్ ఏసీబీ అధికారులకు పట్టుబడటం ఇది మూడోసారి. 2001లో విశాఖపట్నం ఎస్‌ఈ కార్యాలయంలో ఏఈగా మొదటిసారి, శ్రీకాకుళం జిల్లా సీతంపేటలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేస్తూ 2014లో రెండో దఫా ఏసీబీకి పట్టుబడ్డారు. సబ్బవరపు శ్రీనివాస్ చీఫ్ ఇంజనీర్ పోస్టుకు అనర్హుడని గత ప్రభుత్వంలో విజిలెన్స్ కమిషన్ నివేదిక ఇచ్చింది. అయితే అప్పట్లో ఉత్తరాంధ్రకు చెందిన మంత్రుల ద్వారా వ్యవహారాలను చక్కబెట్టి ఆయన ఆ కుర్చీలో కూర్చున్నారు. ఈ నెలాఖరుకు ఉద్యోగ విరమణ చేస్తుండటంతో ఇంకా ఈ సీటులో కొనసాగడానికి ప్రయత్నాలు చేశారు.

**మరో కోటి డిమాండ్**

కేంద్ర ప్రభుత్వం లంబసింగిలో రూ.35 కోట్లతో గిరిజన మ్యూజియం నిర్మించాలని నిర?యించింది. టెండర్ ప్రక్రియలో కృష?ంరాజుకు కాంట్రాక్టు దక్కింది. మ్యూజియం సెంట్రింగ్ స్థాయికి వచ్చేసరికి ఇసుక కొరత కారణంగా పనులు నిలిచిపోయాయి. దీన్ని అవకాశంగా మార్చుకున్న ఈఎన్‌సీ శ్రీనివాస్ కృష?ంరాజును తప్పించి, మరో కాంట్రాక్టరుకు పనులు అప్పగించారు. దీనిపై కృష?ంరాజు హైకోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆయనకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఈ తీర్పును అమలు చేయడానికి కృష?ంరాజు నుంచి శ్రీనివాస్ రూ.కోటి లంచం డిమాండ్ చేశారు. ఈ పరిణామాలను కాంట్రాక్టరు మంత్రి లోకేశ్‌కు మెయిల్ ద్వారా తెలియజేశారు. ఆ మర్నాడే లోకేశ్ కార్యాలయం నుంచి కృష?ంరాజుకు ఫోన్ వెళ్లింది. మొత్తం ఆధారాలను పరిశీలించిన తర్వాత న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

# ఢిల్లీ ప్రెస్ మీట్ లో సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు

అయినా 5,6,7 తేదీల్లో తెలంగాణ ప్రభుత్వం మొత్తం ఢిల్లీకి వచ్చింది. మంత్రివర్గం మొత్తం ఢిల్లీలోనే రాష్ట్రపతి అపాయింట్మెంట్ కోసం ఎదురుచూస్తున్నాం.దురదృష్టవశాత్తు రాష్ట్రపతి అపాయింట్మెంట్ మాకు దొరకలేదు.ఇది శోచనీయం.. బాధాకరం.. ఇది తెలంగాణ ప్రజలకు అవమానకరం.బలహీనవర్గాల హక్కులను కాలరాయడానికి బీజేపీ మొదటి నుంచి ఇప్పటి వరకు కుట్రలు చేస్తూ వస్తోంది.ఆనాడు మండల్ కమిషన్ ద్వారా బీసీలకు న్యాయం చేయాలనుకుంటే కమండల్ కమిషన్ ను తీసుకొచ్చింది.రథయాత్ర పేరుతో దేశంలో ఉద్రిక్త పరిస్థితులు కల్పించి ఆనాటి మండల్ కమిషన్ అమలును బీజేపీ అడ్డుకుంది.ఆ తరువాత మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నపుడు ఐఐటీ, ఐఐఎం, సెంట్రల్ యూనివర్సిటీలలో బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని నిర?యం తీసుకుంటే%ౌా%యూత్ ఫర్ ఈక్వాలిటీ పేరుతో బీజేపీ ఆ రిజర్వేషన్లు కూడా అడ్డుకుంది.కానీ మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ ఆ రిజర్వేషన్లను అమలు చేశారు.ఇప్పుడు మేం మొదలు పెట్టిన ఓబీసీ రిజర్వేషన్ల పెంపును అడ్డుకోవాలని చూస్తున్నారు.బీసీ రిజర్వేషన్లలో ముస్లింలకు రిజర్వేషన్లు కల్పిస్తున్నారంటూ బీజేపీ వితండవాదం చేస్తోంది.మేం పంపించిన బిల్లుల్లో ఏదైనా మతానికో, కులానికో రిజర్వేషన్ ఉందా..?స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు ఎన్ బ్లాక్ గా కేటాయించడం జరుగుతుంది.కులాలు, ఉపకులాల రిజర్వేషన్లు ఎక్కడా లేవు%ౌా% ఇప్పటి వరకు జరగలేదు. దురదృష్టవశాత్తు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఏదేదో మాట్లాడుతున్నారు.వారు చట్టాన్ని చదివారో లేదో.. లేక రాజకీయ ప్రేరేపిత ఉద్దేశంతో మాట్లాడుతున్నారో నాకు తెలియదు.ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తున్నారు కాబట్టి 42 శాతం బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్నామని వితండవాదం చేస్తున్నారు.అందుకే సూటిగా అడుగుతున్న..2017 లో రాజస్థాన్ నుంచి అబ్దుల్ సత్తార్ ఒక వెనకబడిన ముస్లిం అయినా యూపీఎస్ లో ఓబీసీ రిజర్వేషన్ సాధించాడు.1971 నుంచి నూర్ బాషా, దూదేకుల, ఇతర వివిధ వృత్తులను చేసే ముస్లింలకు చట్టంలోనే రిజర్వేషన్లు ఉన్నాయి.ఆ రిజర్వేషన్లు %=ూా% కేంద్ర కార్యాలయం ఉన్న మహారాష్ట్రలో ఉన్నాయి, మోదీ జన్మించిన గుజరాత్ లో ఉన్నాయి.మోదీ ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తర్ ప్రదేశ్ లో ఉన్నాయి.మీరే కేంద్రంలో ఉండి ఆ రాష్ట్రాల్లో ముస్లింలకు ఓబీసీ రిజర్వేషన్లకు అనుమతిస్తున్నారు.ముస్లింలకు ఓబీసీ రిజర్వేషన్లు ఇచ్చానని నరేంద్ర మోదీ ఓ ఇంటర్వ్యూలో స్వయంగా చెప్పారు.సామాజిక, ఆర్థిక వెనకబాటు ఆధారంగా రిజర్వేషన్లు నిర?యింపబడతాయి.మతాల ప్రాతిపదికన రిజర్వేషన్లు రాజ్యాంగంలోనే లేదు.. మేం అలాంటి రిజర్వేషన్లు చేయలేదు.అయినా వాళ్లు వితండవాదం చేస్తున్నారు.ముస్లింల సాకుతో బీజేపీ ఓబీసీ రిజర్వేషన్లను అడ్డుకోవాలని చూస్తోంది.బీఆర్ఎస్ శిఖండి పాత్ర పోషిస్తోంది.ఎలాగైనా కాంగ్రెస్ ను దెబ్బతీయడానికి బీజేపీతో అంటకాగుతున్నారు.బీజేపీ చేస్తున్న తప్పిదాలను బీఆరెస్ ఎందుకు ప్రశ్నిచడంలేదు? ఎందుకు నిన్నటి ధర్నాలో బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు పాల్గొనలేదు?

మద్దతు ఇవ్వకపోగా మేం చేసిన ధర్నాను అవహేళన చేస్తున్నారు.తాటి చెట్టంత పెరిగితే సరిపోదు.. ఆవగింజంత అవగాహన కూడా ఉండాలి.మా చేతులు కట్టేసేలా బీఆరెస్ వ్యవహరిస్తుంది తప్ప..

బీసీలకు మద్దతు ఇవ్వాలన్న సోయి లేదు.బీజేపీ, బీఆర్ఎస్ లను బీసీ ద్రోహులుగా, బీసీ వ్యతిరేకులుగా తెలంగాణ సమాజం భావిస్తోంది.తాత్కాలికంగా మీరు విజయం సాధించారని అనుకోవచ్చు.కానీ ఏ సమస్యనైనా దీరకాలికంగా సాగదీస్తే అది మిమ్మల్నే బలి తీసుకుంటుంది.ఇప్పటికైనా తక్షణమే బిల్లులను, ఆర్డినెన్స్ ను ఆమోదించాలి. బీజేపీ, బీఆర్ఎస్ తప్పుడు నిర?యాలను ప్రశ్నించేలా కాంగ్రెస్ భవిష్యత్ కార్యాచరణ తీసుకుంటుంది.

# బీసీ నాయకునిపై దాడి కి నిరసన గా... నంద్యాల లో కదంతొక్కిన బీసీ లు..

( జ్యోతిరావు గోవిందరావు పూలే) విగ్రహానికి పూలమాలవేసి నిరసన తెలిపారు. అనంతరం విలేకరులతో వైఎస్ఆర్సిపి పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోగోలు శివశంకర్ నాయుడు మాట్లాడుతూ.. దేశ, రాష్ట్ర రాజకీయాలలో గెలుపు ఓటములు సమానమని, గెలుపొందిన పార్టీ నాయకులు ఓడిపోయిన పార్టీ నాయకులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం దుర్మార్గం, బాధాకరమన్నారు. ఇటువంటి చరిత్ర గతంలో ఎన్నడూ లేదన్నారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం బిసి కుటుంబాలకు అన్ని రంగాలలో పెద్దపీట వేసిందని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం బీసీలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుండటం మంచిది కాదన్నారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా బీసీలపై దాడులు ఆపకపోతే వచ్చే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం కు బిసి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. నిన్న బీసీ మహిళ, కృషా?జిల్లా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పల హారిక పై, నేడు బీసీ నాయకుడు, కడప జిల్లా ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై దాడులు చూస్తుంటే బీసీలపై కూటమి ప్రభుత్వంకు ఎంతవరకు ప్రేమ ఉందో రాష్ట్రంలోని బీసీ ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సి పార్టీ రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ పుల్లయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి చిన్నబాబు, రాష్ట్ర మత్స్యశాఖ మాజీ డైరెక్టర్ శేఖర్, నంద్యాల మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు టైలర్ శివ, జిల్లా స్టూడెంట్ వింగ్ సురేష్ యాదవ్, పంచాయతీరాజ్ వింగ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామ్, లక్ష్మణ్, తదితర బీసీ సంఘాల నాయకులు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# యువత వారానికి ఒక్కసారైనా చేనేత వస్త్రాలు ధరించాలి: పవన్ కల్యాణ్

ఇందులో భాగంగా చేనేత మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించనున్నట్లు ఆయన ప్రకటించారు. గురువారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా పవన్ కల్యాణ్ స్పందిస్తూ, చేనేత కళ మన దేశ సంస్కృతికి, స్వాతంత్ర్య స్ఫూర్తికి ప్రతీక అని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో జరిగిన కేబినెట్ సమావేశంలో చేనేత రంగానికి లబ్ధి చేకూర్చేలా ఈ నిర?యాలు తీసుకున్నట్లు తెలిపారు. ఉచిత విద్యుత్ పథకంతో పాటు, చేనేత సొసైటీల నుంచి ఆప్కో కొనుగోలు చేసే వస్త్రాలపై 5 శాతం జీఎస్టీ రాయితీ ఇవ్వాలని కూడా ప్రభుత్వం నిర?యించిందని వివరించారు. దీనితో పాటు, కార్మికులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు త్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం చేనేత రంగానికి అన్ని విధాలుగా ఊతమిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. చేనేత వస్త్రాల వాడకాన్ని పెంచేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపడతామని అన్నారు. రాష్ట్రంలోని యువత వారానికి ఒక్కరోజైనా చేనేత వస్త్రాలు ధరిస్తే, ఆ రంగంపై ఆధారపడిన వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. అసంఘటిత రంగాలలో కీలకమైన చేనేతను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.

# చేనేత కళాకారుల ఆదాయం రెట్టింపు చేస్తా

విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. మంగళగిరిలో జాతీయ చేనేత దినోత్సవం జరుపుకోవడం తన అదృష్టమని ఆయన పేర్కొన్నారు. గురువారం నాడు మంగళగిరి ఆటోనగర్‌లోని వీవర్ శాల వద్ద నిర్వహించిన 11వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చేనేత ఉత్పత్తుల స్టాళ్లను, మగ్గాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో లోకేశ్ మాట్లాడుతూ, "దారానికి రంగు వేయడం నుంచి చీర నేసే వరకు నేతన్నలు పడే కష్టం నేను ప్రత్యక్షంగా చూశాను. అందుకే వారిని చేనేత కళాకారులుగా పిలుస్తున్నాను" అని అన్నారు. 2019 ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికీ, మంగళగిరి ప్రజలు తనను సొంత కుటుంబ సభ్యుడిలా ఆదరించారని గుర్తుచేసుకున్నారు. ఆ ఓటమి తనలో కసి పెంచిందని, ఐదేళ్లు ప్రజలకు అండగా నియోజకవర్గంలోనే పనిచేయాలని నిర?యించుకున్నట్లు తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే చేనేతలను ప్రోత్సహించడానికి 873 రాట్నాలను ఉచితంగా అందించామని, కరోనా కష్టకాలంలోనూ అండగా నిలిచామని లోకేశ్ వివరించారు. వీవర్ శాల ఏర్పాటు, టాటా తనేరా సంస్థతో ఒప్పందం వంటి చర్యల ద్వారా ఇప్పటికే చేనేతల ఆదాయం 30 శాతం పెరిగిందని, అయితే వారి ఆదాయం రెట్టింపు అయ్యేవరకు తాను సంతృప్తి చెందనని అన్నారు. స్వర?కారుల సంక్షేమం కోసం కూడా ప్రత్యేక సంఘం ఏర్పాటుచేసి ఆరోగ్య బీమా, ఆర్థికసాయం అందించినట్లు తెలిపారు.యువగళం పాదయాత్రలో చేనేతలను దత్తత తీసుకుంటానని చెప్పిన మాటను కొందరు ఎగతాళి చేశారని, కానీ చేనేత రంగాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతోనే ఆ నిర?యం తీసుకున్నానని లోకేశ్ ఉదాటించారు. తన కుటుంబం మంగళగిరి చేనేత వస్త్రాలనే వినియోగిస్తుందని, జాతీయ నేతలను కలిసినప్పుడు మంగళగిరి శాలువాలనే బహూకరిస్తానని చెప్పారు. యువగళంలో చేనేతలకు ఇచ్చిన హామీలైన త్రిఫ్ట్ ఫండ్ పునరుద్ధరణ, చేనేత భరోసా కింద రూ.25వేల ఆర్థిక సాయం, స్వర?కారులకు కార్పొరేషన్ ఏర్పాటు వంటి హామీలను సీఎం చంద్రబాబు సహకారంతో నెరవేర్చామని లోకేశ్ ప్రకటించారు.ముఖ్యమంత్రి సహకారంతో మంగళగిరి నియోజకవర్గంలో సుమారు 200 అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని లోకేష్ వివరించారు. 31 కమ్యూనిటీ హాళు ,, మోడల్ లైబ్రరీ, నాలుగు లేన్ల రహదారి, 100 పడకల ఆసుపత్రి, భూగర్భ డ్రైనేజ్, జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్, ఎయిమ్స్ అభివృద్ధి వంటి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. పద్మశాలీ సామాజిక వర్గానికి చెందిన నందం అబద్దయ్య, తమ్మిశెట్టి జానకమ్మ, చిల్లపల్లి శ్రీనివాసరావు వంటి వారికి రాష్ట్రస్థాయి పదవులు ఇచ్చి తగిన గుర్తింపు కల్పించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఎస్. సవిత, సుచిత్ర ఎల్లా, పంచుమర్తి అనూరాధ, తమ్మిశెట్టి జానకీదేవి, పోతినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# నేతన్న భరోసా ఏడాదికి 25 వేలు

'చేనేత కార్మికులకు చేయూత అందించడానికి 'నేతన్న భరోసా' కింద ప్రతి ఏటా రూ.25వేలు ఇచ్చే బాధ్యత నాది' అని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా మంగళగిరి ఆటోనగర్‌లోని వీవర్ శాల వద్ద గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. "ఇంట్లో మగ్గం ఉన్న ప్రతి చేనేత కుటుంబానికీ నెలకు 200 యూనిట్ల కరెంటు ఉచితంగా ఇస్తాం. తద్వారా ప్రతి కుటుంబానికీ ఏడాదికి రూ.15వేల భారం తగ్గుతుంది. అది కూడా తక్షణం అమలు చేయడం ప్రారంభిస్తున్నాం. పవర్‌లూమ్ మగ్గాలు ఉన్నవారికి నెలకు 500 యూనిట్లు ఉచితంగా ఇస్తాం. అందుకోసం ఏటా రూ.190 కోట్ల ఖర్చవుతుంది. త్రిఫ్ట్ ఫండ్‌ను పునరుద్ధరించి 5,386 మందికి రూ.5కోట్లు విడుదల చేస్తున్నాం. 5శాతం జీఎస్టీ రీయింబర్స్‌మెంట్ చేస్తామన్న హామీకి కట్టుబడి ఉన్నాం. ఇందుకయ్యే రూ.15కోట్లను ప్రభుత్వమే భరిస్తుంది" అంటూ సీఎం వరాల జల్లు కురిపించారు. 92,724మంది చేనేత కార్మికులకు రూ.546 కోట్లతో పింఛన్లను అందిస్తున్నామని తెలిపారు. చేనేతల సంక్షేమం కోసం త్వరలోనే యాక్షన్ ప్లాన్‌ను రూపొందించి, 93వేల చేనేత కుటుంబాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని సీఎం హామీ ఇచ్చారు. చేనేత బాంధవుడు.. స్వర్గీయ ప్రగడ కోటయ్య జయంతిని అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించారు. ఆయన ఇంకా ఏమన్నారంటే.. "భారతీయ శక్తి, సంస్కృతి, సంప్రదాయాలకు శతాబ్దాల క్రితమే ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతి తెచ్చింది మన చేనేత. నైపుణ్యం, సృజనాత్మక శక్తి కలబోత మన చేనేతలు. మన తెలుగు నేల చేనేత వైభవానికి పుట్టినిల్లు. మంగళగిరి, ధర్మవరం, వెంకటగిరి, ఉప్పాడ, పెడన, చీరాల, పొందూరు, మనదపల్లి, నందవరం, కొడుమూరు, ఎమ్మిగనూరు... ఇలా ఒక్కో ప్రాంతానికి ఒక్కో ప్రత్యేకత ఉంది. ఒక్కమాటలో చెప్పాలంటే ఆంధ్ర రాష్ట్రానికి చేనేత ఒక సంపద. పొందూరు ఖద్దరును మహాత్మగాంధీ మెచ్చారు. 1905 ఆగస్టు 7న స్వదేశీ ఉద్యమంలో భాగంగా విదేశీ వస్త్రాలను బహిష్కరించాలని పిలుపునిచ్చారు. ఈ రోజు జాతీయ చేనేత దినోత్సవం నిర్వహించుకోవడానికి ఆ చరిత్రే కారణం."

**టీడీపీకి, నేతన్నకు అవినాభావ సంబంధం** "తెలుగుదేశం పార్టీకి, నేతన్నకు అవినాభావ సంబంధం ఉంది. ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరమే సగం ధరకే చీర, ధోవతి ఇచ్చి నేతన్నలకు ఉపాధి కల్పించారు. వ్యవసాయం తర్వాత ఎక్కువమంది ఆధారపడింది చేనేత పరిశ్రమపైనే. సుమారు 1,22,644 కుటుంబాలు దీనిపై ఆధారపడి జీవిస్తున్నాయి. 2014-19 మధ్య అధికారంలో ఉన్నపుడు చేనేతలకు అండగా నిలబడి వారి సంక్షేమానికి కృషి చేశాం. రూ.110 కోట్ల చేనేత రుణాలు మాఫీ చేశాం. దీనికోసం ప్రతిపక్షాలతో పోరాడాం. చీరాలలో చేనేత రుణాల మాఫీ కోసం ధర్నా చేసిన చరిత్ర నాకుంది. 55,500 మంది చేనేత కార్మికులకు రూ.2లక్షల చొప్పున రూ.27 కోట్ల రుణాలు ఇచ్చాం. 90,765 కుటుంబాలకు 100 యూనిట్లు కరెంటు ఉచితంగా ఇచ్చాం. చేనేత కార్మికులకు తొలిసారిగా 50ఏళ్లకే పింఛన్‌ను ఇవ్వాలని నిర?యించిన పార్టీ టీడీపీ."

**గత ఐదేళ్లలో కుదేలు..** "ఈ ఏడాది చేనేత పరిశ్రమ రూ.1,375 కోట్ల టర్నోవర్ సాధించింది. చేనేతల ఆదాయం 30 శాతం పెరిగింది. అయితే అది సరిపోదు. ఆధునిక మార్కెట్‌ను సొంతం చేసుకునేలా నూతన నైపుణ్యాలు అందిపుచ్చుకోవాలి. నూలుపోగు వడికే కార్మికుడి నుంచి వినియోగదారుడి వరకూ అనుసంధానించే ఎకో సిస్టమ్ రూపొందించాలి. ఓపెన్ నెట్‌వర్క్ డిజిటల్ కామర్స్ (ఓఎన్‌డీసీ) కింద చేనేత ఉత్పత్తులను విస్తరించే ప్రణాళికకు శ్రీకారం చుడుతున్నాం. ఇప్పటికే 2వేల చేనేత ఉత్పత్తులు ఇందులో రిజిస్టర్ అయ్యాయి."

**రూ.74 కోట్లతో క్లస్టర్లు ఏర్పాటు** "వెంకటగిరి, మంగళగిరి, ఉప్పాడ, శ్రీకాళహస్తి, రాజాంలలో రూ.74కోట్లతో క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నాం. ఇందులో 1,374 మంది పనిచేసే అవకాశం ఉంటుంది. అమరావతిలో హ్యాండ్లూమ్ మ్యూజియం ఏర్పాటు చేస్తాం. గతంలో ఆదరణ పథకం కింద సుమారు రూ.964 కోట్లు ఖర్చుచేసి వివిధ వృత్తిదారులకు అండగా ఉన్నాం. మళ్లీ ఆదరణ-3 కింద ఆధునిక మరమగ్గాలు ఇస్తాం. చేనేత రంగంలో ఆధునికతను తీసుకొచ్చే బాధ్యతను స్వీకరిస్తున్నాం. నేత కార్మికులకు ఆధునిక ఉపకరణాలకు తోడు ముడిసరుకులు ఇప్పించి సొంతగా నేసేవిధంగా తోడ్పాటును అందిస్తాం. దేవాలయాల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణుల జీతాలను రూ.15వేల నుంచి రూ.25వేలకు పెంచాం. సెలూన్లకు 150 యూనిట్ల నుంచి 200 యూనిట్ల ఉచిత కరెంటును ఇస్తున్నాం. గీత కార్మికులకు పదిశాతం మద్యం షాపులు 50 శాతం సబ్సిడీపై ఇచ్చాం. బార్లలో కూడా వారికి పది శాతం రిజర్వేషన్లు కల్పించాం. 259 మత్స్య కార్మికులకు కుటుంబాలకు రూ.21వేల వంతున ఆర్థిక సాయం అందించాం. జీవో 217 రద్దుచేశాం. సముద్రం పక్కన నాచు పెంచేందుకు మత్స్యకార మహిళలను భాగస్వాములను చేస్తున్నాం. వడ్డెరలకు పది శాతం క్వారీలను రిజర్వు చేస్తాం. యాదవులు, కురబలకు సంక్షేమ ప?థకాలను పెద్దఎత్తున అమలుచేస్తాం."

**బీసీలను గుండెల్లో పెట్టుకుంటాం** "తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఎన్ని ఆటుపోట్లు వచ్చినా పార్టీని వీడకుండా అంటిపెట్టుకుంది బీసీలే. ప్రొద్దుటూరులో నందం సుబ్బయ్య, పల్నాడులో చంద్రయ్యలాంటి వారి త్యాగాలను మరువబోం. బీసీలను టీడీపీ గుండెల్లో పెట్టుకుని చూసుకుంటుంది. చట్ట సభల్లో కూడా బీసీలకు 33శాతం రిజర్వేషన్లు రావాలి. అది సాకారమయ్యే వరకూ పోరాడతాం. బీసీలపై ఏటా రూ.40వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో 2లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నాం. నామినేటెడ్ పదవుల్లో 30శాతం బీసీలకు ఇచ్చాం. చరిత్రలో ఎన్నడూ చూడనంత సంక్షేమాన్ని ఈ ఏడాదిలోనే చేసి చూపించాం. చేనేత సూర్యుడు ప్రగడ కోటయ్య గుంటూరు జిల్లా నిడుబ్రోలులో జన్మించడం మనందరి అదృష్టం. మీ మంత్రి లోకేశ్ సూచన మేరకు ఆయన జయంతిని అధికారికంగా జరిపిస్తాం."

**ఒక అడుగు ముందున్న లోకేశ్..** "2019లో లోకేశ్ ఇక్కడి నుంచి 5వేల ఓట్లతో ఓడిపోయారు. తాను ఓడిన చోటే మంచి మెజారిటీతో గెలవాలని పట్టుదలతో ముందుకొచ్చారు. ఈ నియోజకవర్గం నుంచి లోకేశ్ 91 వేల మెజారిటీతో గెలవడం ఓ చరిత్ర. 20 మగ్గాలతో ఇక్కడో వీవర్ శాల పెట్టారు. అదో ప్రయోగం. 3 వేల కుటుంబాలకు దుస్తులు పెట్టి, పట్టాలు అందించారు. ఆదర్శ నియోజకవర్గంగా మంగళగిరి ఉండాలన్నది లోకేశ్ సంకల్పం. ఎమ్మెల్యేలందరూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలి. చేసిన పనులను గురించి ప్రజలకు ఎప్పటికప్పుడు వివరించి చెప్పాలి. చాలామంది చేస్తున్నారు. వాళ్లందరికన్నా లోకేశ్ ఒకడుగు ముందే ఉన్నారు. ఏమాత్రం అవకాశం కుదిరినా నియోజకవర్గ ప్రజల మధ్యనే గడుపుతున్నారు. ఇదొక మంచి సంప్రదాయం."

**మంగళగిరి చేనేతకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటా: లోకేశ్** 'వివాహాలు, ఇతర ఏ శుభకార్యాలకు వెళ్లినా వారికి మంగళగిరి చేనేత వస్త్రాలను బహుమతిగా ఇవ్వడాన్ని అలవాటుగా మార్చుకున్నా. మంగళగిరి చేనేతకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటా" అని మంత్రి లోకేశ్ తెలిపారు. మంగళగిరిలో జాతీయ చేనేత దినోత్సవాన్ని నిర్వహించుకోవడాన్ని అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. చేనేత వృత్తిదారులను కార్మికులు అని సంబోధించడం కన్నా వారిని కళాకారులని చెప్పడమే సమంజసమని అన్నారు. మంగళగిరి చేనేతలంటే తనకెంతో ఇష్టమని తెలిపారు. చేనేతల ఆదాయాన్ని వందశాతం రెట్టింపు చేయాలన్నదే తన లక్ష్యంగా ప్రకటించారు. తన సతీమణి బ్రాహ్మిణి ధరించిన మంగళగిరి చేనేత చీర బాగా వైరల్ కావడంతో ఓ షాపులో అదే రకం చీరలు 98 వరకు విక్రయించారని తెలిసి చాలా ఆనందించానని పేర్కొన్నారు. మంగళగిరిలో ట్రిపుల్ ఇంజన్ సర్కారు నడుస్తోందని, నియోజకవర్గంలో 200 అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని లోకేశ్ వివరించారు.

# గిరిజన గురుకులాల్లో సిబ్బంది కొరతను భర్తీ చేయాలి.

**ఐటీడీఏలో ఖాళీగా ఉన్న బ్యాక్లాగ్ పోస్టులను నియామకం జరపాలి.**

**ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర కార్యదర్శి రవి నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నంద్యాల ఉపాధ్యక్షులు రామ్ బాలాజీ నాయక్, మరియు జిపిఎస్ సంఘం నేతలు.**

పల్లె వెలుగు నంద్యాల. శ్రీశైలం ఐటీడీఏ పరిధిలో ఉన్న గిరిజన గురుకులాల్లో ఆయా చోట్ల సిబ్బంది కొరత ఉండడంతో విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారని వెంటనే సిబ్బంది కొరతను భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ కోరారు. ఈ మేరకు గురువారం సుండిపెంటలో ఉన్న శ్రీశైలం గిరిజన సమీక ృత అభివ ృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి గౌరవ వెంకట శివ ప్రసాద్ ని రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ తన సంఘ నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి గురుకులాల్లో సిబ్బంది కొరత, బ్యాక్లాగ్ లో పోస్టుల గురించి గిరిజనులకు స్కిల్ డెవలప్మెంట్, యువతకు ఉపాధి అవకాశాలు వివిధ అంశాల గురించి చర్చించారు అనంతరం వినతి పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ ఐటిడిఏ పరిధిలో, ఆశ్రమ పాఠశాలలో కొన్నిచోట్ల వర్కర్లు, సిబ్బంది, వంట మాస్టర్లు లేకపోవడం వల్ల గిరిజన విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. తాత్కాలికంగా దినసరి వేతనం కింద వర్కర్లను ఏర్పాటు చేసి సిబ్బంది కొరతను అధికమించాలన్నారు. ఖాళీగా ఉన్న బ్యాక్ లాక్ పోస్టులను త్వరితగతిన నియామకాలు జరిపి గిరిజన గురుకులాల్లో పోస్టులు భర్తీ చేయాలన్నారు. అదేవిధంగా చదువుకున్న యువతకు ఉపాధి కల్పన కోరిక శిక్షణ కేంద్రంగా ఏర్పాటు చేసి స్కిల్ డెవలప్మెంట్ కింద వారికి ఉపాధి అవకాశాలు కల్పించి కుటుంబ జీవనాధారానికి తోడ్పాటుకు క ృషి చేయాలన్నారు. ఎస్టి కార్పొరేషన్ ట్రైకర్ ద్వారా ఎటువంటి బ్యాంక్ లింక్ తో సంబంధం లేకుండా వ్యక్తిగత సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని కోరారు.

**సానుకూలంగా స్పందించిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వెంకట శివప్రసాద్ .** గిరిజనుల అభివ ృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని, వారి సంక్షేమ అభివ ృద్ధికి ప్రత్యేక ద ృష్టి పెట్టి శిక్షణ కేంద్రాలు ఇవ్వటంతో పాటు వారికి ఉపాధి కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది అన్నారు. అదేవిధంగా ఖాళీగా ఉన్న బ్యాక్ లాక్ పోస్టులను ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లి భర్తీ చేయడమే కాకుండా ఐటిడీఏలో కొరతా ఉన్న సిబ్బందిని వెంటనే నియమించి సమస్యను పరిష్కారం చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి రవి నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాం బాలాజీ నాయక్, ప్రకాశం జిల్లా నాయకులు మత్రనాయక్, కటారి క ృష? తదితరులు పాల్గొన్నారు.



# చేనేతల అభివ ృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది

**ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా నేతన్నల్లో ఆనందం..**

**ఎంపీ బస్తిపాటి నాగరాజు**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో చేనేతల అభివ ృద్ధికి కూటమి ప్రభుత్వం క ృషి చేస్తుందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు...పార్లమెంట్ వర్షాకాల సమావేశాలలో పాల్గొంటున్న ఆయన జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఒక ప్రకటన ద్వారా నేతన్నలకు శుభాకాంక్షలు తెలిపారు...ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి ప్రతి చేనేత కార్మికుడి కుటుంబానికి నెలకు 200 యూనిట్లు , మరమగ్గాలకు 500 యూనిట్ల వరకు విద్యుత్తును ఉచితంగా అందించనుందన్నారు...అలాగే చేనేత వస్త్రాల పై కేంద్ర ప్రభుత్వం వసూలు చేస్తున్న 5శాతం జీఎస్టీ ని రాష్ట్ర ప్రభుత్వమే భరించడం తో పాటు, కార్మికులకు త్రిఫ్ట్ ఫండ్ కింద ఏడాదికి రూ.5 కోట్లు చొప్పున విడుదల చేయనుందన్నారు...నేతన్నల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు అమలు చేస్తున్న పథకాల ద్వారా కార్మికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఎంపీ నాగరాజు తెలిపారు...

# హాస్టల్స్ లో మెనూ అమాలు పరచని వార్డెన్ల పై చర్యలు తీసుకోవాలి...

**పీ ఎస్ యు జిల్లా కార్యదర్శి సురేష్....**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూల్ జిల్లా వ్యాప్తంగా బీసీ వెలేఫేర్ హాస్టల్స్ లో కొందరు వార్డెన్స్ శ్రావణమాసం కావడంతో మాంసాహార బిల్లులు వేసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలనిపి ఎస్ యు జిల్లా అద్యక్షులు అయ్యన్న పీ ఎస్ యు జిల్లా కార్యదర్శి సురేష్ బీసీ వెలేఫేర్ కార్యాలయంలో బీసీ డిడి కే ప్రసూన మేడం గారికి వినతిపత్రం యివ్వడం జరిగింది. ఈ సందరరేగా నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం శ్రావణమాసం కావడంతో బిసి వెలేఫేర్ హాస్టల్లో చదువుతున్న చాలా మంది విద్యార్థులు కోడి గుడ్డు చికెన్ తినరని దీన్ని అసర చేసుకొని కొంతమంది వార్డెన్స్ రికార్డ్స్ లో బిల్లులు పెట్టుకుంటున్నారని విద్యార్థులకు సరైన మెనూ సక్రమంగా అందించకుండ అల్పాహారం పెడుతూ హాస్టల్స్ లో సరైన మరుగుదల లేక క్లీన్ రిపేర్ చేయించకుండా శుభ్రత లోపించి విద్యార్థులు సీజనల్ వ్యాధులకు గురి అవుతూ హాస్టల్స్ లో కొన్ని గదులలో ఫ్యాన్స్ సరిగా ట్యూబ్ లైట్స్ వేయకుండా ఉంటున్నారని అద్దె భవనాలలో నడుస్తున్నాయని పక్క బిల్డింగ్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు వార్టెన్స్ హాస్టల్స్ స్థానికంగా ఉండకుండా పర్యవేక్షణ చేయకుండా ఉంటున్నారని అదేవిధంగా అసిస్టెంట్ సోషల్ వెలేఫేర్ ఆఫీసర్ హాస్టల్స్ ఇన్స్పెక్షన్ తనిఖీ చేయకపోకుండా ఇవన్నీ సమస్యలు వస్తున్నాయని ఇలాంటి వెలేఫేర్ ఆఫీసర్స్ హాస్టల్లో విచారణ చేసి సరైన మెనూ సక్రమంగా అందితట్టు విద్యార్థులకు చూడాలని వారు డిమాండ్ చేశారు.

# శ్రీ సత్య సాయి బాబా వారి శతజయంతి వేడుకలు రక్షాబంధన్ తో ప్రారంభం.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి శతజయంతి వేడుకలు పురస్కరించుకొని నంద్యాల పట్టణ నందలి మున్సిపల్ పార్కులో గల ఆయుష్ యోగా కేంద్రం నందు వ్యవస్థాపకులు ఖండే ఆనంద్ గురూజీ ఆధ్వర్యంలో 9.8. 2025 అనగా శనివారం ఉదయం 11 గంటలకు రక్షాబంధన్ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందరరేగా ఖండే ఆనంద్ గురూజీ మాట్లాడుతూ నవంబర్ 23 నాటికి భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారు అవతరించి వంద సంవత్సరాలు అవుతుంది, కాబట్టి ఆయుష్ యోగా కేంద్రం నందు యోగ సభ్యులు, దాతలు, సత్య సాయి భక్తులు మొదలగువారిచే, భగవాన్ సత్యసాయి చెప్పిన విధంగా అందర్నీ ప్రేమించండి - అందర్నీ సేవించండి అన్న నినాదంతో స్వామి అడుగుజాడల్లో నడుస్తూ స్వామి శతజయంతి సందరరేగా వంద రోజులు 100 సేవా కార్యక్రమాలు,100 సత్సంగములు, 100 భజనలు ప్రతిరోజు ఏర్పాటు చేయడమైనది ఈ 100 రోజుల సేవా కార్యక్రమంలో కంటి ఆపరేషన్లు, కుట్టు మిషన్లు, వికలాంగులకు ట్రై సైకిల్లు, వీల్ చైర్స్, కాలిపర్స్, కాళ్లు చేతులు విరిగిన వారికి క ృత్రిమ అవయవములు, చెవిటి వారికి వినికిడి మిషన్లు, రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, స్వఛరేద సంస్థలకు నిత్యావసర వస్తువులు, పేద విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్ళు, గరిణే స్త్రీలకు సీమంతం కార్యక్రమాలు, మెడికల్ క్యాంపు ఇలా ఇవేకాకుండా రకరకాలుగా ఈ వంద రోజులలో ఏదో ఒకటి సేవా కార్యక్రమం జరుగును. ఈ రక్షాబంధన్ కార్యక్రమం నకు శ్రీ సత్య సాయి ధ్యాన మండలి వ్యవస్థాపకులు సత్యసేవక్, ప్రేమారవింద బిరుదాంకితులు పూజ్యశ్రీ బిక్షమయ్య గురూజీ గారి సందేశం కూడా ఏర్పాటు చేయడమైనది.

నేను నీకు రక్ష- నీవు నాకు రక్ష- మనం ఇరువురము దేశానికి రక్ష అన్న భావనతో ఏర్పాటు చేస్తున్న ఈ రక్షాబంధన్ కార్యక్రమం నకు సోదర భావముతో అందరూ హాజరై జయప్రదం చేయవలసిందిగా కోరారు. ముఖ్య అతిథులుగా ఎన్ ఎం డి ఫరూక్, బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి , కమీషనర్ శేసన్న, రామకృషా?రెడ్డి , కౌన్సిలర్ కండే శ్యాంసుందర్ లాల్ హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం నందు కేఎస్ఆర్ ఆంజనేయులు, నాగరాజు, ధనుంజయ వర్మ, శ్రీనివాసులు, జెట్టి వెంకటేశ్వర్లు, సులోచన టీచర్ వసుమతి, మధు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దకడుబూరు తహసీల్దార్ కార్యాలయంలో తీరని రైతు సమస్యలు

**- రైతుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైన తాహసిల్దార్ గీత ప్రియదర్శిని**

**- మండలంలో ఎక్కడి భూ సమస్యలు అక్కడే...**

**- తహసీల్దార్ పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ నేతలు డిమాండ్...**

**- పత్రిక ప్రకటనలో వెల్లడించిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, సిపిఐ మండల కార్యదర్శి వీరేష్...**

పల్లె వెలుగు ప్రతినిధి షబ్బీర్ షా / పెద్దకడుబూరు మండలం ఆగస్టు 07 :- మంత్రాలయం నియోజకవర్గం, మండల కేంద్రమైన పెద్దకడుబూరులో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో గురువారం సిపిఐ నేతలు ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్ మరియు సిపిఐ మండల కార్యదర్శి వీరేష్ మాట్లాడుతూ గ్రామాలలో ఎక్కడైనా రైతుల భూ సమస్యలు ఉంటే తమ ద ృష్టికి తీసుకొనిరండి అంటూ గ్రామాలలో నిర్వహించిన రీసర్వే లో చెప్పడం జరిగింది, కానీ రైతులేమో వారి భూ సమస్యల నిమిత్తం తహసీల్దార్ ఆఫీస్ చుట్టూ తిరిగి తిరిగి చెప్పులు అరగడం తప్ప ఏ ఒక్క రైతు సమస్య కూడా తహసీల్దార్ కార్యాలయంలో పరిష్కారం కాలేదని అన్నారు. ఎమ్మార్వో ఆఫీస్ అంటే కార్యాలయం సిబ్బందికి ఇష్టరాజ్యాంగ మారిపోయిందని, ఎవరు కూడా ఇక్కడ ప్రశ్నించకూడదు అన్నట్లు పెద్దకడుబూరు తాసిల్దార్ కార్యాలయం ఉందని పేర్కొన్నారు. ఇక్కడ విధులలో ఉన్న తహసీల్దార్ సమయపాలన పాటించడం లేదని మండిపడ్డారు. రైతులు వారి సమస్యలను అర్జీధార విన్నవించుకున్న, ఆ సమస్యను పరిష్కరించిందే లేదని, ఇదిగో చేస్తాం - అదిగో చేస్తాం అని కాలయాపన చేస్తున్నారని తెలిపారు. కానీ రైతన్నలు మాత్రం వారి సమస్యలు ఎప్పటికి పరిష్కరిస్తారో అని రోజూ నిరాశతో వెనుతిరుగుతున్నారని అన్నారు. ఈ విషయంపై డివిజన్, జిల్లా స్థాయి రెవిన్యూ ఉన్నత అధికారులు స్పందించి, రైతు సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరడం జరిగింది... అలాగే పెద్దకడుబూరు మండలంలో రైతు సమస్యలు పరిష్కరించడంలో విఫలమైన తాహసిల్దార్ గీతా ప్రియదర్శిని పై ఉన్నత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నేతలు పత్రిక ప్రకటనలో డిమాండ్ చేశారు... ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు జాఫర్ పటేల్, లక్ష్మన్న, రెక్కల గిడ్డయ్య, రామంజి, వీరాంజనేయులు, గోపాల్ మరియు తదితరులు పాల్గొన్నారు...




# ఘనంగా హరిత విప్లవ పితామహుడు ఎం ఎస్ స్వామినాథన్ శతజయంతి



ఆదోని రూరల్ పల్లె వెలుగు ఆగస్టు 7 హరిత విప్లవ పితామహుడు వంగడాల స ృష్టికర్త, వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎమ్మెస్ స్వామినాథన్ శత జయంతి సందరరేగా ఆదోనిలో రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం శత జయంతి నిర్వహించారు. స్వామినాథన్ చిత్రపటానికి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే వెంకటేశులు ,జిల్లా సిఐటియూ నాయకులు రామాంజనేయులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందరరేగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే వెంకటేశులు మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ అభివ ృద్ధికి రైతుల అభివ ృద్ధికి అహర్నిశలు క ృషిచేసిన మహనీయుడని కొనియాడారు. ఈరోజు అధిక దిగుబడులు పెంచే విత్తనాలు తయారీలోనూ ఆయన పాత్ర చాలా కీలకమైంది అని అన్నారు. రైతులకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని, రైతుల రుణాలను మాఫీ చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు అనేకసార్లు సిఫారసులు చేశారన్నారు. అలాంటి మహా మేధావి మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు రైతుల రుణాలు మాఫీ చేయాలని రైతులకు కనీసం మద్దతు ధర చట్టం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే లింగన్న, సిఐటియు పట్టణ అధ్యక్షులు బి తిప్పన్న, రైతు సంఘం మండల కార్యదర్శి అయ్యప్ప, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు వెంకటేష్, రైతు సంఘం మండల నాయకులు హనుమంత్ రెడ్డి, ఏలియా, శ్రీనివాసులు హమాలి యూనియన్ నాయకులు దేవేంద్ర, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామికవేత్తలు మార్గదర్శకులు కండి

**నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ విజ్ఞాపన**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో నగరంలో పారిశ్రామిక వేత్తలు పేద ప్రజల అభ్యున్నతికి సహకారం అందించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ కోరారు. బుధవారం కల్లూరు ఇండస్ట్రీయల్ ఎస్టేట్ ఏపిఐఐసి కార్యాలయం వద్ద పారిశ్రామిక వేత్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేదరిక నిర్మూలన కోసం రూపొందించిన పీ4 కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలుపరిచేందుకు పారిశ్రామికవేత్తలు సహకరించాలని కోరారు. అన్ని రంగాల్లో ముందున్న సంపన్నులు పీ4 కార్యక్రమంలో మార్గదర్శకులుగా నమోదు చేసుకుని, వెనుకబడిన కుటుంబాలకు చేయూత నివ్వాలని కోరారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి క ృష?, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, నోడల్ అధికారులు వాజిద్, మన్సూర్, సుహైల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అదనపు పోలింగ్ కేంద్రాలపై అభిప్రాయం తెలుపండి

**రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఆర్వో సూచన**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నియోజకవర్గ పరిధిలో ప్రస్తుతం ఉన్న పోలింగ్ కేంద్రాల వద్ద అదనంగా మరో 60 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు రూపొందించిన ప్రతిపాదనలపై తమ అభిప్రాయాలను తెలుపాలని రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ పి.విశ్వనార్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. గురువారం నగరపాలక కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, రాజకీయ పార్టీల ప్రతినిధులను సూచనలిస్తే పరిగణలోకి తీసుకుంటామని చెప్పారు. ఓటర్ల సమస్యలను తమ ద ృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి క ృషి చేస్తామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ రవికుమార్, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్ సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.

**ఎస్ఐ ఎన్ .రామ్మోహన్ రెడ్డి**

మహానంది పల్లె వెలుగు యువత గంజాయి,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్ నందు నంద్యాల ఈగల్ సెల్ టీం ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు గంజాయి, మత్తుపదార్థులు, సైబర్ నేరాలు వాటి వల్ల కలిగే దుష్ప్రభావాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ.. మత్తు పదార్థాలకు అలవాటు పడి యువత జీవితాలను నాశనం చేసుకోవద్దు అని సూచించారు. మత్తు పదార్థాలు అమ్మిన, సేవించిన, కలిగివున్న నేరమన్నారు. యువత మత్తు పదార్థాలకు ఆకర్షితులై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. మాదక ద్రవ్యాలతో అనారోగ్యం పాలై జీవితం అంధకారమవుతుందని అన్నారు. యువత చదువుతోపాటు క్రీడలపై మక్కువ పెంచుకోవాలని, క్రమ శిక్షణతో కూడిన చదువు వలన ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మణరావు, నంద్యాల ఈగల్ టీం కానిస్టేబుల్ మనోహర్, ప్రసాద్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# రష్యా అధ్యక్షుడు పుతిన్ తో అజిత్ దోవల్ కీలక సమావేశం

భారత్-రష్యా మధ్య వ్యూహాత్మక సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. రష్యా పర్యటనలో ఉన్న భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, ఆ దేశ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో సమావేశమయ్యారు. మాస్కోలోని క్రెమ్లిన్‌లో జరిగిన ఈ ఉన్నత స్థాయి భేటీ ఇరు దేశాల మధ్య బలమైన స్నేహ బంధానికి నిదర్శనంగా నిలుస్తోంది.

# చుక్కలనంటిన బంగారం, వెండి ధరలు

పసిడి ధర మళ్లీ ఆకాశాన్నంటింది. అంతర్జాతీయంగా నెలకొన్న వాణిజ్య ఉద్రిక్తతల నేపథ్యంలో బంగారం ధరలు మునుపెన్నడూ లేనంత గరిష‘ స్థాయికి చేరుకున్నాయి. మన దేశీయ మార్కెట్లో 10 గ్రాముల బంగారం ధర ఏకంగా లక్ష రూపాయల మార్కును దాటేసి వినియోగదారులకు షాక్ ఇచ్చింది. అమెరికా తీసుకుంటున్న కొన్ని నిర?యాల కారణంగా పెట్టుబడిదారులు బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడిగా భావించడమే

# " నేను ట్రాఫిక్ మిత్ర "

## కార్యక్రమం ప్రారంభించిన..జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్



**కర్నూలు టౌన్ లో ఎవరైనా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కర్నూలు పోలీసు వాట్సాప్ గవర్నెన్స్ సెల్ 7777877722 నెంబర్ కు ఫోటోలు , విడియోలు పంపితే జరిమానాలు విధిస్తాం.**

**ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు వినూత్న కార్యక్రమం . ప్రతి పౌరుడు పోలీసే సహకరించాలి.**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో గురువారం కర్నూల్ ట్రాఫిక్ విభాగం పోలీసుల ఆధ్వర్యంలో కర్నూలు నగరంలోని కొండారెడ్డి బురుజు దగ్గర " నేను ట్రాఫిక్ మిత్ర " కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హాజరై " నేను ట్రాఫిక్ మిత్ర కార్యక్రమాన్ని" ప్రారంభించారు. ఈ సంధరరేగా జిల్లా ఎస్పీ మీడియాతో మాట్లాడారు. కర్నూలు జిల్లా ట్రాఫిక్ పోలీసు విభాగం వారు " నేను ట్రాఫిక్ మిత్ర కార్యక్రమం " ను ఏర్పాటు చేశారన్నారు. జిల్లా ప్రజలను, ఆటో డ్రైవర్లను, పౌరులను పోలీసు సేవలలో భాగస్వామ్యం చేసే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రజలు, యువత కూడా సహాకారం అందించాలన్నారు. అనంతరం "నేను ట్రాఫిక్ మిత్ర " పోస్టర్ (గోడ పత్రిక) ను, డ్రోన్ కెమెరాను, సిసి కెమెరాలను, జిల్లా ఎస్పీ గారు ఆవిష్కరణ చేశారు. దాతలకు జిల్లా ఎస్పీ జ్ఞాపికలు అందజేశారు. ట్రిపుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్ , రాంగ్ పార్కింగ్, మొబైల్ మాట్లాడుతూ వాహనం నడుపుట, డ్రంకెన్ డ్రైవ్, ఓవర్ స్పీడ్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ వివిధ రకాల ట్రాఫిక్ ఉల్లంఘనలపై ఏక్కడైనా కళ్ళముందు వాహనదారులు ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడినట్లయితే ఫోటో లు గాని, విడియోలు గాని తీసి ప్రజలు, యువత, ఆటో డ్రైవర్లు ఎవరైనా గాని కర్నూలు పోలీసు వాట్సాప్ గవర్నెన్స్ సెల్ 7777877722 నెంబర్ కు ఫోటోలు లేదా వీడియో లు తీసి చేరవేయాలన్నారు. ట్రాఫిక్ ఉల్లంఘన కు పాల్పడినట్లు పంపించిన ఫోటోలు, విడియోల ను కర్నూలు ట్రాఫిక్ పోలీసు విభాగం వారు , నిర్ధారణ చేసి కౌన్సిలింగ్ చేస్తారన్నారు. జరిమానాలు విధిస్తారన్నారు. ట్రాఫిక్ నియంత్రణ మనందరి భాద్యత అన్నారు. వివరాలు అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ప్రతి ఒక్క పౌరుడు పోలీసే అన్నారు. రాబోయే రోజుల్లో కర్నూలు పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కు, కర్నూలు ప్రజల భాగస్వామ్యంతోనే ట్రాఫిక్ నియంత్రణ సాధ్యమవుతుందన్నారు. త్వరలో రవాణా శాఖ, ఎపియస్ ఆర్టీసి , మున్సిపల్ కార్పోరేషన్ వంటి స్టేట్ హెూల్డర్స్ అందరితో సమావేశం నిర్వహిస్తామన్నారు. కొన్ని బస్సులు, భారీ వాహనాలు కర్నూలు టౌన్ లోకి రాకుండా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ట్రాఫిక్ పోలీసుస్టేషన్ కి ఒక డ్రోన్ కెమెరాను కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎక్కడైనా ట్రాఫిక్ అంతరాయం కలిగినట్లయితే ఆ డ్రోన్ కెమెరాతో గుర్తించి ట్రాఫిక్ ని , క్రౌడ్ కంట్రోల్ ను క్లియర్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో స్కూల్ బస్సులు, ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఒక ఆటో రోడ్డు ప్రమాదానికి గురైతే ఆ కుటుంబం మొత్తం ఇబ్బందులకు గురవుతుందన్నారు. డ్రైవింగ్ లైసెన్సులతో పాటు ఆటో నడిపే వారు ఖచ్చితంగా ఖాకీ యునిఫాం ధరించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ఎక్కడైనా అనుమానస్పద వ్యక్తులు కనపడితే నేర నివారణకు ముందస్తు సమాచారాన్ని పోలీసులకు అందించాలన్నారు. ఆ విధంగా సమాచారం అందిస్తే 50 నుండి 60 శాతం క్రైమ్ రేట్ తగ్గుతుందన్నారు. కర్నూలు టౌన్ లో ఉన్న 25 వేల మంది ఆటో డ్రైవర్లు పోలీసులకు సహకరించాలన్నారు. నేను ట్రాఫిక్ మిత్ర" పోలీసు వాట్సాప్ గవర్నెన్స్ సెల్ 7777877722 నెంబర్ గురించి ప్రజలకు , ప్రయాణికులకు తెలియజేయాలన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు , సమస్యలు ఉంటే ట్రాఫిక్ పోలీసుల ద ృష్టికి గాని, జిల్లా ఎస్పీ కి గాని తెలియజేయాలన్నారు. కర్నూలు డిప్యూటి ట్రాన్స్ పోర్టు



కమిషనర్ శాంతకుమారి మాట్లాడుతూ...ప్రజలకు, ట్రాఫిక్ కు అంతరాయం కలిగించకుండా ఆటోలను ఆటోడ్రైవర్లు రోడ్డు మధ్యలో ప్రయాణికులను ఎక్కించుకోవడానికి ఆపకుండా ఒక ప్రక్కకు వెళ్ళి ఆపాలన్నారు. ఎక్కడపడితే అక్కడే రోడ్డు మధ్యలో ఆపడం వలన ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి ప్రయాణికులకు ఇబ్బందులు కలుగుతాయన్నారు. ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ ఇనురెన్స్ (భీమా) కలిగి ఉండాలన్నారు. సుప్రీం కోర్టు గైడ్ లైన్స్ ప్రకారం ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ , ప్రతి వాహనానికి పోల్యూషన్ సర్టిఫికేట్ వ్యాలిడి ఉంటనే ఇన్సూరెన్సు క్లయిమ్ వర్తిస్తుందన్నారు. డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉండాలన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ ఆటో డ్రైవర్లకు ఖాకీ యూనిఫాం లను అందజేశారు .ఈ కార్యక్రమంలో కర్నూలు డిప్యూటి ట్రాన్స్ పోర్టు కమిషనర్ శాంతకుమారి, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ క ృష?మోహన్ , కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్, ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్, అబ్దుల్ గౌస్, నాగరాజా రావు, శేషయ్య, ఆర్ టి ఓ లు భరత్ చవాన్, ఎమ్ వి ఐ సుధాకర్ రెడ్డి, ట్రాఫిక్ పోలీసులు, స్కూల్ బస్సులు ఆటోల డ్రైవర్లు పాల్గొన్నారు.




# స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి

### సిఐటియు

బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 7: స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని కోరుతూ ఉపాధ్యక్షులు వెంకటయ్య అధ్యక్షతన సీఐటీయూ ఆఫీస్ నుండి ర్యాలీగా బయలుదేరి కరెంట్ ఆఫీస్ వద్ద గురువారం ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందరరేగా షేర్ఇట్ మండల అధ్యక్షుడు వి నాగమోహన్ సిపిఎం పార్టీ కార్యదర్శి మహమ్మద్ రఫీ మాట్లాడుతూ గతంలో విధించిన ట్రూ అప్ చార్జీల భారంతో పాటు స్మార్ట్ మీటర్లను రద్దు చే యాలన్నారు. విద్యుత్ చార్జీల పెంపుదల లేదంటూ మరల ట్రూఅప్ పేరుతో మరో 12,771 కోట్ల రూపాయల భారాన్ని పోవడానికి తక్షణమే ఉపసంహరించుకోవాలని అన్నారు. 2019 -20 నుండి 2023 -24 సంవత్సరాల సంబంధించి విద్యుత్ రిటైల్ వ్యాపార లోటు పేరుతో 12,771 కోట్ల భారం వేయడానికి విద్యుత్ పంపిణీ సంస్థలు నియంత్రణ మండలికి ప్రతిపాదనపల్లి బహిరంగ ప్రకటనలు చేశారన్నారు ఇది రాష్ట్ర ప్రభుత్వానికి తెలియకుండా జరగదని దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి చార్జీల పెంపుదలను నిలుపుదల చేయాలని అన్నారు. గత 36 నెలల నుండి 2014- 19 సంవత్సరాల కాలానికి సంబంధించిన 3వేల కోట్ల రూపాయలు చార్జీలు వసూలు చేసింది అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2022 23, 2023 -24 సంవత్సర కాలానికి గాను 15,485 కోట్ల రూపాయలు సర్దుబాటు చార్జీల ప్రారంభం 36 అన్నారు ఇది కాక 2024 25 సంవత్సరానికి ప్రతి నెల యూనిట్ కు 40 పైసలు చొప్పున ఒక సంవత్సరంలోనే 2007 కోట్ల రూపాయలు వసూలు చేసింది అని అన్నారు. గత ప్రభుత్వం చేసిన విధంగా విద్యుత్తు భారాలు వేయబో మని తగ్గిస్తామని కూటమి పార్టీలు హామీ




ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడు మాట తప్పిందని అన్నారు. ఇటీవల 449 కోట్ల రూపాయల ద్వారా చార్జింగ్ తగ్గిస్తామని ప్రచారం చేసిందని అన్నారు ఈ తనంలో మరో 1271 కోట్ల రూపాయల భారం మోపుతూ పంపిణీ సంస్థలు విద్యుత్ నియంత్రణ మండలికి ప్రతిపాదన పంపగా మండలి వాటిపై అభిప్రాయాలు తెలపాలని జూలై 30న నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. నిర?యించిన విద్యుత్ ఛార్జీలు చెల్లించిన సంవత్సరం ఐదు సంవత్సరాల తర్వాత ఆదాయం వ్యయాల మధ్య లోటు పేరుతో ట్రోప్ చార్జీలు వసూలు చేసే విధానం అక్రమం అని అన్నారు. ఈ విధానాన్ని అడ్డం పెట్టుకొని ప్రభుత్వం పంపిణీ సంస్థలు కార్పొరేట్ కంపెనీలతో అక్రమ ఒప్పందాలు అవినీతి చర్యలతో అడ్డుగోలుగా వేయించి ఆ భారాన్ని వినియోగదాలపై వేయడం సరికాదని అన్నారు. విద్యుత్ చార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా చార్జీల విధానం రద్దు చేయాలని స్మార్ట్ పీఠాలు వద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రహమ తుల్లా, జి భాష ఆంజనేయులు, భాస్కర్ మహమ్మద్, వలి, రామక ృష?, నాగరాజు అబ్దుల్లా, హుస్సేన్ బాషా మరియు సిఐటియు నాయకులు పాల్గొన్నారు

# మార్కెట్ యార్డ్ చైర్మన్ పై మండిపడ్డ వైఎస్ఆర్సిపి నాయకులు.



**డబ్బుతో పదవి కొన్నంత సులవు కాదు-సేవ చేయడం అంటే. శిల్ప కుటుంబంపై విమర్శలు తగవు. చేతనైతే మీరు సేవా కార్యక్రమాలు చేయండి హర్షిస్తాం. వైఎస్ఆర్సిపి నేతలు.**

పల్లె వెలుగు నంద్యాల. శిల్ప కుటుంబం రెండు దశాబ్దాల కాలం నుండి నంద్యాల ప్రజలకు శిల్పా సేవా సమితి ద్వారా అనేక రకాల సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న విషయం రాష్ట్ర ప్రజలందరికీ సుపరిచితమే. అయితే రాజకీయ దురుద్దేశంతో టిడిపి నేతలు నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హరిబాబు తాజాగా శిల్ప సేవా సమితి కార్యక్రమాలను విమర్శిస్తూ రైతులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపణలు చేయడం తగదని, శిల్ప కుటుంబంపై విమర్శలు చేయడం సరికాదని, చేతనైతే విమర్శించిన వారు సేవా కార్యక్రమాలను చేపట్టాలని, అటువంటి వారిని రాజకీయాలకతీతంగా తామంతా హర్షిస్తామని నంద్యాల వైఎస్ఆర్సిపి నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయంలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హరిబాబు శిల్పా కుటుంబ చేపడుతున్న సేవా కార్యక్రమాలపై అనవసరపు వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో వాక్యలను తీవ్రంగా ఖండిస్తూ మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా జాయింట్ సెక్రెటరీ శశికళ రెడ్డి, వైసీపీ నాయకుడు పార్థుడు పాల్గొన్నారు.

ఈ సందరరేగా నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కారు రవికుమార్, వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు శివయ్య మాట్లాడుతూ నంద్యాలలో గత రెండు దశాబ్దాల కాలం నుండి శిల్ప సేవా సమితి ద్వారా శిల్పాసహకార్, శిల్ప మహిళా సహకార బ్యాంక్, నంది రైతు సమాఖ్య, శిల్పా మినరల్ వాటర్ ఇలా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. అయితే నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హరిబాబు శిల్పా కుటుంబం రైతులకు అన్యాయం చేస్తున్నారని వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. నంద్యాల మార్కెట్ యార్డ్ సంబంధించి షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మించిన ప్రారంభంలో 300 రూపాయలు నెలకు బాడుగ ఏర్పాటు చేసినా కూడా ఎవరు ఆ షాప్ లను బాడుగకు తీసుకోవడానికి ముందుకు రాని నేపథ్యంలో శిల్ప సేవా సమితిని సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు ఆ షాపింగ్ కాంప్లెక్స్ లను మాజీ ముఖ్యమంత్రి శిల్పా మోహన్ రెడ్డి నెలకు 900 రూపాయలకు బాడుగకు తీసుకొని శిల్పాసహకార్, శిల్ప మహిళా బ్యాంక్, నంది రైతు సమాఖ్య ద్వారా రైతులకు సబ్సిడీపై ఎరువులు విత్తనాలను అందిస్తూ నిరంతరాయంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అయితే నేడు మార్కెట్ విలువలకు అనుగుణంగా నిబంధన మేరకు ఆ షాపింగ్ కాంప్లెక్స్ లకు బాడుగలను చెల్లిస్తున్న కూడా టిడిపి నేతలు రాజకీయ కక్షతో, దురుద్దేశంతో అగ్ర నాయకుల వద్ద వారి పబ్బం గడపడానికి వారి రేటింగ్లను పెంచుకోవడానికి అనవసర వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. ఈ చౌకబారు వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

శిల్పా సేవా సమితి ద్వారా ఎటువంటి లాభా పేక్ష లేకుండా సేవలను నిర్వహిస్తున్నారని అటువంటి వారిపై అనవసరపు వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. చేతనైతే ఎవరైతే విమర్శలు చేశారో వారు కూడా సేవా కార్యక్రమాలను చేపట్టాలని అటువంటి వారిని తాము రాజకీయాలకతీతంగా హర్షిస్తామని పేర్కొన్నారు.

## దొర్నిపాడు బలిజ సోదరుల ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయల పట్టాభిషేకం వేడుకలు



దొర్నిపాడు ఆగస్టు 7 పల్లె వెలుగు న్యూస్ మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన శ్రీక ృష?దేవరాయల విగ్రహానికి దొర్నిపాడు మండల బలిజ సోదరులు పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన పట్టాభిషేకం వేడుకలను ఘనంగా నిర్వహించారు, వారు మాట్లాడుతూ,విజయనగర సామ్రాజ్యాధినేత ఆంధ్రభోజుడు శ్రీక ృష?దేవరాయల పరిపాలనలో రాయలసీమలో ప్రజలు రత్నాలను రాశులుగా పోసి అమ్మేవారన్నారు, అంతటి ఘనకీర్తి చరిత్ర కలిగిన శ్రీక ృష?దేవరాయలకు క్రీస్తుశకం 15%ా%9 సంవత్సరంలో పట్టాభిషేకం జరిగిందన్నారు, ఆయనను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం పట్టాభిషేకం వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు వేడుకల సందరరేగా క ృష?దేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మిఠాయిలను పంచిపెట్టినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సిద్ది నారాయణ, సిద్ధి సత్యం ,రామారావు ,భాస్కర్ నాయనా గారి క ృష?దు నరసింహుడు ,వెంకటేశ్వర్లు రమణయ్య తదితరులు పాల్గొన్నారు

## పెద్దకడుబూరు తహసీల్దార్ కార్యాలయంలో తీరని రైతు సమస్యలు...

**- రైతుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైన తాహసిల్దార్ గీత ప్రియదర్శిని**

**- మండలంలో ఎక్కడి భూ సమస్యలు అక్కడే...**

**- తహసీల్దార్ పై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఐ నేతలు డిమాండ్...**

**- పత్రిక ప్రకటనలో వెల్లడించిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, సిపిఐ మండల కార్యదర్శి వీరేష్...**




(పల్లె వెలుగు) ప్రతినిధి షబ్బీర్ షా / పెద్దకడుబూరు మండలం ఆగస్టు 07 :- మండల కేంద్రమైన పెద్దకడుబూరులో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో గురువారం సిపిఐ నేతలు ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్ మరియు సిపిఐ మండల కార్యదర్శి వీరేష్ మాట్లాడుతూ గ్రామాలలో ఎక్కడైనా రైతుల భూ సమస్యలు ఉంటే తమ ద ృష్టికి తీసుకొనిరండి అంటూ గ్రామాలలో నిర్వహించిన రీసర్వే లో చెప్పడం జరిగింది, కానీ రైతులేము వారి భూ సమస్యల నిమిత్తం తహసీల్దార్ ఆఫీస్ చుట్టూ తిరిగి తిరిగి చెప్పులు అరగడం తప్ప ఏ ఒక్క రైతు సమస్య కూడా తహసీల్దార్ కార్యాలయంలో పరిష్కారం కాలేదని అన్నారు. ఎమ్మార్వో ఆఫీస్ అంటే కార్యాలయం సిబ్బందికి ఇష్టరాజ్యాంగ మారిపోయిందని, ఎవరు కూడా ఇక్కడ ప్రశ్నించకూడదు అన్నట్లు పెద్దకడుబూరు తాసిల్దార్ కార్యాలయం ఉందని పేర్కొన్నారు. ఇక్కడ విధులలో ఉన్న తహసీల్దార్ సమయపాలన పాటించడం లేదని మండిపడ్డారు. రైతులు వారి సమస్యలను అర్జీధార విన్నవించుకున్న, ఆ సమస్యను పరిష్కరించిందే లేదని, ఇదిగో చేస్తాం - అదిగో చేస్తాం అని కాలయాపన చేస్తున్నారని తెలిపారు. కానీ రైతన్నలు మాత్రం వారి సమస్యలు ఎప్పటికి పరిష్కరిస్తారో అని రోజూ నిరాశతో వెనుతిరుగుతున్నారని అన్నారు. ఈ విషయంపై డివిజన్, జిల్లా స్థాయి రెవిన్యూ ఉన్నత అధికారులు స్పందించి, రైతు సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరడం జరిగింది... అలాగే పెద్దకడుబూరు మండలంలో రైతు సమస్యలు పరిష్కరించడంలో విఫలమైన తాహసిల్దార్ గీతా ప్రియదర్శిని పై ఉన్నత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నేతలు పత్రిక ప్రకటనలో డిమాండ్ చేశారు... ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు జాఫర్ పటేల్, లక్ష్మన్న, రెక్కల గిడ్డయ్య, రామంజి, వీరాంజనేయులు, గోపాల్ మరియు తదితరులు పాల్గొన్నారు...

## గజ్జెహళ్లిలో బీజేపీ జిల్లా అధ్యక్షుడి పర్యటన

**ఉపాధ్యాయుల కొరత అసహనం**

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వసతులు కరువు**

**సమయపాలన పాటించని అధికారులు ఆగ్రహం వ్యక్తం**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు అక్కమ్మ తోట రామకృష్ణ**



హెూళగుంద. పల్లె వెలుగు ఆగస్టు 07 మండల పరిధిలోని గజ్జహల్లి గ్రామంలో బిజెపి కర్నూలు జిల్లా అధ్యక్షుడు అక్కమ్మ తోట రామక ృష? గురువారం పర్యటించారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రజా పరిషత్ పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికతనికి నిర్వహించారు. వారితోపాటు బిజెపి జిల్లా కిషన్ మార్చ జనరల్ సెక్రెటరీ చాకలి రామలింగ ఉన్నారు. ముందుగా పాఠశాలను పరిశీలించి విద్యార్థులతో చర్చించారు. ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాను తెలిపారు. వెంటనే స్పందించి మండల విద్యాశాఖ అధికారితో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని తెలిపారు. ఈ సమస్యలాగే కొనసాగితే కలెక్టర్ ద ృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తానన్నారు. అనంతరం విద్యార్థులకు భోజనాలు వడ్డించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో సరైన సదుపాయాలు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారు. డాక్టర్లు సమయపాలన పాటించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చిన రోగులు బాగోగులు చూసుకోవాలని హాస్పిటల్స్ సిబ్బందికి సూచించారు. వీరితోపాటు జిల్లా కార్యదర్శి ఉసేనప్ప యాదవ్, రాష్ట్ర ఎస్సీ కార్యవర్గ సభ్యులు యువరాజు, ఆలూరు మండల అధ్యక్షుడు బసవరాజు, హెూళగుంద మండలం ప్రధాన కార్యదర్శి మహేష్ , గొర్రెల శేఖర్, కొత్తింటి భీమేష్, వడ్డే గాదిలింగ, బోయ రమేష్, ఎల్లప్ప, జగన్నాథ ఆచారి, రంగస్వామి, గ్రామ ప్రజలు ఉన్నారు.





# రైతులను దివాలా తీయించే కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడండి.

**రుద్రవరం.పల్లె వెలుగు :** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రుద్రవరం మండలం చిన్న కంబలూరు మెట్ట వద్ద గల ఫంక్షన్ హాల్ లో సంఘం జిల్లా కార్యదర్శి టి .రామచంద్ర అధ్యక్షతన మహాసభ జరిగినది. సభ ప్రారంభంలో హరిత విప్లవ పితామహుడు, వ్యవసాయ శాస్త్రవేత్త, జాతీయ రైతు కమిషన్ కార్యదర్శి అయినా ప్రొఫెసర్ స్వామినాథన్ శత జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రైతులను ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు టి. రమేష్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు వ్యవసాయ రంగం ని సంక్షోభంలోకి నెట్టే విధంగా, రైతులందరూ దివాలా తీసే విధంగా ఉన్నాయన్నారు. అనునిత్యం ఆ దాని, అంబానీ లాంటి కార్పోరేట్ కంపెనీల లాభాలు పెంచే విధంగా, రైతుల కడుపులు కొట్టే విధంగా ఉన్నాయన్నారు. వ్యవసాయ రంగానికి బడ్జెట్ కేటాయింపుల్లో కోత,ఎరువుల సబ్సిడీ లు తగ్గించడం వల్ల. విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని, రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వడం లేదు, ప్రకటించిన మద్దతు ధరలు అమలు జరగడం లేదు. ఫలితంగా అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రైతులందరూ సంఘటితంగా ఉద్యమిస్తేనే రైతాంగ వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టగలరు అన్నారు. అనంతరం రైతు సంఘం జిల్లా సహా కార్యదర్శి రామచంద్రుడు మాట్లాడుతూ మండలంలో 43వేల ఎకరాల్లో వ్యవసాయ పంటలు పండుతున్న మండల కేంద్రంలో కనీసం ఒక కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడం, అన్ని పంట పొలాల కెళ్లే దారులు సక్రమంగా లేక, పొలాలకు మందులు ఎత్తుకుపోవడం, పండిన పంటను ఇంటికి తెచ్చుకోవడం కూడా ఇబ్బందిగా ఉన్నదని, అటవీ సమీప గ్రామాల్లో అడవి పందుల బెడదలతో మొక్కజొన్న, వరి, మినుము లాంటి పంటలు తీవ్రంగా దెబ్బతింటున్నవనీ, ఫారెస్ట్ అధికారులు రక్షణ వలయాలు ఏర్పాటు చేయాలని, శిరివెళ్ల, చిన్నకంబలూరు మెట్ట మధ్యలో ఆర్ అండ్ బి దారి తీవ్రంగా దెబ్బతిని లోతైన గుంతలు ఏర్పడడం వల్ల నిత్యం ప్రమాదాలతో ప్రజానీకం ఇబ్బంది పడుతున్న పట్టించుకునే పాలకులు కరువయ్యారన్నారు. ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో అనేక రకాల లోపాలు జరగటం వల్ల ఎల్ పి నెంబర్లు, ఆన్లైన్లో ఎక్కువ తక్కువగా నమోదు, ఒకరి భూములు మరొకరికి ఆన్లైన్ నమోదు వంటి కారణాలతో నిత్యం రెవెన్యూ అధికారులు చుట్టూ తిరుగుతున్న పరిస్థితి రైతులకు ఏర్పడిందన్నారు. అన్ని రకాల పంటలకు బీమా ప్రీమియం చెల్లింపులు ప్రభుత్వమే చేయాలన్నారు.




రైతాంగం యొక్క అన్ని రకాల సమస్యలను పరిష్కారం చేసుకోవడం కోసం రైతులు రాజకీయాలకతీతంగా సంఘాలు నిర్మించుకోవాలని అన్నారు. అందుకు మండల స్థాయిలో నేడు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండలకమిటీని ఏర్పాటు చేస్తున్నామని, ఎంపికైన సభ్యులందరూ రైతుల అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. అనంతరం 21 మందితో మండల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గురెడ్డి, కేశాలు, హరి నారాయణ, హుస్సేన్ భాష, నాగేశ్వరరావు, డి మల్లేష్, నాగేష్, కమ్మన్న, నరేష్, రామకృష? హనుమంతు తో పాటు,మండలంలోని వివిధ గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్దకడుబూరు మండలంలో నేడు బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమం...

### - మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగి రెడ్డి ఆదేశాలతో వైసీపీ మండల నేతల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహణ...

### - పీకలబెట్ట , బాపులదొడ్డి , గవిగట్టు, హులికన్వి గ్రామాలలో ఇంటికి వైసీపీ నేతల పర్యటన...

**(పల్లె వెలుగు) ప్రతినిధి షబ్బీర్ షా / పెద్దకడుబూరు మండలం ఆగస్టు 07 :-** మంత్రాలయం నియోజకవర్గం పెద్దకడబూరు మండల పరిధిలోని పీకలబెట్ట , బాపుల దొడ్డి , గవిగట్టు, హులికన్వి గ్రామాలలో శుక్రవారం ఉదయం 7గంటలకు రీకాల్ చంద్రబాబు మేనిఫెస్టో ( బాబు సూరిటి మోసం - గ్యారెంటీ ) అనే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వైసీపీ మండల నేతలు వెల్లడించారు... ఈ కార్యక్రమం మంత్రాలయం వైసీపీ హ్యాట్రిక్ ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి ఆదేశాలతో వైసీపీ మండల నేతల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు చెప్పిన, ఇచ్చిన హామీలు ఎందుకు ఇంతవరకు అమలు చేయలేదని ప్రజలకు తెలుపుతూ, అపద్దపు హామీలు చెప్పి ప్రజల ఓట్లు దండుకొని అధికారం చేపట్టిన కూటమి పార్టీ కి రాబోయే రోజుల్లో సరైన బుద్ధి చెప్పాలని గ్రామాలలోని ప్రజలకు వివరించడానికి ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు వెల్లడించారు. కావున మండలంలోని ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ లు, వివిధ అనుబంధ విభాగాల ప్రతినిధులు , మండల నాయకులు జగన్ అభిమానులు , బాలనాగి రెడ్డి అభిమానులు మరియు వైయస్సార్సీపి కార్యకర్తలు, గ్రామ కమిటీ మెంబర్లు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసినదిగా వారు కోరారు...

## యామవరం గ్రామంలో కంది మరియు రాగి విత్తనాల మినికిట్స్ పంపిణీ

**ముద్దనూరు ఆగస్టు 7 పల్లె వెలుగు** ముద్దనూరు మండలంలోని యామవరం గ్రామంలో రైతు సేవా కేంద్రంలో రైతులకు ఉచితంగా యల్.ఆర్.జి 52 కందులు మరియు ఇంద్రావతి రకం రాగులను మినికిట్స్ ప్యాకెట్లను గ్రామ నాయకులు చప్పిడి.లక్ష్మీ రెడ్డి మరియు ఒంటికొమ్ము .మురళి ధర



రెడ్డి చేతులమీదుగా పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు జాతీయ ఆహార భద్రత మరియు పోషకాల యాజమాన్య పథకం క్రింద కందులు మరియు రాగులను ఒక్కొక్క రైతుకు 4కిలోల చొప్పున డీ క్రిష్ యాప్ లో బయోమెట్రిక్ పద్దతిలో పంపిణీ చేసినట్లు తెలిపారు.రైతులు విత్తనాలు తీసుకుని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు.ప్రతి రైతు కు ప్రతి పథకం లబ్ది పొందేలా పని చేస్తున్నామని తెలిపారు.గ్రామంలో 55 మంది రైతులకు కందులు మరియు 10 మంది రైతులకు రాగి విత్తనాల ప్యాకెట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. రైతులు తమ పొలాల్లో పంట సాగు చేసి తదుపరి పంట నమోదు చేసుకోవాలి అన్నారు.సూక్ష్మ పోషకాలు కావలసిన రైతులు తప్పనిసరిగా రైతు సేవా కేంద్రంలో తమ పేర్లు నమోదు చేయించుకోవాలి అన్నారు.నిత్యము రైతులకు అందుబాటులో ఉంటూ సాగులో సలహాలు సూచనలు అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వి ఏ ఏ సి.సుధాకర్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మహానంది క్షేత్రంలో కౌంటర్లను పరిశీలించిన ఈవో.

**మహానంది, పల్లె వెలుగు** మహానంది క్షేత్రంలోని పలు కౌంటర్లు, ఆలయ పరిసరాలను ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. గురువారం దేవస్థానంలో భక్తులకు ఉచితంగా పంపిణీ చేస్తున్న ప్రసాద వితరణను తనిఖీ చేసి, నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు.ప్రసాదం పంపిణి చేసే ప్రాంతంలో పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సిబ్బందికి తెలిపారు. శుక్రవారం జరిగే సామూహిక వరలక్ష్మి వ్రతానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు.చేశారు.ఆయన వెంట ఆలయ పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి, సుబ్బారెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య , ఏ ఈ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.



## తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం.

తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని దీనికోసమే ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు వెచ్చించి అంగన్వాడి కేంద్రాలు నందు బాలింతలకు చిన్నారులకు బాల సంజీవని అందిస్తూ తల్లిపాల యొక్క విశిష్టత తెలియజేసేందుకు తల్లిపాల వారోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుం దని అంగన్వాడీ కార్యకర్త బి. వెంకటమ్మ తెలిపారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 20వ అంగన్వాడి కేంద్రం నందు అంగన్వాడీ కార్యకర్త బి వెంకటమ్మ, ఎమ్మెస్ కే వై మల్లేశ్వరి, డబ్ల్యూ డబ్ల్యూ డి ఎస్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్యకరమైన బిడ్డలుగా ఉండాలంటే తల్లులు తప్పక తల్లి పాలు ఇవ్వాలని బిడ్డలకు తల్లిపాలు ఎంత ముఖ్యమో కార్యక్రమానికి హాజరైన తల్లులకు వారు వివరించారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారుల స్పందించే పోషకాహార వివరాలను కూడా వివరిస్తూ తమ చిన్నారులను అంగన్వాడి కేంద్రాల కు పంపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయాలు నాగేశ్వరమ్మ, దేవమ్మ చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జిల్లాలో తప్పిపోయిన వారిని కనిపెట్టేందుకు ఆపరేషన్ ట్రేస్ కార్యక్రమం ఏర్పాటు.

**ప్రత్యేక పోలీస్ బృందాల ద్వారా గాలింపు చర్యలు.**

**ఆత్మకూరు టౌన్ పోలీస్ స్టేషన్ లో పది సంవత్సరాల క్రితం నమోదైన మిస్సింగ్ కేసును చేదించిన పోలీసు బృందాలు.**

**సత్ఫలితాలను ఇస్తున్న ఆపరేషన్ కార్యక్రమం.**

**జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్.**

**పల్లె వెలుగు నంద్యాల.** రాష్ట్రవ్యాప్తంగా తప్పిపోయిన బాలికలను గుర్తించడం, రక్షించడం మరియు వారి కుటుంబాలతో కలపడం కొరకు ఆపరేషన్ ట్రేస్ అనే కార్యక్రమం నిర్వహించాలన్న ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ సూచనలతో జిల్లాలోని నాలుగు సబ్ డివిజన్ లలో ఎస్ డి పి ఓ ఆధ్వర్యంలో ఆపరేషన్ ట్రేస్ కొరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది.



**ఆపరేషన్ "ట్రాక్" వివరణ**

టి.... ఫర్ ట్రాక్.

ఆర్... ఫర్ రికనెక్ట్.

ఎ... ఫర్ అసిస్టెంట్.

సి... ఫర్ కౌన్సిల్.

ఈ... ఫర్ ఎం పవర్. ఈ కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 10 సంవత్సరాల క్రితం తప్పిపోయిన అమ్మాయిని ట్రేస్ చేసి తల్లిదండ్రులకు అప్పగించిన ఆత్మకూరు పోలీసులు.

**కేసు వివరాలు.** ఆత్మకూరు పట్టణానికి చెందిన మిస్సింగ్ గర్ల్ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో తక్కువ మార్కులు వచ్చాయని తల్లిదండ్రులు మందలించడంతో 2015లో ఇంటి నుంచి వెళ్లిపోవడం జరిగింది. ఆత్మకూరు టౌన్ పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 76/2015 గా మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తులో భాగంగా గాలింపు చర్యలు చేపట్టగా ఆచూకీ లభించకపోవడంతో కేసును క్లోజ్ చేయడం జరిగింది. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు కేసు రీఓపెన్ చేసి దర్యాప్తులో భాగంగా ప్రత్యేక బృందాల ద్వారా గాలింపు చర్యలు చేపట్టడం జరిగింది. ఎట్టకేలకు కరా?టక రాష్ట్రంలో చిక్బల్లాపూర్ జిల్లాలో నగరిగిరి అనే ఓం శాంతి ఓం ఆశ్రమంలో మిస్సింగ్ గర్ల్ ఉన్నట్లు గుర్తించి నేడు ఆత్మకూరు పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి ఆత్మకూరు ఎమ్మార్వో సమక్షంలో మిస్సింగ్ గర్ల్ ను వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. పై కేసును చేదించడంలో ప్రత్యేక శ్రద్ధ కనపరిచిన ఆత్మకూరు టౌన్ ఇన్స్పెక్టర్ డి.రాము ని జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

## గణిత లెక్చరర్ కు ఘన సన్మానం




**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 7:** బండి ఆత్మకూరు ప్రభుత్వ కళాశాలలో గణిత లెక్చరర్ గా పనిచేస్తున్న లక్కిరెడ్డి రామసుబ్బారెడ్డి పదవీ విరమణ చేసిన సందర్భంగా తోటి లెక్చరర్ల బృందం విద్యార్థినీ విద్యార్థులు ఆయనను ఘనంగా సన్మానించారు. 2011లో కళాశాలలో గణిత లెక్చరరుగా బాధ్యతలు చేపట్టిన రామసుబ్బారెడ్డి 14 సంవత్సరాల పాటు కళాశాలలో పనిచేశారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ మంచి గుర్తింపు పొందారు. ఒకవైపు లెక్చరరుగా పనిచేస్తూనే మరోవైపు పేద విద్యార్థుల ఆదుకొని సేవలు అందించారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన పేద విద్యార్థులకు అడ్మిషన్ ఫీజులను చెల్లించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వెంకటనారాయణ, మండల విద్యాశాఖ అధికారి యశోద, లెక్చరర్లు రఘునాథరెడ్డి, నజీరుద్దీన్, ప్రసాద్ శివరామకృష?, సురేష్ మౌలాలి తదితరులు మాట్లాడుతూ గణిత ఉపాధ్యాయుడు రామసుబ్బారెడ్డి సేవలను ప్రశంసించారు. గణిత లెక్చరరు రామసుబ్బారెడ్డి మే 31 తేదీన పదవీ విరమణ చేశారని సెలవుల దినాల కారణంగా ఆయనను సన్మానించలేకపోయామ ని ప్రస్తుతం లెక్చరర్ దంపతులను సన్మానించి సత్కరించే కార్యక్రమాన్ని చేపట్టామని ప్రిన్సిపల్ వెంకట్ ఆయన పేర్కొన్నారు. ఫ్రెషర్ డే సందర్భంగా కాలేజీ విద్యార్థిని విద్యార్థులు కూడా లెక్చరర్ రామసుబ్బారెడ్డిని సన్మానించారు.

## ముగిసిన తల్లిపాల వారోత్సవాలు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 7 :** బండి ఆత్మకూరు మండలంలోని అంగన్వాడి కేంద్రాలలో ఈనెల 1 నుండి ప్రారంభించిన తల్లిపాల వారోత్సవాలు గురువారంనాడు ముగిశాయి. గర్భవతులు మరియు బాలింతలకు తల్లిపాలు బిడ్డకు మొట్టమొదటి వ్యాధి నిరోధక టీకాలని పుట్టిన గంటలోపు ఇచ్చే ముర్రు పాలు వ్యాధి నిరోధక శక్తికి దివ్యమైన ఔషధం. ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి. వేరే ప్రత్యామ్యాయాలను ఇవ్వకూడదు. తల్లిపాలు ఇవ్వడం వలన బిడ్డకే కాదు తల్లికి కూడా శారీరకంగా మానసికంగా ఆర్థికంగా రక్షణ లభిస్తుంది. తల్లిపాలలో బిడ్డకు అవసరమైన ప్రోటీన్లు కార్బోహైడ్రేట్లు కొవదార్థాలు విటమిన్ ఏ బి సి ఈ పుష్కలంగా ఉంటాయి. పిల్లల సంపూర? అభ్యర్థికి తల్లిపాలు మాత్రమే ఉత్తమమైన ఆహారం అని తల్లులందరికి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ రమాదేవి, సిబ్బంది ఆశా కార్యకర్తలు ఏ ఎన్ ఎం లు పాల్గొన్నారు.



## గజ్జెహళ్లిలో బీజేపీ జిల్లా అధ్యక్షుడి పర్యటన

**స్కూల్ పిల్లలకు సరైన టీచర్లు లేకపోవడంతో అసహనం.**

**మండల విద్యాధికారులతో మాట్లాడిన అధ్యక్షులు.**

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చూసి డాక్టర్ల సమయపాలన లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన అధ్యక్షులు.**

**బీజేపీ జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష? ఆకస్మిక తనఖీ.**

**ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 7** కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష? గురువారం బిజెపి జిల్లా కిషన్ మోర్చా జనరల్ సెక్రెటరీ చాకలి రామలింగ అధ్యక్షతన హొళగుంద మండలంలోని గజ్జెహళ్ళి



గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తనిఖీలు చేపట్టారు. పిల్లలకు భోజనం వడ్డించి, పిల్లలతో మాట్లాడారు. అలాగే పాఠశాల అంతా తనిఖీ చేసి టీచర్లతో మాట్లాడారు. టీచర్ల కొరతను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.తదనంతరం స్థానికంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో తనిఖీ చేశారు. రోగుల స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు.

అదే విధంగా అనారోగ్యంతో వచ్చే వారి బాగోగులు చూసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉసేనప్ప యాదవ్, రాష్ట్ర ఎస్సీ కార్యవర్గ సభ్యులు యువరాజు, ఆలూరు మండల అధ్యక్షుడు బసవరాజు, హొళగుంద మండలం ప్రధాన కార్యదర్శి మహేష్ , గొర్రెల శేఖర్, కొత్తింటి భీమేష్, వడ్డే గాదిలింగ, బోయ రమేష్, ఎల్లప్ప, జగన్నాథ ఆచారి, రంగస్వామి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని వైభవంగా నిర్వహణ








**మాచాని సోమప్ప హాల్ వేదికగా ఘనంగా కార్యక్రమం**

**వై హెచ్ ఎల్ మొబైల్ యాప్ ప్రారంభం**

**టీడీపీకి గుడ్‌బై చెప్పిన మాజీ కౌన్సిలర్లు**

**వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లోకి**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 7 ఎమ్మిగనూరు పట్టణంలోని మాచాని సోమప్ప మెమోరియల్ హాల్ వేదికగా జాతీయ చేనేత దినోత్సవాన్ని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక , పార్టీ సీనియర్ నాయకులు మరియు బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ , రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. చేనేత రంగ పునరుజ్జీవానికి తమ క ృషిని ప్రకటించిన ఈ నేతలు, కార్యక్రమాన్ని ఎంతో చక్కగా నడిపారు. ఈ సందర్భంగా బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అభివ ృద్ధి చేసిన %ూ% అనే మొబైల్ యాప్‌ను లాంచ్ చేశారు. ఈ యాప్ ద్వారా చేనేత కళాకారులు తమ ఉత్పత్తులను దేశవ్యాప్తంగా విక్రయించేందుకు, మార్కెట్ అవకాశాలను పొందేందుకు ఒక శక్తివంతమైన డిజిటల్ వేదిక సిద్ధమైంది. ఆధునిక మార్కెటింగ్ అవసరాలకు అనుగుణంగా రూపొందించిన ఈ యాప్ చేనేత ఉత్పత్తుల వ్యాప్తిని విస్తరించనుంది. కార్యక్రమంలో మాట్లాడుతూ బుట్టా రేణుక గారు, జాతీయ చేనేత దినోత్సవానికి ఉన్న చారిత్రక ప్రాధాన్యతను విశదీకరించారు. 1905లో బ్రిటిష్ ప్రభుత్వం బెంగాల్ విభజనకు పాల్పడిన సమయంలో స్వదేశీ ఉద్యమం ఉదవించిందని, ఆ ఉద్యమంలో భాగంగా భారతీయులు విదేశీ వస్త్రాలను బహిష్కరించి స్వదేశీ చేనేత వస్త్రాల వినియోగాన్ని ప్రోత్సహించిన విషయాన్ని గుర్తుచేశారు. అందుకే ఆగస్టు 7వ తేదీ చేనేత దినోత్సవంగా గుర్తింపు పొందిందని ఆమె వివరించారు. బుట్టా శివ నీలకంఠ మాట్లాడుతూ, చేనేత రంగం అనేది కేవలం ఉపాధి రంగం మాత్రమే కాదు, అది భారతీయ గ్రామీణ జీవనశైలికి ఒక ప్రతిరూపమని పేర్కొన్నారు. చేనేత రంగాన్ని పునరుజ్జీవింపజేయాలంటే, డిజిటల్ పరిజ్ఞానం, ప్రభుత్వాల మద్దతు, ప్రజల ఆదరణ అనివార్యమని తెలిపారు. ముఖ్యంగా వంశపారంపర్యంగా సాగుతున్న ఈ వ ృత్తిని ఆధునిక అవసరాలకు అనుగుణంగా మలచడం ద్వారా దాని సుస్థిరతను కాపాడవచ్చని సూచించారు. రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షుడు బుట్టా ప్రతుల్ మాట్లాడుతూ, %ూ% యాప్ ద్వారా యువతను చేనేత రంగానికి ఆకర్షించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. డిజిటల్ మార్కెట్, డిజైన్ మోడల్స్, డైరెక్ట్ టు కస్టమర్ స్ట్రాటజీలు వంటి కొత్త మార్గాలను నేసలు, అల్లకారులకు అందించడం ద్వారా వారిని ఆధునిక ప్రపంచానికి అనుసంధానించే కార్యక్రమం ఇది అని వివరించారు. కార్యక్రమంలో మాచాని సోమప్ప సేవలను నేతలు ఘనంగా స్మరించారు. సోమప్ప చేనేత రంగ అభివ ృద్ధికి అసాధారణ సేవలందించిన మహానుభావుడని, ఆయన క ృషి వల్లే ఎమ్మిగనూరుకు ప్రత్యేక గుర్తింపు లభించిందని చెప్పారు. సహకార సంఘాల స్థాపన, శిక్షణా కేంద్రాల ఏర్పాటు, ముడి సరుకుల సరఫరా, మార్కెటింగ్ వ్యవస్థల కల్పన వంటి అనేక రంగాలలో ఆయన చేపట్టిన చర్యలు చేనేత రంగ పునరుజ్జీవానికి బలమైన పునాది వేసినవని అన్నారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో చేనేత రంగానికి మొదటిసారి సమగ్ర ద ృష్టితో మద్దతు లభించిందని నేతలు గుర్తు చేశారు. ఉచిత విద్యుత్, పన్నుల తగ్గింపు, మార్కెటింగ్ మేళాలు, ఆధునిక మగ్గాల సరఫరా వంటి చర్యలు ఆయన హయాంలో అమలయ్యాయి. ఇక ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో 'నేతన్న నేస్తం' పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వేలాది నేతన్నలకు సంవత్సరానికి రూ.24,000 నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమవుతున్నదని, ఇది చేనేత రంగాన్ని నిలబెట్టే కీలక మద్దతుగా నిలుస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీకి రాజీనామా చేసి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ కౌన్సిలర్లు కొరిశెట్టి మధుబాబు, చేనేత మల్లి లకు పార్టీ కండువా కప్పి ఘనంగా స్వాగతం పలికారు. వైయస్ జగన్ పాలనలో సామాన్యులకు అందుతున్న సంక్షేమం, చేనేత రంగానికి లభిస్తున్న ప్రోత్సాహం పట్ల తమకు గల విశ్వాసమే పార్టీలో చేరడానికి ప్రేరణగా నిలిచిందని వారు తెలిపారు. మొత్తంగా ఈ కార్యక్రమం చేనేత రంగాన్ని ప్రోత్సహించే దిశగా నూతన దిశానిర్దేశాన్ని చేసింది. చేనేత కళాకారుల నైపుణ్యాన్ని గౌరవించాల్సిన బాధ్యత సమాజానిదని, ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాల వినియోగాన్ని ప్రోత్సహిస్తేనే ఈ రంగానికి భవిష్యత్ ఉందని ఈ సందర్భంగా నేతలు సందేశం అందించారు.

జాతీయ చేనేత దినోత్సవం పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమం, సంప్రదాయాన్ని, సంస్కృతిని, శ్రమను, సామాజిక బాధ్యతను సమపాళ్లలో ప్రతిబింబిస్తూ ఒక సామూహిక చైతన్యానికి ఆవిష్కరణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్ డాక్టర్ రఘు,రాష్ట్ర వీరశైవ లింగాయత్ విభాగ అధ్యక్షులు వై రుద్ర గౌడ్,ఎమ్మిగనూరు మండల పార్టీ అధ్యక్షులు బి.ఆర్.బసిరెడ్డి పార్టీ అనుబంధ విభాగాల రాష్ట్ర/జిల్లా/నియోజకవర్గ /పట్టణ/మండల/గ్రామ కమిటీ సభ్యులు,నాయకులు, కార్యకర్తలు,అభిమానుకు,చేనేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదోని ప్రజలపై ప్రేమ ఉంటే ఎమ్మెల్యే ఆదోనిలోనే ఇల్లు కట్టుకొని ఉండాలి

## ఎంహెచ్పిఎస్ నూర్ అహ్మద్ డిమాండ్.




ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 7 ఆదోని వరదలలో మునిగిపోతుంటే ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి వేరే ఊర్లలో కాలక్షేపం చేయడం బాధాకరం. ఆయనను ఆదోని ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఆదోని సమస్యలను తీరుస్తానని ప్రతి ఎన్నికల సభలోను ప్రగలాలు పలిగారు. తీరా చూస్తే ఆదోనిలో కనీసం కాలువలు కూడా తీయించలేని దుస్థితిలో ఆదోని ఎమ్మెల్యే ఉన్నారా అని ప్రశ్నిస్తున్నాము. ముఖ్యంగా ఆయన ఏరికోరి నియమించుకున్న మున్సిపల్ అధికారులే నిర్లక్ష్యంగా కాలువలు కూడా తీయకుండా వ ృత్తి బాధ్యతలు గాలికి వదిలేస్తే మరి ఎమ్మెల్యే ఎక్కడ ఉన్నారని ప్రశ్నిస్తున్నాము.అధికారులన చీవాట్లు పెట్టడం ద్వారా తన వైఫల్యాలని కప్పిపుచ్చుకోలేరని తెలియజేసుకుంటున్నాము. మరోపక్క కాల్వలు నిండిపోయి ఇళ్లల్లోకి మురుగు నీరు వెళ్లిన వారికి రేషన్ బియ్యం ఇస్తానని ఎమ్మెల్యే పార్థసారథి చెప్పడం ఆదోని ప్రజలను అవమానించడమే అని తెలియజేస్తున్నాము .ఎందుకంటే ఈరోజు రేషన్ బియ్యం ప్రభుత్వమే ఉచితంం ఇస్తోంది ఎమ్మెల్యేగారు ప్రత్యేకంగా ఇఛేదేమిటో ఆయనకే తెలియాలి.ఆదోని ప్రజలు రేషన్ బియ్యం కూడా గతి లేని వారిగా ఎమ్మెల్యే అనుకుంటున్నారా అని సూటిగా ప్రశ్నిస్తున్నాము. కాబట్టి ఆదోని ఎమ్మెల్యే మీరు సాయం చేయకపోయినా పర్వాలేదు గాని ఆదోని ప్రజలను అవమానించేలా మాట్లాడొద్దని ఒక ఆదోనివాసిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పటికైనా ఆదోని ఎమ్మెల్యే అధికారులు కలిసి ఆదోనిలో వీధి వీధిలో జరిగే సమస్యలను పరిశీలించి ఒక దీరకాలిక ప్రణాళికను రచించి దాని ప్రకారం రాబోయే చాలా సంవత్సరాల వరకు ఆదోనికీ,ఆదోని నియోజకవర్గ గ్రామాలకూ రాబోయే చాలా సంవత్సరాల వరకూ సమస్యలు రాకుండా ఒక ప్రణాళిక తయారు చేసి అమలుపరచాలని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి తరపున డిమాండ్ చేస్తున్నాము. లేనియెడల ఆదోని ప్రజలు ఎమ్మెల్యే పార్థసారథి మాటలను నీటిమూటలుగా భావించాల్సి ఉంటుంది.

# శ్రీశైలం రామయ్య టర్నింగ్ వద్ద ఢీ కొన్న రెండు బైకులు



పల్లె వెలుగు శ్రీశైలం.. శ్రీశైలం రామయ్య టర్నింగ్ వద్ద రెండు బైకులు ఢీ కొన్నాయి గురువారం రాత్రి 7 గంటల సమయంలో జరిగిన ఈ సంఘటన శ్రీశైలానికి చెందిన వ్యక్తి మ ృతి చెందినట్లు సమాచారం సున్నిపెంట నుంచి స్కూటీపై



వెళ్తున్న ఒక వ్యక్తి శ్రీశైలం నుంచి ఎఫ్జెడ్ బండిపై యువకుడు యువతీ వెళ్తుండగా ప్రమాదవశాత్తు రెండు బైకులు ఢీకొన్నాయి. సంఘటన స్థలాలకి చేరుకున్న శ్రీశైలం పోలీసులు క్షేత్రగాత్రులను 108 ద్వారా సున్నిపెంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఇద్దరికీ గాయాలు అయ్యాయి ఒక వ్యక్తి అక్కడికి అక్కడే మ ృతి చెందాడు మ ృతి చెందిన వ్యక్తి హరి శ్రీశైలం టూరిస్ట్ బస్టాండ్ వద్ద చిన్న బండి కొట్టు నడుపుతూ జీవనం సాగిస్తూ ఉంటాడు అని పోలీసులు వివరాలు తెలియజేశారు.

# చేనేత సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి కట్టుబడి ఉంది





**చేనేత అద్భుతమైన కళ**

**చేనేతకు పూర్వవైభవం**

**ఎమ్మెల్యే డాక్టర్ బీవీ**

**జయనాగేశ్వర్ రెడ్డి**

**చేనేత సంక్షేమం కోసం రాష్ట్ర**

**ప్రభుత్వం కృషి చేస్తోందని**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 7 ఎమ్మిగనూరు పట్టణంలోని కుర్ని కళ్యాణ మండపంలో జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాచీన కాలం నుంచి చేనేత జాతీయ సంపదగా కొనసాగుతోందన, చేనేత అదుతేమైన కళ అని, చేనేత కళాకారులు అందమైన డిజైన్లతో, రంగు రంగుల వస్తాలను స ృష్టించి తరతరాలుగా అందిస్తున్నారని ప్రశంసించారు. దీని వెనుక కష్టం ఎంతో ఉందని, అయినా కూడా ఈ వ ృత్తిలో కొనసాగడం అభినందనీయం అని కలెక్టర్ తెలిపారు. టెక్స్టైల్ పార్క్స్ కొరకు గుర్తించిన 77 ఎకరాల్లో ప్రత్యేకంగా చేనేత సంక్షేమం కోసం 22 ఎకరాలను కేటాయించి, డిపిఆర్ సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఇందులో రూ.6 కోట్లతో ఏపీఐఐసి ఆధ్వర్యంలో రోడ్లు, ఇతర మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. టిడ్కో గ ృహాల వద్ద ఒక ఎకరాలో వీవర్ శాల ను ఏర్పాటుచే సేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగింద న్నారు. చేనేత కార్మికులు స్వయం సహాయక సంఘాలు గా ఏర్పడితేనే చాలా సౌకర్యాలు, లబ్ధి చేకూరనున్నందున సంఘాలుగా ఏర్పడాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న 2 వేల 457 మంది చేనేత కుటుంబాలకు ఉచితంగా నెలకు 200 యూనిట్లు అదే విధంగా మరమగ్గాలు ఉన్న కుటుంబాలకు నెలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను అందించడం జరుగుతోందన్నారు. జిల్లాలో ఉన్న 3611 చేనేత కార్మికులకు ప్రతి నెల 4 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని, ఇందుకోసం ప్రతి నెల రూ. 1.44 కోట్లు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు.. సీడిపి పథకం కింద 484 మందికి రూ.78.24 లక్షల విలువగల మగ్గం పరికరాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ముద్ర పథకం కింద 166 మందికి ఒకొకరికి 50 వేల రూపాయలు చొప్పున రూ.83 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. చేనేత వస్త్రాల పై విధిస్తున్న 5 శాతం జిఎస్టీ కూడా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందన్నారు.త్రిఫ్ట్ ఫండ్ పథకం కింద 161 మందికి 2025 సంవత్సరమునకు రూ.18.08 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. నూలు కొనుగోలు పై 15 శాతం రాయితీ కూడా ఇవ్వడం జరుగుతోందని కలెక్టర్ వివరించారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ చేనేతకు పూర్వవైభవం తెచ్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం క ృషి చేస్తోందన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గాన్ని దేశ చరిత్రలో చేనేత పురిగా నిలిపిన మహానుభావుడు పద్మశ్రీ మాచాని సోమప్ప అన్నారు. ఈ ప్రాంతంలో ఉన్నటువంటి చేనేత మగ్గాలు, చేనేత వర్గానికి, చేనేత కళాకారులకు ఒక సొసైటీని ఏర్పాటుచేసి, సొసైటీ ద్వారా అనేక కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. పోగు పోగుని దగ్గరకు చేసి ఒక అగ్గిపెట్టెలో చీరని ఇమిడ్చే విధంగా నేసే సామర్థ్యం ఉన్న మీరు చేనేత కార్మికులు కాదు చేనేత కళాకారులని ఎన్నోసార్లు చెప్పడం జరిగిందన్నారు. చీర ఎమ్మిగనూరు లో నేసి గద్వాల పేర్లేసుకోవడం జరుగుతోందన్నారు. ఈ పరిస్థితిని మార్చి పూర్వ వైభవం తీసుకొని వచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం 77 ఎకరాలు టెక్స్టైల్ పార్కు కొరకు కేటాయిస్తే, అందులో 22 ఎకరాలు కేవలం చేనేత మగ్గాల కోసం కేటాయించడం జరిగిందన్నారు. ఎమ్మిగనూరులో మగ్గం వేసే 1800 మంది చేనేత కళాకారులు కుటుంబాలకు కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ 1800 మంది కూడా రానున్న రోజుల్లో అతి త్వరలోనే గతంలో లాగానే సొసైటీలు నిర్మించుకోబో తున్నామన్నారు. రాబోయే రోజుల్లో మన సొసైటీల ద్వారా టెక్స్టైల్ పార్కు లో 22 ఎకరాలలో 100 కోట్ల రూపాయలతో పైలట్ ప్రాజెక్టు మొదలు పెట్టబోతున్నా మన్నారు. తద్వారా కొత్త మగ్గాలు, ఫ్రేమ్ మగ్గాలు, లేటెస్ట్ మగ్గాలు తెప్పిస్తామన్నారు. కొత్త ఎక్విప్మెంట్తో, కొత్త రకంగా, కొత్త డిజైన్లతో ఎమ్మిగనూరు బ్రాండ్ తో మార్కెటింగ్ చేయనున్నా మని తెలిపారు.. చేనేతలకు బ్రహ్మాండంగా పని కల్పించడమే కాకుండా ఆర్థికంగా కూడా బలోపేతం చేసే విధంగా ఈ టెక్స్టైల్ పార్క్ ఉండబోతుందన్నారు. శివన్న నగర్ లో కట్టిన టిడ్కో ఇళ్లను చేనేత కళాకారులకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. పోతామన్నారు. టిడ్కో ప్రాంగణంలో ఒక్క ఎకరాలో వీవర్ శాల ను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. అదే విధంగా కొత్తగా మార్కెటింగ్ కూడా లింకప్ చేసే కార్యక్రమాన్ని కూడా చేయబోతున్నామని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి తెలిపారు. మగ్గాలపై విద్యుత్ సబ్సిడీ, జీఎస్టీ మాఫీ వంటి సహాయాలతో చేనేత వర్గానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయి మద్దతు ఇస్తుందని తెలిపారు. ఇటీవల ఆత్మహత్య చేసుకున్న రెండు చేనేత కుటుంబాలకు సహాయంగా ఒక్కొక్కరికి ?1.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ద ృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని, అంతలోపు ఈ సమస్యను కలెక్టర్ ద ృష్టికి తీసుకొని వెళ్లగా ఒక్కొక్కరికి 50 వేల రూపాయల చెక్కులను కలెక్టర్ అందజేశారన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం నుండి ఒక్క కుటుంబానికి ?1.5 లక్షల ఆర్థిక సహాయం అందించనుందన్నారు. ఎమ్మిగనూరులో తాగునీటి సమస్యల పరిష్కారానికి గాజులదిన్నె ప్రాజెక్టు నుండి 24 గంటలు నీరు అందించనున్న టెండర్లు ఆమోదం పూర్తయ్యాయన్నారు. జిల్లాలో ముద్ర రుణాలు కింద చేనేత కార్మికులకు మంజూరు అయిన రూ. 83 లక్షల 50 వేలకు సంబంధించిన మెగా చెక్కును కలెక్టర్, ఎమ్మెల్యే అందచేశారు. అనంతరం 20 మంది సీనియర్ చేనేత కళాకారులకు కలెక్టర్, ఎమ్మెల్యే సన్మానం చేశారు. ముందుగా అక్కడే ఏర్పాటు చేసిన చేనేత వస్తాలపై ఆర్గానిక్ ప్రింట్ కు సంబంధించిన స్టాల్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి, ఎల్ డి ఎం రామచంద్ర రావు, నాబార్డు డీడీఎం సుబ్బారెడ్డి, చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు నాగరాజ రావు, మున్సిపల్ కమిషనర్, ఎమ్మిగనూరు చేనేత సొసైటీ ప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.





# బిఎస్పీ జాతీయ నాయకులను సన్మానించిన కర్నూలు జిల్లా నూతన కమిటీ.




పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఈరోజు బహుజన్ సమాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం విజయవాడ హొటల్ ఐలాపురంలో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతం కుమార్ అధ్యక్షత వహించగా సెంట్రల్ స్టేట్ కోఆర్డినేటర్ అతర్ సింగ్ రావు గారు మరియు సెంట్రల్ స్టేట్ కోఆర్డినేటర్ బాలయ్య గారు ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారిని రాష్ట్ర కార్యదర్శి మంచాల లక్ష్మీనారాయణ గారి ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా అధ్యక్షులు గడిపి సామెలు, జిల్లా ఇన్చార్జి లు వనమన్న, గాడి అరుణ్ కుమార్, ఎమ్మిగనూరు అసెంబ్లీ ఇంచార్జి అంద్రి బంగారప్ప లు పూలమాలతో సత్కరించడం జరిగింది. నూతనంగా ఎన్నికైన కర్నూలు జిల్లా కమిటీ సభ్యులు జాతీయ నాయకులను మర్యాదపూర్వకంగా కలిసి వారికి క ృతజ్ఞతలు తెలియజేసి మాపై నమ్మకం వుంచి మమ్మల్ని ఎన్నుకున్నందుకు జిల్లాలో పార్టీని మా సాయిశక్తుల కొలది బలోపేతం చేస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, అన్ని జిల్లాల అధ్యక్షులు మరియు జిల్లా నాయకులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# చేనేత సంక్షేమం కోసమే కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుంది

## బిజెపి నాయకులు మండల దేశాయ్ గురురాజ్



నందవరం పల్లె వెలుగు ఆగస్టు 7 మండలకేంద్రంయైన నందవరం లో చేనేత వీధిలోని ఇట్ల నరసప్ప మరియు నేస యంకప్ప ఇంటికి వెళ్ళి వారిని శాలువాలతో సన్మానించి వారికి చేనేత దినొత్సవం సందర్బంగా వారికి స్వీట్లు పంపిణి మరియు ఆర్థిక సహాయంచేసి కూటమి ప్రభుత్వం తరపున మరియు బిజెపి తరపున అండగా ఉంటామని తెలియచేసారు. వాళ్ళ పేదరికాన్ని వారి ఇంటిపరిస్థితిని చూసి వారికి క్రొత్త ఇల్లు కూడ నిర్మించుకోవడానికి సంబందిత అదికారులతో మాటలాడి వారికి ఇండ్లు మంజూరు అయ్యేటట్లు క ృషిచేస్తానని తెలిపారు. ప్రధానమంత్రి మోడి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా నిలిచారు అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, చేనేత కాలనీ వాసులు గ్రామపెద్దలు పాల్గొన్నారు.



# మంత్రాలయం రాఘవేంద్ర స్వామి సప్త రాత్రోత్సవాలు





## భద్రత ఏర్పాట్లను పరిశీలించిన... జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** మంత్రాలయం రాఘవేంద్ర స్వామి సప్త రాత్రోత్సవాల ఏర్పాట్ల పై , మఠం పరిసర ప్రాంతాలు, తుంగభద్ర నది తీరం, ఉత్సవాలకు చేస్తున్న ఏర్పాట్లను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గురువారం సాయంత్రం మంత్రాలయం పోలీసు అధికారులతో కలిసి పరిశీలించారు. శుక్రవారం నుంచి ప్రారంభమయ్యే మంత్రాలయం రాఘవేంద్రస్వామి 354వ,సప్త రాత్రోత్సవాల ( ఆగస్టు 8 నుండి 14 వ తేది వరకు ) సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గురువారం భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులు, చిన్నపిల్లలు, ప్రజలు తుంగ భద్ర నది వరద ఎక్కువగా ఉన్నప్పుడు నదిలోకి వెళ్ళకుండా అప్రమత్తం చేయాలని జిల్లా ఎస్పీ పోలీసులకు తగు సూచనలు తెలియజేశారు.తుంగభద్రా నది తీరంలో పోలీసులు మఠం సిబ్బంది 24 గంటలు జాగ్రత్తగా బందోబస్తు నిర్వహించాలని సూచించారు. బందోబస్తు ఏర్పాట్ల లో భాగంగా తుంగభద్ర నది లో ప్రవాహం ఎక్కువగా ఉండడం వలన పోలీసులు ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాట్లను , ట్రాఫిక్ పార్కింగ్ ప్రదేశాలు, క్యూలైన్ లు, విఐపిల ప్రోటోకాల్ గురించి జిల్లా ఎస్పీకి మంత్రాలయం సిఐ రామంజులు, ఎస్ఐ శివాంజల్ లు వివరించారు. ఎమ్మిగనూరు సబ్ డివిజన్ డిఎస్పీకి, మంత్రాలయం పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ గారు పలు సూచనలు , సలహాలు తెలిపారు .అనంతరం వాహనాల పార్కింగ్ స్థలం, శ్రీ మఠంలో భక్తులకు ఏర్పాట్లు తదితర ప్రాంతాలను జిల్లా ఎస్పీ పరిశీలించారు . లక్షలాదిగా తరలివస్తున్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని డిఎస్పీ భార్గవి, సిఐ రామా%శీ%జులు, ఎస్ఐ శివాంజల్ లకు సూచించారు

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఎమ్మిగనూరు డిఎస్పీ ఎన్. బార్గవి, స్పెషల్ బ్రాంచ్ సిఐ తేజమూర్తి , మంత్రాలయం సిఐ రామంజులు , మంత్రాలయం ఎస్సై శివాంజల్, మఠం మాధవ శెట్టి ఉన్నారు.



## జీర్ణోద్ధరణ పనులపై అధికారుల పరిశీలన.



**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం తమడపల్లె గ్రామంలోని కాశీవిశ్వశ్వేరస్వామి దేవాలయ జీరో?ద్ధరణ నిర్మాణ పనులను త్వరలో ప్రారంభం చేస్తామని మహానంది ఆలయ ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం మహానంది దేవస్థానానికి అనుబంధగా ఉన్న దత్త దేవాలయం అయిన తమడపల్లె గ్రామంలోని కాశీవిశ్వశ్వేరస్వామి పురాతన దేవాలయాన్ని, పరిసరాలను పరిశీలించారు. ఈవో మాట్లాడుతూ... నెల క్రితం రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆలయ జీరో?ద్ధరణ పనులకు భూమి పూజలు చేయడం జరిగిందన్నారు. ఈ క్రమంలోనే దేవుళ్లకు నిత్యపూజలు జరుగడానికి బాల ఆలయాన్ని నిర్మించడానికి ఆలయ అర్చకులు తేళ్లపూరి వేంకటనారాయణశర్మ, గ్రామస్థులు, నాగులకట్ట- పరిసరాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచి ప్రతాపరెడ్డి, గ్రామ పెద్దలు శ్యామల జనార్ధన్ రెడ్డి, సదాశివారెడ్డి, నడిపి మురారి, శ్రీనివాసులు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సారు జర మా కాలనీ వైపు సూడండి

### జలమయమైన ఇంద్రనగర్ కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు.



**ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 7** ఆదోని పట్టణంలో గురువారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షం అతలాకుతలం చేసింది. ముఖ్యంగా ఇంద్రనగర్ కాలనీ లో పరిస్థితి మరింత విషమంగా మారింది. వర్షపు నీరు కాలువల నుంచి వెళ్తే బాగుండేదేమో కానీ మురుగు కాలువలు సరిగ్గా ఉండకపోవడంతో ఇంటింటికీ నీరు ప్రవేశించి కాలనీవాసులను తీవ్ర ఇబ్బందులపాలయ్యేలా చేసింది. ఇళ్లలోకి ప్రవేశించిన నీటితో పాఠశాల విద్యార్థుల నుంచి వ ృద్ధుల వరకు అందరూ ఇబ్బందుల్లో పడిపోయారు. ఆహారం దొరకని స్థితి, ఇంటి బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. చాలామంది తమ ఇంటి సామాగ్రిని రక్షించేందుకు నానా పాట్లు పడుతున్నారు.ఈ నేపథ్యంలో,కాలనీవాసులు ఆదోని శాసనసభ్యులు పార్థసారథి వేడుకుంటున్నారు ఒక్కసారి మా కాలనీలోకి వచ్చి ఈ దుస్థితిని చూశాక తప్పకుండా మీరు చర్యలు తీసుకుంటారని మేము నమ్ముతున్నాం. మా బాధలు కనీసం ఒక్కసారి ప్రత్యక్షంగా చూస్తే సరిపోతుంది" అని విజ్ఞప్తి చేస్తున్నారు.వర్షం ఒక్కసారి పడితే ఇలాగే ఉంటే, రాబోయే రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అన్న ఆందోళన ప్రజల్లో పెరిగిపోతోంది. అధికారులు, ప్రజా ప్రతినిధులు త్వరితగతిన స్పందించి ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

# టిడిపి నుంచి మాజీ కౌన్సిలర్లు







## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లోకి వలసలు

**ఎమ్మిగనూరు, పల్లె వెలుగు ఆగస్టు 7,** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు మరింతగా పెరుగుతోంది పట్టణంలోని మాచాని మెమోరియల్ హాల్లో ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక ఆధ్వర్యంలో టీడీపీకి చెందిన మాజీ కౌన్సిలర్ మధుబాబు ,పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి చేనేత మల్లికార్జున వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక ,పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివనీలకంఠ , రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందఠరేగా బుట్టా రేణుక మాట్లాడుతూ,ప్రజల నమ్మకాన్ని నెరవేర్చే ప్రజా ప్రభుత్వం నడిపిస్తున్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి సమర్థవంతమైన నాయకుల మద్దతు లభించడం హర్షకరం. మధుబాబు గారు, మల్లికార్జున పార్టీలో చేరడం మా శక్తిని మరింతగా పెంచుతుంది. అభివ ృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తూ నియోజకవర్గాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతీ ఒక్కరి సహకారాన్ని స్వాగతిస్తున్నాం" అని తెలిపారు. మధుబాబు,చేనేత మల్లికార్జున మాట్లాడుతూ నిజమైన ప్రజా సంక్షేమం అంటే ఏమిటో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చూపించింది. మేము ఎన్నేళ్లుగా పార్టీలో పని చేసినా, ప్రజల కోసం చేసే సేవకు తగిన గుర్తింపు అక్కడ దక్కలేదు. బుట్టా రేణుక నాయకత్వం లో, అభివ ృద్ధికి మరియు సామాజిక న్యాయానికి ప్రాధాన్యత ఇస్తున్న పార్టీకి మేము మద్దతు ఇవ్వాలని నిర?యించుకున్నాం. బుట్టా రేణుక నాయకత్వంలో కలిసి ప్రజల మధ్యకి వెళ్ళి, పార్టీ కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నాం అని అన్నారు.

## గ్రామ మాజీ సర్పంచ్ కమతం పుల్లారెడ్డిని: పరామర్శించిన భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి:



**శిరివెళ్ళ: పల్లె వెలుగు-** మండల పరిధిలోని యర్రగుంట్ల గ్రామ టీడీపీ నాయకుడు, గ్రామ మాజీ సర్పంచ్ కమతం పుల్లారెడ్డి అనారోగ్యం తో నంద్యాల పట్టణంలోని శాంతిరామ్ హాస్పిటల్లో చికిత్స పొందు తున్న విషయాన్ని తెలుసు కొన్న టిడిపి యువ నాయకు డు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి వెళ్లి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని అన్నారు. అక్కడ ఉన్న వైద్యులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఆయన వెంట మండల టిడిపి కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, మురళి టిడిపి నాయకులు ఉన్నారు.

## బ్యాంక్ పురోగాభివృద్ధి మేనేజర్ కృషి ప్రశంసనీయం



**మహానంది, పల్లె వెలుగు** ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ పురోగాభివ ృద్ధికి, ఖాతాదారులకు ఉత్తమ సేవలు అందించడంలో మేనేజర్ సుధీంద్రకుమారి క ృషి ప్రశంసనీయమని జడ్పీటీసీ కేవీఆర్ మహేశ్వర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఉల్లి మధు పేర్కొన్నారు. గురువారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ బదిలీయైన సందఠరేగా వీడ్కోలు సభను నిర్వహించారు. వారు మాట్లాడుతూ..ప్రజల ఆర్థిక పురోగాభివ ృద్ధికి అవసరమైన రుణాలను, రైతులకు వాహనాల కొనుగోలుకు, చిరువ్యాపారుల ఉన్నతికి స్వల్పకాలిక రుణాలను అందించి ప్రోత్సహించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం తిరుపాల్ రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ గిరీష్, క్యాషియర్ శ్రీకాంత్,మహానంది దేవస్థానం మాజీ చైర్మన్, వైఎస్ఆర్ సిపి మండల కన్వీనర్ పాల మహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాక్షన్ గ్రామం పై ప్రత్యేక నిఘా గడివేముల ఎస్సై సిసి నాగార్జున రెడ్డి..

**పల్లె వెలుగు దినపత్రిక** గడివేముల నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండల పరిధిలోగల ఫ్యాక్షన్ గ్రామమైన పెసర వాయి గ్రామాన్ని ఫీకటింగ్ లో భాగంగా జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేకంగా నిఘా ఉంచామని నాగార్జున రెడ్డి తనిఖీ చేశారు, పోలీసు సిబ్బంది పనితీరు గురించి అడిగి తగు సూచనలు తెలిపారు. గ్రామంలో ఎక్కడ ఎలాంటి అల్లర్లు చోటుచేసుకున్న పలు విషయాలపై సిబ్బందితో మాట్లాడారు, గ్రామంలోసీసీ కెమెరాలు నిరంతరము పర్యవేక్షణలో ఉండే విధంగా చూడాలని పోలీసుబ్బందికి తెలియజేశారు.



## మద్రివారి వివాహ వేడుక ఉదయ్ సూర్య కళ వివాహము నూతన వధూవరులకు అంబేద్కర్ చిత్రపటము అందజేత



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 7** ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా టిడిపి ఎస్సీ సెల్ ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు మరియు ఎమ్మిగనూరు మార్కెట్ డైరెక్టర్ మద్రి దావీదు కుమారుడు వివాహం నందవరం మండలం హాలహర్వి గ్రామం నందు మద్రి ఉదయ్ కుమార్ %షవసవం% సూర్య కళ వధూవరులను ఆశీర్వదించి వారికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటం అందజేసిన జై భీమ్ %వీ౯రా% ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ, వేద స్వఛరేద సేవ సంస్థ మరియు వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి కదిరికోట సునీల్ కుమార్ పాల్గొని, ఈ సందఠరేగా చిక్కం జానయ్య మాదిగ మాట్లాడుతూ..జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం స్థాపించినప్పటి నుంచి నేటివరకు 2365 అంబేద్కర్ చిత్రపటాలు అందజేసి రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా కులమతాలకు అతీతంగా దేవుళ్ళ ఫోటోలతో సమానంగా ప్రతి ఇంటికి అంబేద్కర్ చిత్రపటాలు అందజేస్తామని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ప్రభాకర్ ఎమ్మిగనూరు నియోజకవర్గ టిడిపి సోషల్ మీడియా అధ్యక్షుడు గంధాల మణికుమార్ జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సేవలో సత్యానందం, జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సలహాదారుడు ఆంజినయ్య, జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాజబాబు జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండలం ఇన్చార్జి చింపిరి చిన్నపోతప్ప, జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల ప్రధాన కార్యదర్శి శావల శాంతిరాజు, జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల నాయకులు శవాల భాస్కర్, హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ సొసైటీ కోశాధికారి బండారి మనోహర్ జై భీమ్ ఎమ్మార్పీఎస్ గోనెగండ్ల మండల ఇన్చార్జి రాజేష్ జై భీమ్ ఎమ్మార్పీఎస్ హాలహర్వి గ్రామ నాయకులు మోహన్ యాకోబు కనకవీడు రాజు మరియు పెళ్లి కుమారుడు తమ్ముడు విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



## శిరివెళ్ల -కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షునిగా కొండమడుగుల శ్రీనివాస రెడ్డి నియామకం:





**శిరివెళ్ళ: పల్లె వెలుగు-**మండల పరిధిలోని వీరారెడ్డి పల్లె గ్రామ టిడిపి లీడర్ కొండమడుగుల శ్రీనివాసరెడ్డిని కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ గా ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నియమించారు.అనంతరం సొసైటీ చైర్మన్ గా నియమితులైన టిడిపి లీడర్ కొండమడుగుల శ్రీనివాస రెడ్డి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ దంపతులను మరియు టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి క ృతజ్ఞతలు తెలిపి పట్టు శాలువులతో పూల మాలలతో సన్మానించి బొకేను అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, టిడిపి నాయకులు బత్తినేని వెంకటేశ్వరరావు, మురళి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రతా నియమాలు పాటించాలి : సీఐ దస్తగిరి బాబు



**శిరివెళ్ళ : పల్లె వెలుగు -,** రుద్రవరం పోలీస్ స్టేషన్ పరుధులలో వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం సాగించాలని శిరివెళ్ళ సర్కిల్ ఇన్స్పెక్టర్ దస్తగిరి బాబు సూచించారు...ఈ సందఠరేగా సీఐ దస్తగిరి బాబు మీడియా తో మాట్లాడుతూ... మోటర్ వెహికల్ చట్టాల గురించి వివరించారు...వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ ప్రాణనష్టం జరగకుండా వాహనాలు నడపాలని సూచించారు ఈ కార్యక్రమం లో , పోలీస్ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు...

# ఎరువుల నిల్వలు సమృద్ధిగా ఉన్నాయి రైతులు ఎలాంటి ఆందోళన పడొద్దు :జిల్లా కలెక్టర్





## పిఏసిఎస్,ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ

**భూపాలపల్లి ఆగస్టు 07 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామంలో పర్యటించారు. ఈ సందరరేగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో నడుస్తున్న ఎరువుల విక్రయ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. యూరియా ఎంత ధరకు విక్రయిస్తున్నారో రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.స్టాకు రిజిస్టర్లు, రోజువారీ నిల్వల వివరాలు పరిశీలించి సరైన విధంగా నిర్వహణ జరుగుతుందో లేదో తనిఖీ చేశారు. పట్టాలు లేని రైతులకు ఆదారికార్డు నమోదు చేస్తూ ఎరువులు ఇవ్వాలని సూచించారు.ఎరువుల నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని రైతులు ఎలాంటి ఆందోళన పడొద్దని, అవసరం మేర కొనుగోలు చేసుకోవాలని తెలిపారు. తదుపరి గ్రామంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని కూడా పరిశీలించిన కలెక్టర్, అందిస్తున్న వైద్య సౌకర్యాలను పరిశీలించారు. ఔషధాల నిల్వలు, రోగులకు ఇచ్చే సేవల గురించి సమగ్రంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు నాణ్యత పాటించాలని సూచించారు.ఎలాంటి వ్యాధులకు చికిత్స కు వస్తున్నారని వైద్యాధికారి ని అడిగి తెలుసుకున్నారు.

జ్వరం ప్రబలిన ప్రాంతంలో వైద్య కేంద్రాలు నిర్వహించాలని, ఇంటింటి సర్వే నిర్వహించి వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ సందరరేగా లాబ్, మందుల గది, జనరల్ వార్డులను పరిశీలించారు.ప్రహరి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ స్వామి,వ్యవసాయ శాఖ ఏఓ ఐలయ్య, వైద్యాధికారి తదితరులు పాల్గొన్నారు.





# చేనేత పరిశ్రమకు ఎంతో ప్రాధాన్యత ఉంది :జిల్లా కలెక్టర్





## చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు అమలు

## చేనేత కార్మికులను శాలువాతో ఘనంగా సన్మానం

**భూపాలపల్లి ఆగస్టు 07 పల్లె వెలుగు ప్రతినిధి:** చేనేత మరియు జౌళి శాఖ ఆధ్వర్యంలో గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కేంద్రంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేనేత కార్మిక సంఘాల నాయకులు కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ చేనేత పరిశ్రమకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ఇది గ్రామీణ ప్రాంతాలలో ఉపాధికి మూలస్తంభంగా నిలుస్తోందన్నారు.చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.చేనేత కార్మికులకు రుణమాఫీకి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.స్వాతంత్ర్య సముపార్జనలో చేనేత రంగం ఒక సాధనంగా నిలిచిందని అన్నారు.భారత స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో విదేశీ వస్త్రాలను బహిష్కరించాలన్న లక్ష్యంతో స్వదేశీ ఉద్యమం వచ్చినట్లు పేర్కొన్నారు.1905వ సంవత్సరం ఆగస్టు 7న స్వదేశీ వస్తువుల బహిష్కరణపై జరిగిన సమావేశంలో విదేశీ వస్త్రాలు బహిష్కరించడంతో పాటు దేశీయ ఉత్పత్తుల వినియోగానికి పిలుపునిచ్చారని, అలా విదేశీ వస్తు బహిష్కరణల కీలకరోజైన ఆగస్టు 7వ తేదీని జాతీయ చేనేత దినోత్సవంగా ఘనంగా జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు. జిల్లాలో మగ్గాలపై బట్టలు నేసే కార్మికులు చాలామంది ఉన్నారని, మహదేవ్ పూర్ మండలంలో దసలి పట్టుతో నేసే బట్టలు విదేశాలకు ఎగుమతి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందరరేగా చేనేత కార్మికులు వర్క్ షెడ్ ఏర్పాటు చేయాలని చేసిన విజ్ఞాపనను ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు.చేనేత రంగంలో విశిష్ట క ృషి చేసిన చేనేత కార్మికులను జిల్లా కలెక్టర్ శాలువాతో ఘనంగా సత్కరించారు. చేనేత దినోత్సవంపై నిర్వహించిన వ్యాసరచన, వక ృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పద్మశాలి సంగం అధ్యక్షులు భీమనాధుని.సత్యనారాయణ,చేనేత సహకార సంఘం సొసైటీ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

# ఐటీఐలో ప్రవేశానికి ఆసక్తి ఉన్న విద్యార్థుల కోసం వాక్ ఇన్ ఇంటర్వ్యూ :జిల్లా కలెక్టర్

## ఐటీఐ ప్రవేశాల వాల్ పోస్టర్లు ఆవిష్కరణ



**భూపాలపల్లి ఆగస్టు 07 పల్లె వెలుగు ప్రతినిధి:** 2025 విద్యా సంవత్సరానికి సంబంధించి ఐటీఐలో ప్రవేశానికి ఆసక్తి ఉన్న విద్యార్థుల కోసం వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న ట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.గురువారం కలెక్టర్ ఛాంబర్ లో ఐటీఐ ప్రవేశాల వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు.ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తు గడువు 28.08.2025 వరకు ఉందని,దరఖాస్తు కోసం వెబ్సైట్:%ష్ట్రజూం://ఱ్‌.వశ్రీఖఅస్త్రఖఅఖ.స్త్రశీజ.ఱఅ% ద్వారా విద్యార్థులు దరఖాస్తు చేయాలని సూచించారు. ప్రతి రోజు ఐటీఐ పని వేళ్లలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం వంటి గంట వరకు అభ్యర్థులు వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా అడ్మిషన్లు ఇవ్వనున్నట్లు తెలిపారు.విద్యార్థులు తప్పనిసరిగా తెలంగాణ రాష్ట్రానికి చెందినవారై ఉండాలని, ఆధార్, విద్యార్థి ఫొటో, సర్టిఫికెట్లు, టీసీ, 10వ తరగతి మెమోలు స్కాన్ చేసి అప్‌లోడ్ చేయాలని తెలిపారు.విద్యార్థులు అవసరమైన డాక్యుమెంట్లు అప్‌లోడ్ చేయకపోతే అడ్మిషన్ నిలుపుదలవుతుందన్నారు. ఫోన్ నంబర్ ఐడి, కౌన్సిలింగ్ కోడ్ తప్పనిసరిగా పొందాలని తెలిపారు.అవసరమైన సమాచారం కోసం 8500456034 నంబర్ కు కాల్ చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఐటిఐ ప్రిన్సిపల్ జుమ్లానాయక్, ఉపాధి కల్పన అధికారి శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# కిరణ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ములుగు జిల్లా నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న...



**ములుగు జిల్లా ప్రతినిధి వెంకటాపూర్( రామప్ప) ఆగస్టు 7( పల్లె వెలుగు న్యూస్)** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్షిదేపేట గ్రామానికి చెందిన కందికొండ కిరణ్ గారు అనారోగ్యం తో బాధపడుతూ వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు.. ఈ విషయం తెలుసుకున్న భూక్య జంపన్న గారు హాస్పిటల్ కి వెళ్లి. కిరణ్ గారి ఆరోగ్య పరిస్థితులు తెలుసు కున్నారు.. డాక్టర్ గారి తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు..

# ఘనంగా శ్రీక ృష్ణదేవరాయల 516వ పట్టాభిషేక ఉత్సవ వేడుకలు

విజయనగర సామ్రాజ్యాధినేత ఆంధ్రభోజుడు శ్రీక ృష?దేవరాయల 516వ పట్టాభిషేక వార్షికోత్సవ మహెూత్సవ ఆళ్లగడ్డ పట్టణంలో వైభవంగా ఘనంగా నిర్వహించారు నియోజకవర్గ బలిజ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి నియోజకవర్గ బలిజ సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ ఎం వి ప్రసాద్ అధ్యక్షులు నల్లగట్ల బాలుడు అర్జీ గారి నరసింహులు ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగానున్న శ్రీక ృష?దేవరాయలు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి టీబి రోడ్డు, ర్యాలీగా సెంటర్లో మానవహారంగా జయహెూ శ్రీక ృష?దేవరాయలు అనినినాదాలు చేశారు

# పట్టా భూమినిఫారెస్ట్ భూమి అంటూ తేల్చకుండా నిర్లక్ష్యం

## మండల ఫారెస్ట్ అధికారి జిల్లా అధికారిపై చర్యలు తీసుకోవాలి

## సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్



**భూపాలపల్లి ఆగస్టు 07 పల్లె వెలుగు ప్రతినిధి:** టేకుమట్ల మండలంలోని రాఘవపూర్ గ్రామ శివారులో 326 సర్వే నంబర్లో పర్వతం ఉమా పేరుమీద 9 ఎకరాలు పర్వతం మహేష్ తండ్రి యాదగిరి పేరు మీద 13 ఎకరాలు భూమి పట్టా కలిగి ఉంది పెన్నింటి లక్ష్మి పేరు మీద నాలుగు ఎకరాలు పట్ట కలిగి ఉంది ఈ భూమి ని సిపిఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం సందర్శించడం జరిగింది.మాకు పట్టా ఉంది అని చెప్పేసి మేము సాగు చేసుకుంటామని సాగుకు యోగ్యంగా చేసుకుంటున్న భూమిని ఇందులో ఫారెస్ట్ భూమి ఉందని నిలుపుదల చేసిన ఫారెస్ట్ అధికారులు నెల రోజులు అవుతున్న ఇప్పటివరకు ఇది ఫారెస్ట్ భూమిన రెవిన్యూ పట్టాభూమిన అని తేల్చడంలో నిర్లక్ష్యం చేస్తున్న ఫారెస్ట్ మండల అధికారి జిల్లా అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని ఫారెస్ట్ జిల్లా ఉన్నత అధికారులతో సర్వే నిర్వహించి రెవెన్యూ పట్టా భూమిన ఫారెస్ట్ భూమిన తేల్చాలని డిమాండ్ చేశారు.పట్టాలో ఉన్నటువంటి లబ్ధిదారులకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని ఒకవేళ ఫారెస్ట్ భూమి అయితే తక్షణమే హద్దులు ఏర్పాటు చేయాలని రెవిన్యూ భూమి పట్టా ఉంది కాబట్టి వారికి కూడా హద్దులు ఏర్పాటు చేయాలని అన్నారు.న్యాయం జరగకపోతే ఆందోళనలకు సిద్ధం చేస్తామని తెలియజేశారు.యాదగిరి పాల్గొన్నారు.

# సమస్యల సుడిగుండంలో విద్యావ్యవస్థ

## సకల సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న విద్యారంగం

## ఆగస్టు 10-30 తేదీల్లో ఎఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవాలు

## సమరశీల ఉద్యమాల ద్వారానే విద్యారంగ సమస్యలు పరిష్కారం

## ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్



**హైదరాబాద్ ఆగస్టు 07 పల్లె వెలుగు ప్రతినిధి:** సమస్యల సుడిగుండంలో, సకల సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న విద్యారంగాన్ని కాపాడలేని నిస్సహాయక స్థితిలో పాలక వర్గాలున్నాయని, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం సమరశీల ఉద్యమాలు చేయాలని, ఆగస్టు 10 నుండి 30 తేది వరకు జరిగే ఎఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవాలను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్ పిలుపునిచ్చారు.గురువారం హిమాయత్ నగర్ లోని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఆ సంఘం రాష్ట్ర సమితి సమావేశం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్ హాజరై మాట్లాడుతూ అందరికీ విద్య పేరుతో కొందరికే (కొనగలిగే వారికే) విద్యను పరిమితం చేసిన ఘనత మన పాలకులదని ఎద్దేవా చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించకుండా కొత్త సమస్యలను స ృష్టిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసి పేద, మధ్య తరగతి వర్గాలకు విద్యను పూర్తిగా దూరం చేసే కుట్ర అమలు చేస్తున్నారని దానిలో కేంద్రంలో నూతన జాతీయ విద్యావిధానం-2020 పేరుతో విద్య కార్పొరేటీకరణ, విద్య కేంద్రీకరణ, కాషాయికరణ చేయాలని చూస్తుందని విమర్శించారు.రాష్ట్రంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, విద్యా శాఖ మంత్రిని కూడా నియమించలేని దుస్థితి ఏర్పడిందని అన్నారు. రాష్ట్రంలో విద్యా సంవత్సరం ప్రారంభమై 2 నెలలు గడుస్తున్న విద్యా శాఖలో ఉన్న ఖాళీలను భర్తీ చేయలేదని, అదేవిధంగా మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు కల్పించాలని అన్నారు.గురుకులాల్లో, ఆశ్రమ విద్యాసంస్థల్లో కలుషిత ఆహారంతో విద్యార్థులు అల్లాడుతున్నారని దీనికి కారణాలేమిటో ప్రభుత్వం ఎందుకు బహిర్గతం చేస్తాలేదని ఆరోపిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న అధికారులను ఉద్యోగం నుండి తొలగించాలని అన్నారు.జూనియర్ కళాశాలలలో అమలు కానీ మధ్యాహ్న భోజన పథకమని, సమస్యల సుడిగుండంలో ప్రభుత్వ యూనివర్సిటీలు ఉన్నాయని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విద్యారంగ సమస్యలపై ఏఐఎస్ఎఫ్ అలుపెరగని పోరాటాలు గావించాలని వారు అన్నారు. భారత దేశానికి సంపూర? స్వాతంత్ర్యం కావాలని, దేశ స్వాతంత్ర్యమే లక్ష్యంగా దేశ స్వాతంత్ర్యం మా జన్మహక్కు అని 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ లోని లక్నలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) ఆవిరావేంచి మా అంతం చూసిన స్వాతంత్ర్యోద్యమ పంతం వీడం అంటూ దేశ స్వాతంత్ర్య రణరంగ సంగ్రామ పోరాటంలో అసమాన పోరాటాలు నిర్వహించి, ఎంతో మంది విద్యార్థులను త్యాగం చేసిందని కొనియాడారు. నాటి నుంచి నేటి వరకు 89 సంవత్సరాలుగా దేశ సమగ్రతపై విద్యారంగ సమస్యలపై సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘం ఎఐఎస్ఎఫ్ అని, ప్రభుత్వ విద్య పరిరక్షణకై, నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ ఆగస్టు 12 తేది నాటికి 90వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందరరేగా ఎఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవాలు ఆగస్టు 10 నుంచి 30 తేది వరకు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ వార్షికోత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రూ. 8500 వేయిల రూపాయల స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఉండడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో పాలక వర్గాలకు ఎలాంటి చిత్తశుద్ధి లేదని, ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ గ్యార నరేష్, బానోత్ రఘురాం, గ్యార క్రాంతి, బరిగెల వెంకటేష్, సి. రాజు, కాసోజ్ నాగజ్యోతి,బరిగేలా వెంకటేష్, రాష్ట్ర నాయకులు జేరిపోతుల జనార్ధన్, మచ్చ రమేష్, మురళీ క ృష?, సామిడి వంశీ వర్ధన్ రెడ్డి, భాషబోయిన సంతోష్, అజిత్, చైతన్య యాదవ్, కుమ్మరి సాగర్, ప్రీతమ్, పార్థసారథి, పవన్,నెల్లి సత్య, ప్రణీత్ గౌడ్, ప్రవీణ్, వి. ఆంజనేయులు, బి. ప్రేమ్ కుమార్, దినాకర్, కైలాస్, కేశవ్, అక్రమ్ వెంకటేష్, అనిల్, హరీష్, దత్తు రెడ్డి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మిరప నర్సరీల తనిఖీ చేసిన జిల్లా ఉద్యాన శాఖ అధికారి

**భూపాలపల్లి ఆగస్టు 07 పల్లె వెలుగు ప్రతినిధి:** చిట్యాల మండలంలోని జూకల్ మరియు చల్లగరిగే గ్రామ శివారులలో అనుమతి పొందిన మిరప నర్సరీలను జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎడ్ల సునీల్ కుమార్ ఈ రోజు సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఈ సంవత్సరం 10 మిరప నర్సరీలకు లైసెన్సులు రెన్యూవల్ చేసినట్లు తెలిపారు.లైసెన్సుదారులు నర్సరీ చట్టం ప్రకారం విధిగా నిబంధనలు పాటించాలని, నర్సరీ నిర్వహణలో రిజిస్టర్లు తప్పనిసరిగా నిత్యము అప్డేట్ చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు.ముఖ్యంగా నర్సరీలో సస్యరక్షణ చర్యలు, నారు వయసు, అమ్మకాలు మొదలైన వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, మిరప నారును కేవలం 35 నుంచి 40 రోజుల వరకే పెంచాలనీ, అనంతరం వాటి ఉత్పత్తి వివరాలు నమోదు చేయాలనీ ఆయన సూచించారు.నర్సరీ చట్టం ఉల్లంఘిస్తే నర్సరీలపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. లైసెన్సుతో కూడిన నర్సరీలపై పర్యవేక్షణ మరింతగా బలపరచనుందని తెలిపారు.



# బీఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలపై కాంగ్రెస్ తీవ్ర ప్రతిస్పందన

## షాద్ నగర్ లో అభివృద్ధి కార్యక్రమాలపై .. విమర్శలు తగవు పట్టణ కాంగ్రెస్ నేతలు

**షాద్ నగర్, ఆగస్టు 7: (పల్లె వెలుగు దినపత్రిక)**బీఆర్ఎస్ పార్టీ నాయకుల విమర్శలపై షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఘాటుగా స్పందించింది. స్థానిక బీఆర్ఎస్ అధ్యక్షుడు నటరాజ్ చేసిన వ్యాఖ్యలు అనవసరమైనవని, అభివృద్ధిపై విమర్శలు చేసే ముందు వాస్తవాలు తెలుసుకోవాలని కాంగ్రెస్ నేతలు హితవు పలికారు. గురువారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కే. చెన్నయ్య. ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో జరిగిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నాయకత్వంలో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. రోడ్లు, అంగన్వాడి కేంద్రాలు, మౌలిక వసతుల కల్పనలో సమగ్రమైన అభివృద్ధి సాధించామని తెలిపారు.ప్రజల ఆశీస్సులే మా బలంపార్టీకి చెందిన నాయకులు ముబారక్ అలీ ఖాన్, రాజేందర్ రెడ్డి, అందే మోహన్, దిలీప్, షరీపుద్దీన్ తదితరులు మాట్లాడుతూ... ఇతరులు విమర్శలకే పరిమితమవుతున్న వేళ, మేము అభివృద్ధి మీద దృష్టి పెడుతున్నాం. ప్రజల సమస్యలను నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడమే మాకు ముఖ్యం" అని పేర్కొన్నారు.ప్రైవేట్ సైన్యాలు కాదు %--% ప్రజల మద్దతే మా బలం,కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల మధ్య ఉంటారు, ప్రభుత్వ కార్యాలయాలు లేదా ఇతర మార్గాల్లో ప్రభావం చూపించేందుకు ప్రయత్నించరు. అభివృద్ధి కింద 29 కోట్ల పనులు జరుగుతున్నాయి. అదే ఎందుకు కొందరికి కంటగింపవుతుందో అర్థం కావడం లేదు" అని వారు వ్యాఖ్యానించారు.ఆహ్వానం ఆరోపణలకు బదులుగా చర్చకు సిద్ధం వివాదాస్పద వ్యాఖ్యలకు బదులుగా బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, అభివృద్ధి ఎవరు చేశారు, ఎవరు చేయలేదు అనే అంశాలపై ఆధారాలతో మాట్లాడేందుకు తాము వెనుకాడబోమని కాంగ్రెస్ నేతలు స్పష్టం చేశారు. ఈ ప్రెస్ మీట్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మాజీ కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముబారక్ అలీ ఖాన్, ఖదీర్, పటేల్ రోడ్ సర్వద్దీన్, నీరటి వాసు యాదగిరి. తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఉపాధ్యాయుడి పాడు పని..

## పగలు పాఠశాలలో బోధనలు.. రాత్రి గుప్తనిధుల తవ్వకాలు నాగర్ కర్నూల్ జిల్లాలో కలకలం సృష్టిస్తోన్న ఘటన

**నాగర్ కర్నూల్ ఆగస్టు 07 (పల్లె వెలుగు దినపత్రిక)**దొంగతనాలు, గుప్తనిధుల తవ్వకాలు చేసే ముఠా సభ్యులు ఇటీవల హైదరాబాద్ లో బంగారం విక్రయించే క్రమంలో పోలీసులకు పట్టుబడిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన 9 మంది సభ్యులు గల ముఠా గుప్తనిధుల తవ్వకాలు.. దొంగతనాలు చేస్తూ ఆ బంగారాన్ని.. వస్తువులను వివిధ పట్టణాల్లో విక్రయిస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా కొన్ని వారాల క్రితం ముఠా సభ్యులు సికింద్రాబాద్ లో బంగారం షాపులో బంగారం విక్రయించడానికి వెళ్లారు. అనుమానం వచ్చిన షాపు యజమాని పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. పోలీసులు బంగారం విక్రయించే వారిలో ఒకరిని అదుపులోకి తీసుకుని విచారణ జరపడంతో ముఠాలోని సభ్యుల వివరాలు వెలుగులోకి వచ్చాయి. దీంతో పోలీసులు ముఠాలోని తొమ్మిది మందిపై కేసులు నమోదు చేశారు. అనంతరం నిండితులను సికింద్రాబాద్ అడిషనల్ చీఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో ప్రవేశపెట్టారు. నిందితులను రిమాండ్ కు పంపాలని చీఫ్ మెజిస్ట్రేట్ ఆదేశించడంతో చంచల్గూడ జైలుకు తరలించారు. జైలుకు వెళ్లిన వారిలో నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన సాయిబాబా అనే ఉపాధ్యాయుడు ఉన్నాడు. అతను ఈ మధ్యే నారాయణపేట జిల్లా మాగనూరు మండలం ఉజ్జల్లి ప్రాథమిక పాఠశాలకు బదిలీ అయ్యారు. అతను కూడా ముఠాలో సభ్యుడిగా ఉన్నట్లు గుర్తించి రిమాండ్ కు తరలించారు. ఉపాధ్యాయుడు రిమాండ్ లో ఉన్న విషయాన్ని సంబంధిత అధికారులు నారాయణపేట డీఈఓకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు ఆయన ఈనెల రెండో తేదీన ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయడానికి ఆదేశాలు జారీ చేశారు. ముఠాలో ఒక ఉపాధ్యాయుడు ఉండడం ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశం అయ్యింది.



# రహదారుల వెంట వ్యర్థాలను వేయరాదు

### మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి



**కడ్తాల ఆగస్టు 07 (పల్లె వెలుగు దినపత్రిక)** పారిశుద్ధ్య నిర్వహణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గ్రామపంచాయతీలకు ప్రతి ఒక్కరు సహకరించి ఆరోగ్యకరమైన గ్రామాలుగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి(%బాచీ% రెడ్డి) అన్నారు. గురువారం కడ్తాల్ గ్రామ పంచాయతీ పరిధిలో శ్రీశైల ప్రధాన రహదారి వెంట గ్రామ పంచాయతీ సిబ్బంది నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను స్థానిక మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి(%బాచీ% రెడ్డి) పరిశీలించారు. రహదారుల గుండా ఉన్న ప్లాస్టిక్ ను సిబ్బంది సహాయంతో సేకరించారు. ఈ సందరరేగా రహదారుల గుండా ప్లాస్టిక్ మరియు వ్యర్థాలు వేయరాదని వ్యర్థాలను రోడ్ల వెంట వేయడం వలన తీవ్రమైన ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. వ్యర్థాలను రోడ్ల వెంట వేసిన వారికి గ్రామ పంచాయతీ తరపున జరిమానా విధిస్తారు అని హెచ్చరించారు. జాతీయ రహదారులలో నిర్వహించే పారిశుద్ధ్య నిర్వహణ పనులు గ్రామపంచాయతీలకు పెనుబారంగా మారాయని తెలిపారు. గ్రామంలో అంతర్గత రోడ్ల వెంట మరియు ప్రధాన కూడలులలో ఉన్న వ్యర్థాలను సిబ్బంది సాయంతో తొలగించారు. గ్రామ ప్రజలు సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు నాగిళ్ళ మల్లయ్య,మూఢ అశోక్,ప్రవీణ్ మరియు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ గమనకు వీడ్కోలు పలికిన అపూర్వ స్నేహితులు.

**మంచిర్యాల బ్యూరో ఆగస్టు 7 పల్లె వెలుగు** నస్పూర్ ఇటీవల శ్రీరాంపూర్ ఏరియాలో జరిగిన భగత్ సింగ్ విద్యా మందిర్ పూర్వ విద్యార్థుల (1983-2013) ఆత్మీయ సమ్మేళనానికి ఆస్ట్రేలియా లో స్థిరపడిన 1996-97 బ్యాచ్ కు చెందిన జనగామ సమ్మయ్య హాజరై తిరుగు ప్రయాణం లో వీడ్కోలు పలుకుతూ ఆత్మీయ మిత్రులు తలారి శంకర్, రేణుక ఆధ్వర్యంలో గురువారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన వేడుకలో స్నేహితులందరు పాల్గొని వీడ్కోలు పలికారు. ముందుగా మిత్రులందరు కలిసి ఆనందంగా కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ..... జీవితంలో ఉన్నత చదువులు చదివి ఎంత ఎత్తు ఎదిగిన పదవ తరగతి విద్యార్థులకు ఉన్న అనుబంధం, ఆత్మీయత ఇంకొకరితో కలగదని తెలిపారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అని తెలిసిన వెంటనే ఎంతో ఉత్సాహంగా ఆస్ట్రేలియాలో స్థిరపడిన మా స్నేహితుడు (జనగామ సమ్మయ్య) హాజరవ్వడం స్నేహ బంధానికి ప్రతీకా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు చిప్ప శంకర్,గజ్జి రమేష్,జల్లి సంజీవ్,గాజుల శ్రీను,రాదండి లక్ష్మి, డి.సరళ, కె. సరిత పాల్గొన్నారు



# మంచిర్యాలను అక్షరాస్యత జిల్లాగా తీర్చిదిద్దాలి.

### జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య.



**మంచిర్యాల బ్యూరో ఆగస్టు 7, పల్లె వెలుగు** మంచిర్యాల జిల్లాను నిరక్షరాస్యులు లేని అక్షరాస్యత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య అన్నారు. నవభారత సాక్షరత కార్యక్రమంలో భాగంగా గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, విద్యాశాఖ అదనపు సంచాలకులు శ్రీనివాస చారి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందరరేగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.... ఉల్లాస్ కార్యక్రమం ప్రత్యేకంగా 3 అంశాలతో ఉంటుందని, మొదటిది 15 సంవత్సరాలు దాటిన నిరక్షరాస్యులకు విద్యను అందించడం, రెండవది 10వ తరగతి, ఇంటర్ అనుత్తీరు?లైన వారిని ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఉత్తీర?త సాధించేలా కృషి చేయడం, మూడవది సమాజంలో ప్రత్యేక అవసరాలు కలిగిన వారికి చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ కార్యక్రమాలలో పాల్గొని సమాజంలో ఉన్న నిరక్షరాస్యతను నిర్మూలించవలసిన అవసరం ఉందని, ప్రతి మండలం నుండి ఇద్దరు రిసోర్స్ పర్సన్లు మండల కేంద్రంలో జరిగే శిక్షణలో పాల్గొని గ్రామస్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. 1971 నుండి వయోజన విద్యా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, ఇందులో భాగంగా జిల్లాలోని 31 వేల 435 మంది నిరక్షరాస్యులను గుర్తించి వాలంటీర్ల ద్వారా చదువు చెప్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రు నాయక్, కమ్యూనిటీ మొబైల్ అధికారి చౌదరి, క్వాలిటీ కోఆర్డినేటర్ సత్యనారాయణమూర్తి, శ్రీనివాస్, జిల్లా సైన్స్ అధికారి రాజగోపాల్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ వసతి గృహాలు, హాస్టళ్ల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే జీఎస్సార్..

**భూపాలపల్లి ఆగస్టు 07 పల్లె వెలుగు ప్రతినిధి:** ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీ), హాస్టల్స్, వసతి గృహాల నిర్వహణ, విద్యార్థుల భోజన సౌకర్యాలు, సమస్యల పరిష్కారంపై సమీక్షా సమావేశాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నిర్వహించారు.ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్లు పాల్గొన్నారు.విద్యార్థులకు సరైన భోజన మెనూ,నీటి సదుపాయాలు,భద్రత, నర్సుల నియామకం వంటి అంశాలపై ఎమ్మెల్యే పలు కీలక సూచనలు చేశారు.ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు పట్ల ఆశాజనకంగా ఉండాలి. వారికి విద్యతో పాటు హాస్టల్ సదుపాయాలు, ఆహారం, ఆరోగ్య పరిరక్షణను సమర్థంగా అందించడం మన బాధ్యత.అదనంగా, ఇటీవల తన సందర్శనలో గమనించిన కొన్ని లోపాలపై ఆయన అధికారులకు సూచించారు.మీకు ఏమైనా సమస్యలుంటే నా దృష్టికి తీసుకురావాలని నేను మీ సమస్యలను పరిష్కరిస్తానని చెప్పారు.విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలని, వారి ఆరోగ్యం, భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా విద్యా శాఖ అధికారి రాజేందర్, మండల విద్యా అధికారులు పాల్గొన్నారు.



# జీవన విలువల రక్షణకై తీసుకొనే సంకల్పమే రక్షబంధన్

### సంఘ్ జిల్లా ప్రచార ప్రముఖ్ రామ్మోహన్



**వెల్దండ ఆగస్టు 07 పల్లె వెలుగు దినపత్రిక** వెల్దండ మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామంలో గురుపూజ రక్షాబంధన్ కార్యక్రమం జీవన విలువలను రక్షించుకోవడానికి సంకల్పం తీసుకునే పండుగే రక్షాబంధనని కల్వకుర్తి సంఘ ప్రముఖ్ రామ్మోహన్ అన్నారు గురువారం ఉదయం బొల్లంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ముందస్తుగా రాఖీ పండుగను నిర్వహించారు విద్యార్థులచే పరస్పరం రాఖి కట్టించి నీకు నేను రక్ష నాకు నువ్వురక్ష మనిద్దరం దేశానికి ధర్మానికిరక్షా అని ప్రమాణం చేయించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్ల ప్రేమానురాగాలకు ప్రత్యేకంగా జరుపుకునే రాఖీ పండుగ ఆధునిక కాలంలో కూడా ఈ పండుగ సమానత్వం ఐకమత్యం రక్షణ ప్రేమానురాగాలకు ప్రతీకంగా నిలిచిందన్నారు రక్షాబంధనం అంటే రక్షణ కోసం బంధం అని అన్నారు విద్యార్థులు యువత చక్కని క్రమశిక్షణతో అలవర్చుకొని మనం ఈ జాతి సమైక్యతను సమగ్రతను కుటుంబ వ్యవస్థకు పర్యావరణాన్ని రక్షిస్తూ దేశ సరిహద్దుల్లో సైన్యానికి మద్దతు లేస్తూ విజ్ఞాన ప్రపంచంలోకి భారతదేశం తీసుకెళ్లాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు సంఘ వక్తలు శోభన్ బాబు. జగన్ . భారతీయ జనతా పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆందోజు శ్రీనివాస్ చారి. బొల్లంపల్లి గ్రామ బిజెపి అధ్యక్షులు వెంకట యాదవ్ వెంకటేష్ చారి నరేష్ శ్రీను చిన్న మల్లయ్య ఆంజనేయులు గ్రామ యువకులు పాల్గొనడం జరిగింది



# ఏసీబీకి చిక్కిన ఇరిగేషన్ శాఖ అవినీతి తిమింగలం



**అలంపూర్ పల్లె వెలుగు దినపత్రిక** ఇరిగేషన్ శాఖకు చెందిన శాఖ మరొక అవినీతి మింగడం ఏసీబీ అధికారులు వేసిన వలలో చిక్కుకున్నాడు. రెండు రోజుల క్రితమే మహబూబ్ నగర్ ఇరిగేషన్ శాఖ ఏఈ ఒకరు ఏసీబీకి చిక్కగా గురువారం అలంపూర్ ఇరిగేషన్ డీఈ శ్రీకాంత్ నాయుడు ఆర్డీఎస్ కార్యాలయంలో కాంట్రాక్టర్ నుంచి రూ.11వేలు లంచం తీసుకుంటుండగా పట్టుబడ్డాడు. ఎందుకు సంబంధించిన వివరాల ప్రకారం.. మూడు లక్షల రూపాయల కాంట్రాక్టు పనులకు సంబంధించి ఎం బి చేయడానికి డీఈ రూ. 12 వేలు లంచం డిమాండ్ చేసి.. 11000 ఇవ్వాలని డిమాండ్ చేశాడు. సార్ పనులలో నష్టం వచ్చింది డబ్బులు ఇవ్వలేము అని చెప్పినప్పటికీ తప్పనిసరిగా మాకు మూడు శాతం కమిషన్ ఇవ్వాల్సిందే అని డిమాండ్ చేశాడు. దీంతో కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను సంప్రదించాడు. ఈ మేరకు ఏసీబీ మహబూబ్ డీఎస్పీ బాలకృష? ఆధ్వర్యంలో వారి బృందం డి కాంట్రాక్టర్ నుంచి డబ్బులు తీసుకుంటుండగా పట్టుకుని కేసు నమోదు చేశారు.

# బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించే వరకు మా పోరాటం ఆగదు

### కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి



**కల్వకుర్తి ఆగస్టు 07 (పల్లె వెలుగు దినపత్రిక)** 42శాతం బీసీ రిజర్వేషన్లకు కేంద్రప్రభుత్వం ఆమోదం తెలపాలి, 50శాతం పరిమితిని ఎత్తివేయాలి,బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఢిల్లీలో రోడ్డుపై ధర్నా చేస్తున్నా బీజేపీ పట్టించుకోవడం లేదు. బీసీ రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమనే విషయం అర్థమవుతోంది.పార్లమెంటులో బీసీ బిల్లుపై చర్చ జరగాలి. బీసీ బిల్లుపై రాష్ట్రపతి అపాయింట్మెంట్ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరగా,ఇప్పటి వరకు సమాధానం రాలేదు. చిత్తశుద్ధి ఉంటే కేంద్రప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవద్దు,బీసీ బిల్లు అసెంబ్లీలో ప్రవేశ పెట్టినపుడు బిజెపి ఎమ్మెల్యేలు మద్దతు తెలిపారు,కేంద్రం నుంచి 3 నెలలుగా ఎలాంటి స్పందన లేదు. ప్రధాని మోడీ బీసీ అని చెప్పుకుంటారు. కానీ బీసీల బిల్లుపై ఎందుకు మాట్లాడటం లేదు. రాహుల్ గాంధీ పోరాటం వల్లే జనగణన లో కులగణన జరుగుతుంది, 42 శాతం బిల్లు ఆమోదం తెలిపే వరకు పోరాటం చేస్తాము, బండి సంజయ్ బిసి బిడ్డ అంటాడు.. ఎందుకు బిల్లు గురించి మాట్లాడటం లేదు.బీసీ బిల్లుకు రాష్ట్రపతి వెంటనే ఆమోదం తెలపాలి. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు జరిగితే.. దేశానికి తెలంగాణ రోల్ మోడల్గా నిలుస్తుంది. సీఎం రేవంత్ రెడ్డి కులగణన చేయగలరా.. అని ప్రశ్నించిన ప్రతిపక్షాలకు కులగణన చేసి చూపెట్టాడు. రేవంత్ రెడ్డి ఆదేశాలతో సైంటిఫిక్గా సర్వే చేసారు. బిల్లు అమలు అయితే.. 42 శాతం విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్థారు. రాష్ట్రపతి ఆమోదం తెలుపాల్సిందే . ఈ బిల్లుతో ఓబీసీల కల నెరవేరాలని ఆకాంక్షిస్తున్నను.బీసీ రిజర్వేషన్ల కల్పనలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు జరగకుండా.. బీజేపీ నాయకులు అడ్డుకుంటమని అనడం సిగ్గుచేటు. బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు మా పోరాటం ఆగదు. ముస్లింల పేరుతో బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోంది.. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, ఆంజనేయులు, కరణ్, దాస్య నాయక్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి :ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**ఢిల్లీ ఆగస్టు 07 పల్లె వెలుగు ప్రతినిధి:** హైదరాబాద్తో పాటు రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి హైదరాబాద్తో పాటు మిగతా ప్రాంతాల్లో భారీ వర్ష సూచన నేపథ్యంలో ఉన్నతాధికారులతో మాట్లాడి పరిస్థితులను తెలుసుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తో పాటు రాష్ట్ర డీజీపీ,జీహెచ్ఎంసీ కమిషనర్,హైడ్రా కమిషనర్,విద్యుత్ విభాగం అధికారులతో ముఖ్యమంత్రి ఫోన్లో మాట్లాడారు. విపత్తు నిర్వహణ బృందాలను సంసిద్ధంగా ఉంచాలని సూచించారు. రానున్న రెండు రోజులు వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ సూచనలున్నందున కలెక్టర్లు జిల్లాల్లోని అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు.హైదరాబాద్ నగరంలో పలు ప్రాంతాల్లో అర్ధరాత్రి వరకు భారీ వర్ష సూచన ఉన్నందున అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి అదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేస్తూ ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని చెప్పారు.నగరంలో ప్రజలు అత్యవసరమైతే తప్ప తమ ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా, విద్యుత్ అంతరాయం లేకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# జిల్లాకు చేరుకున్న బ్యాలెట్ బాక్సుల టీం.





## జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు.

**మంచిర్యాల బ్యూరో ఆగస్టు 7, పల్లె వెలుగు** జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదేశాల మేరకు గుజరాత్ రాష్ట్రంలోని జాంనగర్ కలెక్టర్, ద్వారక జిల్లా (దేవభూమి) కంబలియా డిప్యూటీ కలెక్టర్ లను కలిసి ఆయా జిల్లాల నుండి బ్యాలెట్ బాక్సులను సేకరించుకుని బృంద సభ్యులు గురువారం జిల్లాకు చేరుకున్నారని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు తెలిపారు.

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదేశాల మేరకు 970 బ్యాలెట్ బాక్సులతో దాదాపు 3 వేల 200 కిలోమీటర్లు ప్రయాణించి పోలీసు బందోబస్తుతో బ్యాలెట్ బాక్సులను తీసుకుని వచ్చిన మండల పంచాయతీ అధికారులు అజ్మత్ అలీ, శ్రీపతి బాపు రావు, పంచాయతీ కార్యదర్శి సుమన్, డి పి ఎం నరేందర్, పోలీస్ సిబ్బందిని అభినందించారు. బ్యాలెట్ బాక్స్ లను నస్పూర్ లో గల సి.ఐ.ఎస్.ఎఫ్. క్వాటర్లలో భద్రపరచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, బెల్లంపల్లి

డివిజనల్ పంచాయతీ అధికారి షేక్ సర్దార్ అలీ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# జాతీయ చేనేత దినోత్సవం వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్..



**భూపాలపల్లి ఆగస్టు 07 పల్లె వెలుగు ప్రతినిధి:** శాయంపేట మండలం కేంద్రంలో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత సహకార భవనంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి సింబల్‌గా నిలిచే చేనేతకు గుర్తుగా దేశ వ్యాప్తంగా ప్రతి ఏడాది ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలోనే నేషనల్ హ్యాండ్లూమ్ డే సందర్భంగా చేనేత కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. మానవ నాగరికత ప్రగతిలో చేనేతకు విశిష్టమైన స్థానం ఉందని అన్నారు. ప్రజా ప్రభుత్వం చేనేత పునరుజ్జీవం కోసం, చేనేత కార్మిక కుటుంబాల సంక్షేమం కోసం పని చేస్తోందని తెలిపారు. చేనేత కార్మికుల పాత బకాయిలు విడుదల చేయడంతో పాటు, రూ.లక్ష వరకు ఉన్న రుణాలు మాఫీ చేశామని గుర్తు చేశారు. నేత కార్మికుల సమగ్రాభివృద్ధికి తెలంగాణ చేనేత అభయ హస్తం పథకం, తెలంగాణ నేతన్న పొదుపు, నేతన్న బీమా, తెలంగాణ నేతన్నకు భరోసా వంటి వినూత్న కార్యక్రమాలు ప్రజాప్రభుత్వం అమలు చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ మండలం నాయకులు పాల్గొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు.





## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

**మంచిర్యాల బ్యూరో ఆగస్టు 7, పల్లె వెలుగు** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, సామాజిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని దండేపల్లి మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించి రోగులతో ఆసుపత్రిలో అందిస్తున్న సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించడంతో పాటు మందుల నిల్వలను అందుబాటులో ఉంచి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. కర?పేట గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో తరగతి గదులు, వంటశాల, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని, ఉపాధ్యాయులు విధుల పట్ల సమయపాలన పాటించాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి చారించాలని తెలిపారు. లింగాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో అందిస్తున్న ఆహారం నాణ్యత, సదుపాయాల వివరాలు తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, గుణాత్మక విద్యను అందించాలని తెలిపారు. గ్రామంలో పర్యటించి పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలను పరిశీలించారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, ప్రతి రోజు ఇంటింటి నుండి తడి, పొడి చెత్తలను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. గ్రామంలోని నర్సరీని సందర్శించి మొక్కల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వనమహోత్సవం కార్యక్రమం కొరకు అవసరమైన మొక్కలను సిద్ధం చేయాలని, సకాలంలో మొక్కలకు నీటిని అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. ధర్మారావుపేట గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. లబ్ధిదారులు నిబంధనల ప్రకారం ఇండ్లు నిర్మించుకోవాలని, బిల్లులు త్వరగా మంజూరు చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. నిరుపేదల కొరకు ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు. ద్వారక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి అధికారులు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ లో మంత్రి సీతక్క ఆధ్వర్యంలో రాఖీ ముందస్తు వేడుకలు

### ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకులకు ప్రేమతో రాఖీ కట్టిన సీతక్క



**ఢిల్లీ ఆగస్ట్ 07 పల్లె వెలుగు ప్రతినిధి:** అధికారిక సమావేశాల నిమిత్తంగా ఢిల్లీలో ఉన్న తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క, రాఖీ పౌర?మి సందర్భంగా ముందస్తు రాఖీ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సోదరభావంతో రాఖీ పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా, నాయకులకు స్వయంగా రాఖీ కట్టి, వారిని ఆశీర్వదించి, సోదర సోదరిమణుల మధ్య బంధాన్ని ప్రతిబింబించేలా ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. రాష్ట్రం కోసం అనేక బాధ్యతలు నిర్వహిస్తున్న సీతక్క, వ్యక్తిగతంగా సోదరులపై చూపుతున్న ప్రేమను ఈ సందర్భంగా అందరికీ తెలియజేశారు. "రాఖీ కేవలం ఓ పండుగ మాత్రమే కాదు. ఇది కుటుంబ బంధాలను, నమ్మకాన్ని, పరస్పర బాధ్యతను గుర్తు చేసే ప్రత్యేకమైన రోజు. అందుకే ముందుగానే నా ప్రాంత నాయకులకు రాఖీలు కట్టడం జరిగింది" అని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఈ వేడుకలో పాల్గొన్న నాయకులు సీతక్క ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ మంత్రి సీతక్క, కేంద్ర మంత్రి అన్నపూర్ణా దేవి భేటీ

### పెండింగ్ నిధుల విడుదలకు విజ్ఞప్తి,అనేక అభివృద్ధి పథకాలపై చర్చ

### ములుగు జిల్లాకు నిర్భయ నిధి కింద రూ.10 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించిన కేంద్ర మంత్రి

### ధన్యవాదాలు తెలిపిన మంత్రి సీతక్క

**ఢిల్లీ ఆగస్ట్ 07 పల్లె వెలుగు ప్రతినిధి:** కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి అన్నపూరా? దేవి తో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క భేటీ అయ్యారు.ఈ సందర్భంగా, తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన పెండింగ్ నిధుల విడుదల కోసం విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం మహిళా, శిశు సంక్షేమ రంగాల్లో అనేక పథకాలను విజయవంతంగా అమలు చేస్తోందని, అందుకు అదనపు నిధులు మంజూరు చేయాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. మిషన్ వత్సల్య పథకం కింద 22 వేల మంది అనాథ పిల్లల సంరక్షణ కోసం రూ.105 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పీవీటీజీ ప్రాంతాల్లో 216 అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణం కోసం రూ.5 కోట్లు, పోషణ అభియాన్ కింద పెండింగ్‌లో ఉన్న రూ.71 కోట్లతో పాటు, అదనంగా రూ.17 కోట్లు మంజూరు చేయాలని అభ్యర్థించారు.కౌమార బాలికల నైపుణ్యాభివృద్ధి కోసం రూ.220 కోట్లు, అలాగే అడోలెసెంట్ గర్ల్స్ ప్రోగ్రామ్ కింద రూ.7 కోట్లు విడుదల చేయాలని కోరారు. గత ఆర్థిక సంవత్సరంకి చెందిన 4వ త్రైమాసిక నిధులు రూ.54 కోట్లు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 1వ త్రైమాసికానికి రూ.200 కోట్లు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ నిధులు అంగన్‌వాడీ సేవల బలోపేతానికి ఉపయోగపడతాయని తెలిపారు. ఈ విజ్ఞప్తులపై స్పందించిన కేంద్ర మంత్రి అన్నపూరా? దేవి, ములుగు జిల్లాకు నిరయే ఫండ్ కింద రూ.10 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే, పెండింగ్ నిధులను త్వరలో విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర మంత్రి హామీకి మంత్రి సీతక్క ధన్యవాదాలు తెలిపారు.జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా, తెలంగాణ చేనేత చీరను కేంద్ర మంత్రికి సీతక్క బహుకరించగా ..కేంద్ర మంత్రి అన్నపూరా? దేవి అభినందించారు.



# ప్రజా సమస్యలపై బీజేపీ పోరుబాట

## జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి

**మాడుగుల ఆగస్టు 07 పల్లె వెలుగు దినపత్రిక** మాడుగుల మండలం బిజేపి శాఖ ఆధ్వర్యంలో.. మండల అధ్యక్షులు నల్ల కాసుల పెద్దయ్య యాదవ్ గారి అధ్యక్షతన

ధర్నా కార్యక్రమం.. తేదీ:07/08/2025 అనగా గురువారం ఉదయం 10:00 గంటలకు మాడుగుల మండల కేంద్రంలో లిభారత్ పెట్రోల్ బంక్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ.తహసిల్దార్ గారికి వినతి పత్రం సమర్పించడం.తదుపరి బహిరంగ సభ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజేపి సీనియర్ నేత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి , ఉద్యమ నేత, మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు, శ్రీ తల్లోజ ఆచారి గారు,మరియు మండల ఇంచార్జీ కండె హరిప్రసాద్ గారు పాల్గొన్నారు.

**తల్లోజు ఆచారి గారు మాట్లాడుతూ..** కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో మోసపోయిన తెలంగాణా ప్రజలకు, రైతులకు అండగా బిజెపి అండగా ఉంటుందని ఆచారి గారు ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు కాంగ్రెస్ పార్టీ సర్కార్ ఎన్నికల సమయంలో 6 గ్యారెంటీలు 420 హామీలు ఇచ్చి 20 నెలలు అవుతోంది. ఇప్పటి వరకు ఏ ఒక్క హామీ కూడ పూర్తిగా అమలు చేయలేక పోయారు.

1) రైతులకు 2 లక్షల రుణమాఫీ చేయలేదు.

2) మహా లక్ష్మి పథకం కింద మహిళలకు 2500/- ఇస్తామని ఇవ్వలేదు.

3) రైతు భరోసా 15000/- రూ.. ఇస్తామని ఇవ్వలేదు.

4) వికలాంగులకు 6000/ రూ.. పించన్లు ఇస్తామని ఇవ్వలేదు.5) పాత పించన్లు 4000/- రూ.. చేస్తామని చేయలేదు.6) వృద్దులకు,వితంతువులకు కొత్త పించన్ల ఊసే ఎత్తడం లేదు.7) పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ఇవ్వలేదు. అరకొరగా అక్కడక్కడ ఒకటి రెండు ఇచ్చినా ఇప్పటివరకు ఆర్థిక సాయం అందియలేదు.8)నిరుద్యోగులకు జాబ్ కాలెండర్ వేస్తామని వెయ్యలేదు.9) కళ్యాణ లక్ష్మి పథకం కింద ఆడపిల్లలకు తులం బంగారం ఇస్తామని ఇవ్వలేదు.10) విద్యార్థినీలకు స్కూటీ లు పంపిణీ చేస్తామని చేయలేదు.

11)తెలంగాణ ఉద్యమ కారులకు 25000/- రూ.. పెన్షన్ ఇస్తామని ఇవ్వలేదు.12) ఆటో డ్రైవర్లకు 12000/- రూ.. ఇస్తామని ఇవ్వలేదు.13) బీసీ సబ్ ప్లాన్ అమలు చేస్తామని చేయలేదు. ఇలా 420 హామీల పేరుతో ఎన్నో మోసపూరిత హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిన చెయ్యి గుర్తు పార్టీ ప్రభుత్వాన్ని ఎండగట్టడానికి బారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేసి, రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్ గారికి వినతి పత్రం సమర్పించారు.లేని ఎడల ఈ నెల 30 వ తేదీన గ్రామ గ్రామాన బిజేపి కార్యకర్తలు గడప గడపకు తిరిగి ప్రజలందని కూడగట్టుకొని ఇంతకంటే ఎక్కువగా పెద్ద ఎత్తున ధర్నా చేపడుతామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



వచ్చే ఎన్నికల్లో బీజేపి అధికారంలోకి వస్తే మీరు నెరవేర్చని హామీలన్నీ బీజేపి ప్రభుత్వం నెరవేర్చుతునదన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి అత్తగారీ మండలము అయిన మాడుగుల మండలానికి 20 కోట్ల రూపాయలు నిధులు కేటాయించామని గొప్పలు చెప్పుకున్న రేవంత్ రెడ్డి గారు ఎక్కడ వేసిన గొంగళి లాగ అలాగే ఉందని, మంత్రులు మాత్రం ఆదరాబాదరాగా వచ్చి శంకు స్థాపనలు చేసి మళ్లీ చూడకుండా పోయారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేయడం జరిగింది.

ప్రజలకు అండగా బిజేపి - బిజెపికి మద్దతుగా ప్రజలు..

ఉండాలని ఆచారి గారు ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. తదుపరి తహసిల్దార్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పిడిఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్, ప్యాడ్స్, వాటర్ బాటిల్స్ అందజేత.



**కేసముద్రం, ఆగస్టు 07(పల్లె వెలుగు:**ప్రతి ఒక్కరూ సేవ గుణాన్ని అలవాటు చేసుకొని, పెళ్లి రోజులు, పుట్టిన రోజులు సందర్భంగా వ ృధా ఖర్చులు పెట్టకుండా నిరుపేదలకు సహాయ సేవ కార్యక్రమాలు చేపట్టాలని యువతకు పాస్టర్స్ కమిటి నాయకులు జాన్ వెస్లీ, సుధాకర్ లు పిలుపునిచ్చారు. గురువారం కేసముద్రం మున్సిపాలిటీకి చెందిన పిడిఎస్ఎస్ స్వఛ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు బనిశెట్టి విజయ జన్మదినం సందర్భంగా కేసముద్రం విలేజ్ లోని చైతన్య నగర్ కాలనీ లో గల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 30 మంది విద్యార్థిని విద్యార్థులకు లాంగ్ నోట్ బుక్స్, ప్యాడ్స్, డ్రాయింగ్ పెన్సిల్స్, పెన్నులు, వాటర్ బాటిల్ లను పంపిణీ చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాస్టర్లు హాజరయ్యారు. హెచ్ ఎం టి రమేష్ మాట్లాడుతూ బనిశెట్టి విజయ పుట్టినరోజును విద్యార్థుల మధ్య జరుపుకొని వారికి కావాల్సిన సహాయం అందించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. పిడిఎస్ఎస్ స్వఛ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బనిశెట్టి విజయ వెంకటేష్ లు మాట్లాడుతూ పిల్లలు సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని, ఉదయమే లేసి చదువుకోవాలని, రన్నింగ్ లాంటి వ్యాయామాలు చేయాలని, సేవా గుణాన్ని అలవాటు చేసుకోవాలని, కష్టపడి పట్టుదలతో చదువుకొని, తల్లిదండ్రులకు, గురువులకు, సమాజానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం కపిల్, జే జోష్న, వల్లందాస్ కల్పన, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ మండలకో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ గా నర్సిపల్లి మహబూబ్ బాషా నియామకం





**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 7 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మండల కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ గా టిడిపి నాయకుడు నర్సిపల్లి మహబూబ్బాషాను నియమించారు. నూతనంగా నియమితులైన కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ మహబూబ్ బాషా గురువారం నాడు పట్టణంలోని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కార్యాలయానికి చేరుకొని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ దంపతులను టిడిపి సీనియర్ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి ని . మర్యాదపూర్వకంగా కలిసి శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా నూతన సొసైటీ చైర్మన్ వారు అభినందించారు. సొసైటీ పరంగా ఏ సమస్యలున్నా తమ ద ృష్టికి తెలపాలని అన్నారు. సొసైటీ చైర్మన్ గా బాధ్యతలు నియమించినందుకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ రామ్ దంపతుల, భూమా జగత్ రెడ్డికి ఆయన క ృతజ్ఞతలు తెలిపారు. సిరివెళ్ల మండల కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ గా నియమితుడైన వీరారెడ్డి పల్లె టిడిపి నాయకుడు కొండమడుగుల శ్రీనివాసరెడ్డి. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ దంపతులను మరియు టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి క ృతజ్ఞతలు తెలిపి వారిని శాలువాలతో పూలమాలతో సన్మానించారు.

# గాడిద గుడ్డు (జాతీయం కథ)

**మంత్రాలయం ఆగస్టు07 పల్లె వెలుగు (ప్రతినిధి)** గాడిదగుడ్డు జాతీయం కథ ఇలా...పూర్వం ఒక పండితుడు కాశీకి బయలుదేరాడు. కాశీకి చేరుకునే లోగా సరుకులు మోస్తున్న ఆగాడిద అనారోగ్యంతో చనిపోయింది. ఎలాగూ వెళ్ళేది కాశీకే కాబట్టి, కాశీలో ఉత్తరక్రియలు చేస్తే, గాడిదకు ఉత్తమ గతులు కలుగుతాయని పండితుడు ఆశించాడు. గాడిద కళేబరాన్ని మోయించుకుని కాశీకి తీసుకు వెళ్లాడనికి నిర?యించు కున్నాడు. కాశీ ప్రయాణం ఒక్కరు చేసేది కాదు కదా, సమూహంతో వెళ్ళాలి. సమూహంలో మిగతావాళ్ళు గాడిద కళేబరాన్ని కాశీకి తీసుకెళ్లడానికి ఒప్పుకోలేదు శరీరభాగాలు అన్నింటిలో శిరస్సు ప్రధానమైనది కాబట్టి తలకి అంత్యక్రియలు చేసినా సరిపోతుందని సమాధాన పరచుకున్నాడు. గాడిద తల నరికించి, ఎవరికి చెప్పకుండా రహస్యంగా మూటకట్టి పట్టుకుని బయలుదేరాడు. రెండు రోజులు గడిచేసరికి గాడిద తల కంపుకొట్టడం మొదలెట్టింది. ఈబాధ పడలేక అందరూ తిడతారని భయపడి 'సర్వేంద్రియానామ్ నయనం ప్రధానం, కాబట్టి కనీసం కనుగుడ్డు కైనా అంత్య క్రియలునిర్వహించాలని అనుకున్నాడు. జాగ్రత్తగా గాడిద కనుగుడ్లు తీసి డబ్బాలో పెట్టి తలను అక్కడే వదిలేసి కాశీ చేరుకున్నాడు. అక్కడ గాడిద గుడ్డుకు దహనసంస్కారం చేశాడు. చుట్టుపక్కల ఉన్నవారికి అర్థం కాక దేనిని దహనం చేస్తున్నారు? అని అడిగారు. గాడిద గుడ్డు అన్నాడు పండితుడు. చెప్పడం ఇష్టం లేకనో, ఏమి లేదనే ఉద్దేశ్యంతోనో గాడిద గుడ్డుఅన్నాడని అనుకున్నారు అందరూ. అప్పటి నుంచి కాశీ వెళ్లి ఏం తెచ్చావు? అంటే ఆగాడిద గుడ్డు అనడం ఆనవాయితీ అయ్యింది. అప్పటి నుంచి మనం చెప్పేది ఎదుటివారికి ఒక కట్టుకథలా అనిపించి నేను నమ్మను అని తేలికగా చెప్పే సందర్భలోనూ ఏమీ లేదు అని చెప్పే సందర్భలోనూ గాడిదగుడ్డు అనే జాతీయాన్ని వాడుతున్నారు.

# సాంస్కృతిక కార్యక్రమాలు



**(శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం ఆగస్టు 07 పల్లె వెలుగు)** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (07.08.2025) శ్రీ ఉషాశివ డాన్సు అకాడమీ, మహబూబ్ బాద్ వారిచే సంప్రదాయ న ృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ న ృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమములో వినాయకకౌత్వం, శివతాండవం, నాగేంద్రహారాయా, భో శంభో, తదితర గీతాలకు సహస్ర, కోమలి, శరణ్య మోహనమనస్విని, యశశ్వి తదితరులు న ృత్యప్రదర్శన చేయడం జరుగుతోంది.కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ న ృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి.శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి. నిత్యకళారాధన కార్యక్రమాలు

# ఎమ్మార్వో కార్యాలయంలో తాత్కాలిక హెల్ప్ డెస్క్ ఏర్పాటు

### ఏ ఇబ్బంది వచ్చినా కాల్ చేయండి...తాసిల్దార్ రమేష్



**ఆదోని ప్రతినిధి,ఆగస్టు 8,పల్లె వెలుగు :** గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి ఆదోని లోతట్టు ప్రాంతాలన్నీ కూడా జలమయం అని చెప్పవచ్చు. పట్టణంలో ఎక్కడ చూసినా నీరు నిండడం కాలవలెక్కి పారడంతో ప్రజల ఇళ్లల్లోకి నీరు రావడంతో ఆదోని తాసిల్దార్ కార్యాలయంలో తాత్కాలిక డెత్ ఏర్పాటు చేసినట్లు ఎమ్మార్వో రమేష్ ప్రకటనలో తెలిపారు. ఎమ్మార్వో రమేష్ మాట్లాడుతూ ఆదోనిలో లోతట్టు ప్రాంతాల నందు ప్రజలు ఎవరైనా ఇబ్బంది పడితే డెస్క్ నెంబర్ 9985116118, 6300094952, 6305534012 గల నంబర్లకు ఫోన్ చేస్తే తాసిల్దార్ కార్యాలయం నుండి ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కావున పట్టణం పరిధిలో ఎవరైనా వర్షం వల్ల ఇబ్బంది పడితే తెలపాలని కోరారు.

## బెల్లంపల్లి సబ్ కలెక్టర్ ను కలిసిన మంచిర్యాల జిల్లా టీఎన్జీవో నాయకులు

**మంచిర్యాల జిల్లా 7 ఆగస్టు (పల్లె వెలుగు)** ఇటీవల బెల్లంపల్లి సబ్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఐ ఈ ఎస్ ఎస్ ఈ డి (%×జుూూణ%) మనోజ్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానం చేశారు జరిగినది. సబ్ కలెక్టర్ జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ టీఎన్జీవోలోని ప్రతి ఒక్క ఉద్యోగి మంచిగా పని చేస్తూ అటు ప్రభుత్వము ప్రజల ద ృష్టిలో మంచి పేరు తెచ్చుకోవాలని తెలంగాణ అభివ ృద్ధిలో ప్రతి ఉద్యోగి బాధ్యత ఉన్నదని తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్ కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు ఉపాధ్యక్షులు శ్రీనివాస్ మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్ బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్ సభ్యులు సరిత తదితరులు పాల్గొన్నారు..



## కొత్త మాధవరం నందు వైఎస్ఆర్సిపి జోరుగా జడ్పిటిసి ఉప ఎన్నికల ప్రచారం.

**ఒంటిమిట్ట పల్లె వెలుగు ఆగస్టు 7** మండలంలోని కొత్త మాధవరం గ్రామపంచాయతీలో వైఎస్ఆర్సిపి ప్రచారంలో ఇంటింటికి కరపత్రాలు అందజేసి, ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి ఓటర్లను కోరారు జెడ్పిటిసి అభ్యర్థి ఇరగం రెడ్డి సుబ్బారెడ్డికి సంఘీభావం తెలిపి, ప్రచారంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి ముఖ్య నేతలు, యం.పి, రాజ్యసభ మరియు తిరుపతి పార్లమెంట్ పరిధి పరిశీలకులు మేడా రఘునాథ్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే దాసరి సుధారాణి, కడప మేయర్ సురేష్ బాబు, ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అంజద్ భాష, మాజీ చైర్మన్ కొండూరు అజయ్ బాబు, రాష్ట్ర ఎంపీపీల సంఘం ఉపాధ్యక్షులు గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి, చేనేత కార్మికుల మాజీ చైర్మన్ జింక విజయ లక్ష్మి, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి విరుతోపాటు ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల కన్వీనర్ టాక్కోలి శివారెడ్డి, రాజంపేట నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు కూండ్ల ఓబుల్ రెడ్డి,మేకపాటి కిషోర్ కుమార్ రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, శివ నారాయణ, నాగ మురళి, దశరథ రామిరెడ్డి రామ సుబ్బారెడ్డి, బ్రహ్మారెడ్డి, రాసపల్లి సర్పంచి భాష, దేవనారాయణరెడ్డి, శేషారెడ్డి సిద్ధపటం జడ్పిటిసి శ్రీకాంత్ రెడ్డి, సిద్ధవటం మండల కన్వీనర్ నీలకంఠ రెడ్డి, సిద్ధవటం మండల ఉపాధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, పల్లె సుబ్బరామిరెడ్డి, మేకపాటి సుబ్బారెడ్డి, వేణు, శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ శివయ్య, %ఖు౦% సుబ్బయ్య, పాండురంగా రవి, వెంకటసుబ్బారెడ్డి, సర్పంచ్ రవిశంకర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, జానకి రామయ్య, ఆలం శ్రీ చైతన్య, నిమ్మకాయల ప్రసాద్ రెడ్డి, దొగ్గల మధుసూదన్ రెడ్డి, నాగార్జున రాజు, వెంకటేశ్వర్ రెడ్డి, సుబ్బారెడ్డి, కుప్పం సుబ్బారెడ్డి,

కడప కార్పొరేటర్ జయచంద్ర రెడ్డి, పోతిరెడ్డి రాము, ఒంటిమిట్ట మండలం మరియు సిద్ధవటం మండలం ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## వినూత్న అగ్రిటెక్ వారి జీవన్ , సి గోల్డ్, న్యూట్రన్స్ వాడండి అధిక లాభలు సాధించండి



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 7** పంట సాగులో రసాయనిక ఎరువులు ఆధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం అవుతున్నాయి. రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె.కిరణ్ కుమార్ పెర్కొన్నాడు. కర్నూల్ జిల్లా, యెమ్మిగనూరు మండలంలోని కోటేకల్, దేవిబెట్టా గ్రామాలలో ఆయన " రైతు అవగాహన సదస్సు" ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ %జమీ%, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ %××%, టర్బో %××, ఖ+ఖీ%6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, ప ృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (%ƺ33%యా%15%), అవనీ న్యూట్రిసోల్ (%ఖమీ%-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివ ృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అయిన జిఎం శశిధర్ జిఎం శ్రీనివాస రెడ్డి,మరియు లింగన్న, సోమన్న, శేఖర్ కిరణ్ కుమార్ గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

## దేవాలయ జీర్ణోద్ధరణ ఏర్పాట్లను పరిశీలించిన ఈవో శ్రీనివాస్ రెడ్డి



**మహానంది ఆగస్టు 07)పల్లె వెలుగు:-** మహానంది మండలం తమ్మడపల్లి గ్రామంలోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయ జీరో?ద్ధరణ పనులకు సంబంధించి ఏర్పాట్లను మహానంది దేవస్థానం ఈవో ఎన్.శ్రీనివాస రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయము పనులు త్వరగా మొదలు పెట్టి పూర్తి చేస్తాం అని అన్నారు.అనంతరం బాలల యము మొదలు పెట్టుటకు గ్రామ పెద్దలు,కాంట్రాక్టర్ మరియు వేదపండితులతో చర్చించారు.

## తల్లిపాల వారోత్సవాలలో పాల్గొన్న పిఎసిఎస్ కేసముద్రం వైస్ చైర్మన్ అంబటి



**కేసముద్రం, ఆగస్టు 07పల్లె వెలుగు** కేసముద్రం మున్సిపాలిటీ పరిధి అమీనాపురం అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు, చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం, గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమాలను అంగన్వాడి సూపర్ వైజర్ ప్రేమ జ్యోతి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం సింగిల్ విండో వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి, వార్డు ఆఫీసర్ ప్రభాకర్ తో కలసి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పౌష్టిక ఆహారం తీసుకుంటూ, వైద్యుల సలహాలు సూచనలు తప్పక పాటించాలని సూచించారు. అంగన్వాడి సెంటర్లలో ప్రభుత్వం ఇస్తున్న పౌష్టికాహారాన్ని తీసుకొని బాలల సంరక్షణ చేపట్టాలని కోరారు. అంగన్వాడి సూపర్ వైజర్ ప్రేమ జ్యోతి మాట్లాడుతూ శారీరక శ్రమ, వాకింగ్, సొంత పనులు కొంతమేర చేస్తే నార్మల్ డెలివరీ అయ్యే అవకాశం ఉంటుందని, డెలివరీ అయిన గంటలోపు పిల్లలకు తల్లిపాలు ఇవ్వాలన్నారు. దాని వలన విటమిన్లు పుట్టిన పాపకు అందడం వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. పుట్టిన పాపకు తల్లి పడుకొని పాలను ఇవ్వకుండా కూర్చొని ఇవ్వాలని, పుట్టిన పిల్లలకు టైం ప్రకారం టీకాలు వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ బానోత్ జ్యోతి, సుజాత, తిమ్మంపేట సబ్ సెంటర్ ఎం.ఎల్.హెచ్. పి ప్రత్యూష, ఆయాలు రాధ, వెంకటమ్మ, ఏఎన్ఎం యాకమ్మ, ఆశా వర్కర్ శీనమ్మ, గర్భిణీ స్త్రీలు, పిల్లలు పాల్గొన్నారు.

## స్కూళ్లకు వరుసగా మూడు రోజులు సెలవు!



**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) ఆగస్టు 7:** తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులకు గుడ్ న్యూస్. వారికి వరుసగా మూడు రోజులు సెలవులు వచ్చాయి. దీంతో మూడు రోజుల పాటు.. రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు మూతప డనున్నాయి. ఆగస్ట్ 8వ తేదీ శ్రావణ శుక్రవారం, ఆప్షన్ హాలిడే ఆగస్ట్ 9వ తేదీ రాఖీ పౌర?మి. అదీకాక ఆ రోజు రెండో శనివారం కూడా. ఇక ఆగస్ట్ 10 వ తేదీ ఆదివారం. దీంతో బడులు, కాలేజీలకు వరుసగా మూడు రోజులు సెలవులు ఇచ్చారు.అయితే వరుసగా స్కూళ్లకు సెలవులు రావడంతో.. దూర ప్రాంతాల్లో ఉండి హాస్టల్లో చదువుకుంటున్న హాస్టల్ విద్యార్థులతో పలు బస్ స్టాండ్లు రద్దీగా మారాయి. మరోవైపు ఆగస్ట్ 15వ తేదీ స్వాతంత్ర దినోత్సవం. ఆ రోజు సైతం సెలవు దినమే. ఆగస్ట్ 16వ తేదీ శ్రీక ృషా?ష్టమి దీంతో శనివారం సెలవు వచ్చింది. ఇక ఆగస్ట్ 17వ తేదీ ఆదివారం. దీంతో ఈ వారంతోపాటు వచ్చే వారంలో సైతం శుక్ర, శని, ఆదివారాలు వరుసగా సెలవులు వచ్చాయి. ఆ రోజుల్లో సైతం తమ పిల్లలతో టూర్లు వెళ్లేందుకు తల్లిదండ్రులు సమాయత్త మవుతున్నారు. కానీ తల్లిదండ్రులు పిల్లల విషయంలో జాగ్రత్తలు వహించాలని విద్యాశాఖ కోరారు

## బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది... అందరి లెక్కలు సరిచేస్తాం: కేటీఆర్

రాబోయే రెండున్నరేళ్లలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని... అప్పుడు అందరి లెక్కలు సరిచేస్తామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. రేవంత్ రెడ్డి పాలన విచిత్రంగా ఉందని... ఏం చేస్తున్నారో ఆయనకే అర్థం కావడం లేదని అన్నారు. యూరియా కోసం రైతులు కష్టపడాల్సి వస్తోందని చెప్పారు. రాష్ట్రంలో భూముల విలువలు పడిపోయాయని అన్నారు. బీఆర్ఎస్ పాలనా సమయంలో రేషన్ కార్డులు ఇవ్వలేదని ఐఏఎస్ అధికారులు అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు

. ఐఏఎస్ అధికారులు రాజకీయాలు మాట్లాడటం సరికాదని అన్నారు. తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రుణమాఫీ విషయంలో రేవంత్ ప్రభుత్వం విఫలమయిందని కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత రైతుబంధును ప్రభుత్వం నిలిపివేస్తుందని చెప్పారు. కేసీఆర్ అంటే రేవంత్ రెడ్డికి భయం పట్టుకుందని... అందుకే ఢిల్లీలో కూడా కేసీఆర్ నే విమర్శిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన మంచి పనులను తమ పార్టీ కార్యకర్తలు ప్రజలకు చెప్పలేకపోయారని... అందుకే ఓడిపోయామని చెప్పారు. కేసీఆర్ ను మళ్లీ సీఎం చేసుకునేందుకు అందరం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

# వరాలిచ్చే తల్లి వరలక్ష్మీ దేవి...!!!

**జమ్మలమడుగు ఆగస్టు 7 పల్లె వెలుగు** మహిళలు ఆచరించే మాసం శ్రావణ మాసం. ప్రతీ ఏటా శ్రావణ మాసాన్ని మహిళలు తమకున్న దానిలో జరుపుకుంటారు. ముత్తయిదువులతో పాటు కొత్తగా పెళ్ళయిన యువతులతోనూ ఈ శుక్రవారాన్ని పాటించడం ఆనవాయితీగా వస్తోంది. ప్రతీ శ్రావణమాసం రెండవ శుక్రవారం ఆ వ్రతాన్ని ఆచరిస్తారు. ఈ సందరరేగా వరలక్ష్మీ వ్రతాన్ని ఇంట్లో ఎలా జరుపుకోవాలో చూద్దాం.

**నేడు వరలక్ష్మి వ్రతం** వరాలిచ్చే వ్రతాన్ని ఆచరించడానికి ఏ నిష్టలు, నియమాలు, మడులు అవసరం లేదు. నిశ్చలమైన భక్తి, ఏకాగ్రత ఉంటే చాలు. వరలక్ష్మి వ్రతం ఎంతో మంగళకరమైనది. ఈ వ్రతాన్ని చేయడం వల్ల లక్ష్మీదేవి క ృపాకటాక్షాలు కలిగి ఐశ్వర్యం, సకల శుభాలు కలుగుతాయని పెద్దలు చెబుతారు. స్త్రీలు దీరేకాలం సుమంగళిగా ఉండేందుకు ఈ వ్రతం ఆచరించడం తప్పనిసరి. లక్ష్మీదేవి సంపదలనిచ్చే తల్లి. సంపదలంటే కేవలం ధనం మాత్రమే కాదు. ధాన్య, పశు , గుణ, జ్ఞాక్ష సంపదలెన్నో ఉన్నాయి. వర అంటే శ్రేష్టమైన అనే అర్థం కూడా ఉంది. శ్రావణ మాసం రెండవ శు క్రవారం లేదా తదుపరి వచ్చే శుక్రవారం ఈ వ్రతాన్ని ఆచరిస్తారు. తద్వారా లక్ష్మీప్రసన్నత కలుగుతుంది.

**వరలక్ష్మీ వ్రతం చేసే విధానం** వరలక్ష్మి వ్రతాన్ని ఆచరించే రోజున ఉదయాన్నే లేచి తల స్నానం ఆచరించి ఇంటిని శుభ్రం చేసుకోవాలి. ఇంట్లోని పూజా మందిరంలో ఒక మండపాన్ని ఏర్పాటు చేసుకోవాలి. ఈ మండపం పైన బియ్యపు పిండితో ముగ్గు వేసి, కలశం ఏర్పాటు చేయాలి. అమ్మవారి ఫొటో లేదా రూపును తయారు చేసి అమర్చుకోవాలి. పూజా సామాగ్రి, తోరాలు, అక్షితలు, పసుపు గణపతిని ముందుగానే సిద్ధం చేసుకుని ఉంచాలి.

**తోరం తయారు చేసుకోవాలి** తెల్లటి దారాన్ని ఐదు లేక తొమ్మిది పోగులు తీసుకుని దానికి పసుపు రాయాలి. ఆ దారానికి ఐదు లేక తొమ్మిది పూలు కట్టి ముడులు వేయాలి. ఐదు లేక తొమ్మిదిపోగుల దారాన్ని ఉపయోగించి ఐదు లేక తొమ్మిది పువ్వులతో ఐదు లేక తొమ్మిది ముడులతో తోరాలను తయారు చేసుకుని పీఠం వద్ద ఉంచి పుష్పాలు, పసుపు, కుంకుమ, అక్షితలు వేసి తోరాలను పూజించి ఉంచుకోవాలి. ఆ విధంగా తోరాలను తయారు చేసుకున్న తర్వాత పూజకు సిద్ధం కావాలి. తొలుత గణపతి పూజ,అధాంగ పూజ, వరలక్ష్మీ అష్టోత్తర శతనామావళి, తోర పూజ నిర్వహించాలి.

**వ్రత కథ** పూర్వం శౌనకాది మహర్షులను ఉద్దేశించి సూత మహర్షి ఇలా చెప్పారు. మునులారా! స్త్రీలకు సౌభాగ్యాన్ని ప్రసాదించే ఒక వ్రతాన్ని పరమశివుడు పార్వతికి చెప్పారు. లోకోపకారం కోరి ఆ వ్రతాన్ని గురించి మీకు తెలియజేస్తారు.

శ్రద్ధగా వినండి అని చెప్పారు. పరమేశ్వరుడు ఒకనాడు తన భస్మ సింహాసనంపై కూర్చొని ఉండగా నారద మహర్షి, ఇంద్ర దిక్పాలకులు స్తుతి స్తోత్రాలతో ఆయనను కీర్తిస్తున్నారు. ఆ మహత్తర ఆనంద సమయంలో పార్వతీదేవి పరమేశ్వరుడిని ఉద్దేశించి నాథా ! స్త్రీలు సర్వసౌఖ్యాలు పొంది పుత్ర పౌత్రాభివ ృద్ధిగా తరించుటకు తగిన వ్రతం ఒక దానిని చెప్పండి అని కోరారు. అందునా త్రినేత్రుడు దేవి నీవు కోరిన విధంగా స్త్రీలకు సకల శుభాలు కలిగించే వ్రతం ఒకటి ఉన్నది. అది వరలక్ష్మి వ్రతం, దానిని శ్రావణమాసం రెండో శు క్రవారం నాడు ఆచరించాలని ఉపదేశించారు. అప్పుడు పార్వతి దేవి దేవా! ఈ వరలక్ష్మి వ్రతాన్ని అది దేవతలు ఎవరు చేశారు ? ఈ వ్రతాన్ని ఎలా చేయాలో వివరంగా చెప్పండని కోరారు. కాత్యాయనీ, పూర్వకాలంలో మగధ దేశంలో కుండినం అనే పట్టణం ఒకటి ఉండేది. ఆ పట్టణం బంగారు కుడ్యములతో రమణీయంగా ఉండేది. ఆ పురంలో చారుమతి అనే ఒక బ్రాహ్మణ స్త్రీ ఉండేది. ఆమె సుగుణవతి, వినయ విధేయతలు, భక్తి గౌరవాలు కలిగిన యోగ్యురాలు, ప్రతీ రోజూ ప్రాతఃకాలాన నిద్రలేచి భర్త పాదాలకు నమస్కరించి ప్రాత:కాల గ ృహక ృత్యాలను పూర్తి చేసుకుని, అత్తమామల సేవలో తరించేది.



**చారుమతి కలలో సాక్షాత్కారం** వరలక్ష్మీ వ్రతానికి ఆదిదేవతయైన వరలక్ష్మీదేవి ఒకనాటి రాత్రి సమయంలో చారుమతి కలలో సాక్షాత్కరించింది. ఓ చారుమతి ఈ శ్రావణ పౌర?మి నాటికి ముందు వచ్చే శుక్రవారం నాడు నన్ను పూజించు నీవు కోరిన వరాలు, కానుకలను ఇస్తానని చెప్పి అంతర్ధానమైంది. చారుమతి సంతోషించి హే జననీ! నీ క ృపాకటాక్షాలు కలిగిన వారు ధన్యులు. వారు సంపన్నులుగా, విధ్వాంసులుగా మన్ననలు పొందుతారు. ఓ పావని ! నా పూర్వజన్మ సుక ృతం వల్ల నీ దర్శనం నాకు కలిగింది' అని పరిపరి విధాల వరలక్ష్మీని స్తుతించింది. అంతలోనే మేల్కోన్న చారుమతి అదంతా కలగా గుర్తించి తన కలను భర్తకు, అత్తమామలకు తెలియజసింది. వారు చాలా చేశారు. మొదటి ప్రదక్షిణ చేయగానే కాలి అందియలు ఘల్లు ఘల్లున మోగాయి. రెండోప్రదక్షిణ చేయగానే హస్తాలకు నవరత్న ఖనిజకంకణాలు దగదగా మెరవసాయాగి, మూడోప్రదక్షిణ చేయగానే అందరూ సర్వాభరణ భూషితులయ్యారు. వారు చేసిన వరలక్ష్మి వ్రతం ఫలితంగా చారుమతి గ ృహంతో పాటు ఆపట్టణంలో ఇతర స్త్రీల ఇళ్ళు కూడా ధన, కనక, వస్తు వాహనాలతో నిండిపోయాయి. వారి వారి ఇళ్ల నుంచి గజతరగరథ వాహనాలతో వచ్చిఇళ్లకు తీసుకెళ్ళారు. వారంతా మార్గమధ్యంలోచారుమతిని వేనోళ్ళ పొగడుతూ ఆమెకు వరలక్ష్మిదేవి కలలో సాక్షాత్కరించి అనుగ్రహించగా ఆమె చేసిన వ్రతంతో తమని కూడా మహదాగ్యేవంతులను చేసిందని ప్రశంసించారు. వారంతా ఏటా వరలక్ష్మి వ్రతం చేసి సకలసౌభాగ్యాలతో సిరిసంపదలు కలిగి సుఖజీవనంగడిపి ముక్తిని పొందారు. మునులారా శివుడుపార్వతికి ఉపదేశించి ఈ వరలక్ష్మీ వ్రత విధానాన్నిసవిస్తరంగా వివరించారు. ఈ కథ విన్నా, ఈవ్రతం చేసినా ఈ వ్రతం చేసినప్పుడు చూసినాసంతోషించి చారుమతిని వరలక్ష్మి వ్రతాన్ని చేసుకోమని చెప్పారు. పురంలోని మహిళలు చారుమతి కలను గురించి వారు కూడా పౌర?మి ముందు రాబోయే శ్రావణ శుక్రవారం కోసం ఎదురు చూడసాగారు. శ్రావణ శుక్రవారం రోజున జా.. జమ్మలమడుగు పట్టణంలోని స్త్రీలందరూ ఉదయాన్నే లేచి తలల స్నానం చేసి, పట్టువస్త్రాలు ధరించి చారుమతి గ ృహానికి చేరుకున్నారు. చారుమతి తన గ ృహంలో మండపం ఏర్పాటు చేసి, ఆ మండపంపై బియ్యం పోసి పంచ పల్ల వాలైన రావి, జువ్వి, మర్రి, మామిడి ఉత్తరేణి మొదలైన ఆకులతో కలశం ఏర్పాటు చేసి, వరలక్ష్మి దేవిని సంకల్ప విధులతో' సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థ సాధికే శరణ్యే శ్రయంబకే దేవీ నారాయణీ నమోస్తుతే!' అంటూ ఆహ్వానించి ప్రతిష్టించింది. అమ్మవారిని షోడశోపచారాలతో పూజించి భక్ష్య భోజ్యాలను నివేదించారు. తొమ్మిది పోగుల తోరాన్ని చేతికి కట్టుకుని, ప్రదక్షిణ నమస్కారాలు సకల సౌభాగ్యాలు, సిరిసంపదలు, ఆయురారోగ్యైశ్వర్యాలు సిద్ధిస్తాయని సూత మహాముని శౌనకాది మహర్షులకు చెప్పారు. ఈ కథ విని అక్షితలు శిరస్సుపై వేసుకోవాలి. ఆ తర్వాత ముత్తయిదువులకు తాంబూలాలు ఇచ్చి అందరికీ తీర్థప్రసాదాలు ఇచ్చి పూజ చేసిన వారు కూడా వాటిని తీసుకోవాలి. అమ్మవారికి పెట్టిన నైవేద్యాన్ని వాళ్ళే ఆరగించాలి. రాత్రి ఉపవాసం ఉండి భక్తితో వేడుకుంటే వరాలందించే తల్లి వరలక్ష్మీ దేవి.

## జెడ్పీటీసీ ఉప ఎన్నికలు.. పులివెందుల చుట్టూ చెక్‌పోస్టులు




**కడప:** జెడ్పీటీసీ ఉప ఎన్నికల సందర్భంగా పులివెందుల చుట్టూ మూడు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ బి.మురళి నాయక్ తెలిపారు. గ్రామాల పరిదిలో మరో ఆరు చెక్ పోస్టులు ఏర్పాటిస్తున్నట్లు చెప్పారు. పార్టీల అభ్యర్థుల ప్రచారంలో పోలీసు భద్రత కల్పిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. పార్టీల అభ్యర్థులు పోలీసులకు సమాచారం ఇవ్వకుండా ఎన్నికల ప్రచారం నిర్వహించకూడదని మురళి నాయక్ సూచించారు. పోలీసులకు సమాచారం ఇవ్వకుండా ఎన్నికల ప్రచారం నిర్వహించడం వల్ల నల్లగొండ వారి పల్లెలో ఘర్షణ జరిగిందని గుర్తు చేశారు. టీడీపీ కార్యకర్త ధనుంజయ ఫిర్యాదుతో వైసీపీ నేతలు రామలింగారెడ్డి, హేమాద్రి రెడ్డితో మరి కొందరిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే.. రామలింగారెడ్డి ఫిర్యాదుతో టీడీపీ నేతలపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించి ర్యాలీ నిర్వహించినందుకు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, సతీష్ రెడ్డి, చిన్నప్ప, బయపురెడ్డి, ఎంపి పీఏ రాఘవరెడ్డితో పాటు మరో 150 మందిపై కేసులు నమోదు చేసినట్లు మురళీ నాయక్ వెల్లడించారు.

## క్యాట్ ఆగ్రహం.. శివశంకర్ ఐఏఎస్‌ను ఏపీకి కేటాయించాలని ఆర్డర్

**ఢిల్లీ:** ఐఏఎస్ అధికారి శివశంకర్ లోతేటి విషయంలో కేంద్ర కార్యదర్శిపై క్యాట్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఐఏఎస్ అధికారి శివశంకర్‌ను ఏపీకి కేటాయించాలన్న హైకోర్టు ఆదేశాలను అమలు చేయకపోవడంపై క్యాట్ తీవ్ర స్థాయిలో మండిపడింది. ఈ విషయంలో డీఓపీటీ సెక్రటరీపై ఆగ్రహం వ్యక్తం చేసిన క్యాట్.. కోర్టు ధిక్కరణ చట్టం కింద నోటీసులు జారీ చేసింది. శివశంకర్‌ను నాలుగు వారాల్లోగా ఏపీకి కేటాయించాలంటూ.. క్యాట్ ఆదేశాలు జారీ చేసింది. శివశంకర్‌ను ఏపీకి బదిలీ చేయాలని హైకోర్టు జూలై 3న ఉత్తర్వులు జారీ చేసింది. ఆ గడువు జూలై 31తో ముగిసింది. అయితే.. ఇప్పటికీ ఉత్తర్వులు అమలు చేయకపోవడంపై శివశంకర్ క్యాట్‌ను ఆశ్రయించారు. శివశంకర్ తరుఫు న్యాయవాది పదిరి రవితేజ తన వాదనలును బలపరిచారు. విచారణకు డీఓపీటీ సెక్రటరీ బదులు డిప్యూటీ సెక్రటరీ హాజరుకావడంతో క్యాట్ ఆగ్రహం వ్యక్తం చేసింది. రెండు వారాల్లోగా ఉత్తర్వులు అమలు చేయాలని, లేని పక్షంలో డీఓపీటీ సెక్రటరీ జీతాన్ని నిలిపివేస్తామని క్యాట్ హెచ్చరించింది.



## మధ్యాహ్న భోజన కార్మికులపై పోలీసుల దాడి నశించాలి.

### సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు.

**కేసముద్రం, ఆగస్టు 07 పల్లె వెలుగు ):** మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ హైదరాబాదులో ధర్నా చేస్తున్న వారిపై పోలీసులు లాఠీ చార్జి చేయడం దారుణమని, మధ్యాహ్న భోజన కార్మికులపై పోలీసుల దాడి నశించాలని సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజ్ డిమాండ్ చేశారు. గురువారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సిఐటియు ప్రజా సంఘాల కార్యాలయంలో ఎండి సలీమా అధ్యక్షతన మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ బుధవారం తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో హైదరాబాదులోని స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనరేట్ ఎదుట శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తున్న సందరరేగా పోలీసులు మధ్యాహ్న భోజన కార్మికులను అడ్డుకున్న సందరరేలో తొక్కిసలాటలో మహిళలకు గాయాల పాలై ఇబ్బందులకు గురయ్యారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అధికారంలోకి వస్తే మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు పదివేల రూపాయలు ఇస్తామని చెప్పి 18 నెలలు గడిచినా ఇప్పటివరకు ఇచ్చిన హామీలు అమలు చేయక పోవడం వల్ల మధ్యాహ్న భోజన కార్మికులు చలో హైదరాబాద్ బాట పట్టారని అన్నారు. గత తొమ్మిది నెలలుగా కోడిగుడ్ల బిల్లులు రాక తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు నెలకు రూ.3 వేలు ప్రతి నెల నెల కూడా రావట్లేదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల్లో ఇచ్చిన ప్రకారంగా మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం నెలకు పదివేల రూపాయలు ఇవ్వాలని, కోడిగ్రుడ్లు, గ్యాస్ సిలిండర్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని, పెండింగ్ లో ఉన్న సమస్యలు తక్షణమే పరిష్కరించి, వంటగదులు లేని చోట్ల వంట గదులు నిర్మించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్లుగా( స్వీపర్లుగా) పనులు చేస్తున్న వారికి ఫిక్స్ వేతనం నెలకు పదివేల రూపాయలు ఇవ్వాలని, నెలనెలా వేతనాలు చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న వేతనాలు తక్షణమే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ సందరరేగా కేసముద్రం మండల మధ్యాహ్న భోజన కార్మికుల కన్వీనర్ కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్ గా వల్లందాస్ ప్రమీల, కో కన్వీనర్ గా ఎండి సలీమా లను ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా కీర్తి సరిత, మెంతుల ఉపేంద్ర, నీలమ్మ, యాదమ్మ, స్వాతి, లక్ష్మి ని ఎన్నుకున్నారు.




## తురకా కిషోర్‌ను తక్షణమే విడుదల చేయండి: హైకోర్టు

వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామక ృషా?రెడ్డి ప్రధాన అనుచరుడు, మాచర్ల మున్సిపల్ మాజీ చైర్మన్ తురకా కిషోర్‌ను తక్షణమే విడుదల చేయాలని హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది. అతడి విడుదలపై కోర్టు ఇచ్చే తుది తీర్పునకు లోబడి ఉంటుందని వెల్లడించింది. కిషోర్ అరెస్ట్ విషయంలో పోలీసులు చట్ట నిబంధనలు ఉల్లంఘించారని హైకోర్టు స్పష్టం చేసింది. అయితే మేజిస్ట్రేట్ మైండ్ అప్లై చేయలేదని ప్రాథమికంగా అభిప్రాయపడుతున్నామంటూ హైకోర్టు ధర్మాసనం కాస్తా ఘాటుగా వ్యాఖ్యానించింది. ఈ నేపథ్యంలోనే తురకా కిషోర్ విడుదలకు ఆదేశాలు ఇస్తున్నామని హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ కేసులో కౌంటర్ దాఖలు చేయాలని ఈ సందరరేగా ప్రాసిక్యూషన్‌ను ఆదేశించింది. మరోవైపు తురకా కిషోర్‌కు ఇటీవల అన్ని కేసుల్లో బెయిల్ లభించింది. దీంతో గుంటూరు జిల్లా జైలు నుంచి విడుదలయ్యారు. అయితే ఆ వెంటనే మరో కేసులో అతడిని రెంటచింతల పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో కిషోర్‌ను అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారంటూ పోలీస్ వాహనం ఎదుట తురకా కిషోర్ కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. దీంతో వారిని పక్కకు నెట్టి.. తురకా కిషోర్‌ను రెంటచింతల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం అతడిని జైలుకు తరలించారు. కిషోర్‌పై ఇప్పటికే పలు కేసులు నమోదయ్యాయి. గత స్థానిక సంస్థల ఎన్నికల సందరరేగా టీడీపీకి చెందిన పలువురు నేతలు మాచర్లలో పర్యటించారు. ఈ సందరరేగా వారి వాహనంపై తురకా కిషోర్ కర్రతో దాడి చేశారు. అనంతరం అతడిపై పలు కేసులు నమోదవుతున్నాయి. దీంతో గత కొద్ది నెలలుగా అతడు జైలులో ఉన్న సంగతి తెలిసిందే.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు

**కేసముద్రం, ఆగస్టు 07 పల్లె వెలుగు** న్యూ ఢిల్లీ లోని పార్లమెంట్ హౌస్ ఆవరణలో గురువారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని, టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ తో కలిసి కేసముద్రం, ఇనుగుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, కూరెల్లి సతీష్ లు సీనియర్ నాయకులతో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో సీనియర్ నాయకులు బండారు దయాకర్, నెల్లికు దు రు మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, బయ్యారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముసలయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొట్టం రాము, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.



## విశాఖ ఫిషింగ్ హార్బర్ వద్ద సిలిండర్ పేలుడు ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మ ృతి

విశాఖపట్నం నగరంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఫిషింగ్ హార్బర్ సమీపంలో ఉన్న ఓ స్క్రాప్ దుకాణంలో గ్యాస్ సిలిండర్ ఒక్కసారిగా పేలడంతో ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘోర దురెటనలో మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. పేలుడు తీవ్రతకు మ ృతుల శరీరాలు గుర్తుపట్టలేని విధంగా ఛిద్రమయ్యాయి. స్థానికులు అందించిన సమాచారం ప్రకారం, స్క్రాప్ దుకాణంలో వెల్డింగ్ పనుల కోసం వినియోగించే సిలిండర్ కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉంటుందని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే పోలీసులు, సహాయక బ ృందాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. క్షతగాత్రులను వెంటనే నగరంలోని కేజీహెచ్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి స్పందించారు. ఆయన స్వయంగా కేజీహెచ్ ఆసుపత్రికి వెళ్లి, చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వాణి మరియు ఇతర వైద్యులతో మాట్లాడి, బాధితులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ దురెటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సిలిండర్ పేలుడుకు దారితీసిన కచ్చితమైన కారణాలను తెలుసుకునేందుకు అన్ని కోణాల్లోనూ విచారణ జరుపుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంతో స్థానికంగా భయాందోళనలు నెలకొన్నాయి.



## విజయవాడలో రూ.25 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన గిరిజన సంక్షేమ శాఖ ఈఎన్‌సీ

**విజయవాడలో ఏసీబీకి చిక్కిన గిరిజన సంక్షేమ ఈఎన్‌సీ అబ్బవరపు శ్రీనివాస్**

**లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న అధికారులు**

**ఏకలవ్య స్కూళ్ల బిల్లుల కోసం రూ. 25 లక్షలు డిమాండ్**

**కాంట్రాక్టర్ నుంచి నగదు స్వీకరిస్తుండగా అరెస్ట్**

**భారీ అవినీతిపై ఉక్కుపాదం మోపుతున్న ఏసీబీ**

ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖలో ఓ ఉన్నత స్థాయి అధికారి అవినీతి బాగోతం బయటపడింది. ఆ శాఖ ఇంజనీర్-ఇన్-చీఫ్ (ఈఎన్‌సీ) అబ్బవరపు శ్రీనివాస్‌ను అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు విజయవాడలో అరెస్ట్ చేశారు. ఓ కాంట్రాక్టర్ నుంచి రూ. 25 లక్షల లంచం తీసుకుంటుండగా ఆయన రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడటం సంచలనం స ృష్టించింది. వివరాల్లోకి వెళితే... రాష్ట్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలకు సంబంధించిన నిర్మాణ పనుల బిల్లులను మంజూరు చేసేందుకు కాంట్రాక్టర్ క ృష?ంరాజు నుంచి ఈఎన్‌సీ శ్రీనివాస్ లంచం డిమాండ్ చేశారు. బిల్లుల చెల్లింపు కోసం మొత్తం రూ. 50 లక్షలు ఇవ్వాలని ఒత్తిడి చేసినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా గుత్తేదారు ఇప్పటికే రూ. 25 లక్షలు చెల్లించారు. అయితే, మిగిలిన రూ. 25 లక్షల కోసం శ్రీనివాస్ తీవ్రంగా ఒత్తిడి చేయడంతో, వేధింపులు తట్టుకోలేక కాంట్రాక్టర్ క ృష?ంరాజు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఆయన ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో వలపన్నారు. ముందుగా చేసుకున్న ఒప్పందం ప్రకారం గురువారం నాడు శ్రీనివాస్ రూ. 25 లక్షల నగదును స్వీకరిస్తున్న సమయంలో అధికారులు ఆయన్ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్ట్ చేశారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com